



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

4-10-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 243 పేజీలు: 10+4 వెల: 6.50









వరద పరిస్థితులపై వివరాలు సేకరిస్తున్న హోంమంత్రి అనిత

## భారీ వర్షాలు, వరదలపై హోంమంత్రి అనిత సమీక్ష

>> ప్రభావిత ప్రాంతాల్లో ప్రస్తుత పరిస్థితులపై మంత్రి ఆరా తీశారు. ప్రజలకు ఎటువంటి అసౌర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రాణనష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్‌లు 24/7 ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సహాయక చర్యల్లో ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్, పోలీసు, ఫైర్ సిబ్బంది సమర్ధవంతంగా, వేగంగా స్పందించాలని మంత్రి స్పష్టంచేశారు. వంశధార, నాగావళి నదుల తీర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక సందేశాలు పంపాలని అధికారులను ఆదేశించారు. విపత్తు సమయంలో ప్రజలు తక్షణమే టోల్ ఫ్రీ నెం.112, 1070, 1800 425 0101ద్వారా సమాచారం పొందవచ్చని మంత్రి తెలిపారు. విపత్తుల సంస్థ నుంచి హెచ్చరిక సందేశం వచ్చిన వేంటనే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్ళాలని సూచించారు.

## ఒడిశాలోని గోపాల్‌పూర్ వద్ద తీరం దాటిన తీవ్ర వాయుగుండం

### విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ టెలికాన్ఫరెన్స్

**విజయవాడ, అక్టోబరు 3, ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిశాలోని గోపాల్‌పూర్ వద్ద తీవ్ర వాయుగుండం తీరం దాటినట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. వాయువ్య దిశగా కదిలి బలహీన పడుతున్నట్లు పేర్కొంది. తీరం దాటినా తీవ్ర వాయుగుండం ప్రభావం కొనసాగుతుందని అధికారులు తెలియజేశారు. నేడు ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు చెప్పారు. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ఒడిశాలో కురిసిన వర్షాల కారణంగా శ్రీకాకుళం జిల్లాలో వరద ఉద్ధృతి పెరిగింది. అటు నుంచి వచ్చిన నీరు వంశధార, నాగావళి, బహుదా, మహేంద్రతనయ నదుల్లో ప్రవేశిస్తోంది. దీంతో హిరమండలం గొట్టా బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఆ బ్యారేజీ నుంచి వచ్చిన వంశధార నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. బూర్జ మండలంలోని నారాయణపురం ఆనకట్ట వద్ద నాగావళి నదిలో వరద ప్రవాహం పెరుగుతోంది. మహేంద్రతనయ నదిలో పెరిగిన నీటి ప్రవాహం కారణంగా శ్రీకాకుళం పాతపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్, మహేంద్రనగర్ వీధిలోకి వరద వచ్చి చేరింది. దీంతో నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను జిల్లా కలెక్టర్ అప్రమత్తం చేశారు. వరద ఉద్ధృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాల్లో కలెక్టర్, ఎస్పీ పర్యటించారు. జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. తీవ్ర వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాల నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం అలెర్ట్ అయ్యింది. ఉత్తరాంధ్ర జిల్లా కలెక్టర్లతో హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత సమీక్ష నిర్వహించారు. వాయుగుండం ప్రభావంతో ఈరోజు రాత్రి, రేపు ఉత్తరాంధ్రలో కొన్ని చోట్ల భారీ వర్షాలు పడతాయని అంచనా. ఇప్పటికే శ్రీకాకుళం జిల్లాల్లో అతిభారీ వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. తీరం వెంట ఈదురుగాలులకు ఆస్కారం ఉంది. ఈ రాత్రికి అధికారులు అందరూ అందుబాటులో ఉండాలని మంత్రి ఆదేశించారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలన్నారు. రోడ్డు మీద పడే చెట్లను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. వంశధార, నాగావళి వరదకు ఛాన్స్ ఉన్నందున లోతట్టు ప్రాంత ప్రజలని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. ఉత్తరాంధ్రలో భారీ వర్షాలపై విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాల వల్ల ఏర్పడిన విద్యుత్ అంతరాయాన్ని ఎప్పటికప్పుడు పునరుద్ధరించాలని ఆదేశించారు. చెట్లు కూలి, కొమ్మలు విరిగి తలెత్తే విద్యుత్ అంతరాయం సమస్యలకు యంత్రాంగం తక్షణమే స్పందించాలన్నారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఫిర్యాదులు ఇప్పటికే 70 శాతం పరిష్కరించామని అధికారులు వివరణ ఇచ్చారు. వచ్చిన ఫిర్యాదుల్ని నిర్ణీత కాలపరిమితి పెట్టుకుని పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు.

## దక్షిణ మధ్య రైల్వేలో సిబిఐ దాడులు

### లంచం డిమాండ్ చేసిన రైల్వే ఆసుపత్రి ఆఫీసు సూపరింటెండెంట్ అరెస్టు

### త్వరలో విజయవాడ, గుంతకల్లు రైల్వే డివిజన్‌లలో కూడా..

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 3, ప్రభాత వార్త:** దక్షి ణ మధ్య రైల్వేలో పనిచేస్తున్న అవినీతి అక్రమార్కులపై సి బి ఐ మరోసారి పంజా విసిరింది.. దక్షి ణ మధ్య రైల్వే నాందేడ్ డివిజన్ లో క్లీనింగ్ పనులకు సంబంధించిన రూ.91,576 రూపాయల బిల్లును మంజూరు చేసేందుకు, ఓ ప్రైవేటు కంపెనీకి హౌస్ కీపింగ్, క్లీనింగ్ పనులకు సంబంధించి రూ.1.25 లక్షల రూపాయల విలువైన పనులనుకు సంబంధించి సదరు ఆఫీసు సూపరింటెండెంట్ పాతికవేల రూపాయలను డిమాండ్ చేయగా బాధితులు 20 వేల రూపాయల లంచాన్ని చెల్లించేందుకు ముందస్తు ఒప్పందం కుదుర్చుకున్నారు. బాధితులు విషయాన్ని సి బి ఐ కి ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన సి బి ఐ వర్గాలు దక్షి ణ మధ్య రైల్వే నాందేడ్ డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆఫీసు సూపరింటెండెంట్ తోపాటు మరోకరిని అరెస్టు చేసినట్లు సి బి ఐ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా, దక్షి ణ మధ్య రైల్వే జోన్ లోని విజయవాడ, గుంతకల్లు రైల్వే ఆసుపత్రిలలో కూడా దీర్ఘకాలిక సిక్ లీవు, మెడికల్ డీక్యాటగిరైజేషన్, రియంబర్స్ మెంట్, వికాలాంగుల ధృవీకరణ వంటి కేసులు ఏళ్ళతరబడి పెండింగ్ లో ఉన్న వాటిపై కూడా సి బి ఐ, సి వి సి వర్గాలు నిఘా

## వరద ముంపులో ఉత్తరాంధ్ర

### భారీగా పంటనష్టం

### నలుగురు మృతి

**విజయనగరం, అక్టోబరు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** వర్షాలు, వరదలు ఉత్తరాంధ్రాని అతలా కుతలం చేస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం కారణంగా మూడు జిల్లాలు తీవ్రంగా నష్టపోయాయి. నలుగురు ప్రాణాలు కోల్పోగా వందలాది ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లింది. శ్రీకాకుళం జిల్లా మందస మండలం తొబ్బురులో ఇద్దరు, విజయనగరం జిల్లా కురుపాం మండలంలో ఒకరు, విశాఖలో మృతి చెందారు. భారీ వర్షాలతో వాగులు, వంకలు. వంశధార, నాగావళి పొంగి ప్రవహిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం రెడ్‌అలర్ట్ ప్రకటించింది. అప్రమత్తంగా ఉండాలని అధికారులు ప్రజలను హెచ్చరిస్తున్నారు. జిల్లా కలెక్టర్లు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తున్నారు.



## భారత్ సత్తా ప్రపంచం చూసింది

### ఎయిర్ చీఫ్ మార్షల్

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** ఆపరేషన్ సిందూర్ సత్తా ఎలాంటిదో ప్రపంచం చూసిందని వాయుసేన అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ తెలిపారు. స్పష్టమైన లక్ష్యంతో ఆపరేషన్ సిందూర్‌ను భారత్ ప్రారంభించిదని, లక్ష్యం నెరవేరిన తర్వాత త్వరగా యుద్ధాన్ని ముగించిందని వ్యాఖ్యానించారు. యుద్ధాన్ని ఎలా ముగించాలో భారత్‌ను చూసి ప్రపంచం నేర్చుకోవాలని సూచించారు. భారత్ దాడుల్లో పాక్‌కు చెందిన ఎఫ్16, ఎఫ్17 యుద్ధ విమానాలు నేలకూలినట్లు తెలిపారు. సుదర్శన్ చక్ర గగనతల రక్షణ వ్యవస్థ కోసం త్రివిధ దళాలు పని చేయడం మొదలుపెట్టినట్లు తెలిపారు. 'ఆపరేషన్ సిందూర్ చరిత్రలో నిలిచిపోయే ఒక పాఠంలా నిలుస్తుంది. ఈ యుద్ధం స్పష్టమైన లక్ష్యంతో ప్రారంభించాం. దానిని దీర్ఘకాలం పొడిగించకుండా త్వరగా ముగించాం. ప్రస్తుతం ప్రపంచంలో ఏం జరుగుతుందో మనం చూస్తున్నాం. రెండు యుద్ధాలు (గాజా ఇజ్రాయెల్, రష్యా ఉక్రెయిన్) ముగింపు గురించి అసలు ఎలాంటి చర్చలు లేవు. కానీ మేం త్వరగా పాకిస్తాన్ కాల్పుల విరమణ కోసం అడిగేలా చేశాం. నిర్దేశించిన లక్ష్యాలు నెరవేరినందున ఆ శత్రుత్వాలను ముగించాలని మేం కూడా నిర్ణయించాం. ఈ విషయాన్ని ప్రపంచం మనల్ని చూసి నేర్చుకోవలసిన అంశంగా నేను భావిస్తున్నా' అని ఏపీ సింగ్ తెలిపారు.
ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్‌కు చెందిన 5 యుద్ధ విమానాలను, త్రివిధ దళాల సమన్వయంతో పాక్‌కు చెందిన పది ఫైటర్ జెట్ విమానాలను ధ్వంసం చేసినట్లు తెలిపారు. వాటిలో ఎఫ్16, ఎఫ్17 యుద్ధ విమానాలు ఉన్నట్లు పేర్కొన్నారు. శత్రువుల స్థావరాలను గురిచూసి కొట్టడంతో పాక్‌లోని ఉగ్రస్థావరాలతో పాటు రాడార్ వ్యవస్థలు, కమాండ్ కంట్రోల్ సెంటర్లు, రన్‌వేలు, హ్యాంగర్‌లు, యుద్ధ విమానాలు, ధ్వంసమయ్యాయని వివరించారు. దీంతో కాల్పుల విరమణపై పాక్ కాళ్ల బేరానికి వచ్చిందన్నారు. ఈ విషయంలో మరెవరి జోక్యం లేదని, ఇస్లామాబాద్ కోరడంతోనే తాము కాల్పులవిరమణకు అంగీకరించామని తెలిపారు. భవిష్యత్తు భద్రతా సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొనేందుకు రక్షణ రంగంలో స్వావలంబన ముఖ్యమని ఏపీసింగ్ స్పష్టం చేశారు. సుదర్శన్



శుక్రవారం హర్యానాలోని రోహ్‌తక్‌లో జరిగిన ఖాదీ మహోత్సవ్‌లో పాల్గొన్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా

## అమరావతికి 'భూసేకరణ'

>> ని ఎన్సీసీకి ఇచ్చారని గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టును గత జగన్ ప్రభుత్వం మూలన పడేసిందని విమర్శించారు. తిరుపతిలో ప్రతి సంవత్సరం ఫ్లోటింగ్ పాపులేషన్ పెరుగుతూనే ఉందని తెలిపారు. ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకొని అవసరమైన పనులు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అనంతపురం ఉరవకొండ - వజ్రకరూరుకి కొత్త లిఫ్ట్ స్కీంకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్. దీని ద్వారా 10వేల 500 ఎకరాలకు సాగునీరు, తాగునీరు వస్తుంది. ఈ పనులకు మంత్రి మండలి ఆమోదం. ఏపీ టూరిజం పాలసీలో క్యారవాన్ టూరిజం, హోమ్‌స్టే ప్రోత్సాహకాలు చేర్చాం. పెన్నా నదిపై మిడ్ పెన్నా రిజర్వాయర్‌ని 1962లో నిర్మించారు. గత ఐదేళ్ల నిర్వహణ చేయకపోవడంతో చాలా ఇబ్బందులు వచ్చాయి. స్త్రీ శక్తి పథకాన్ని 10 కోట్ల మంది మహిళలు ఉపయోగించుకున్నారు. రూ.15వేల చొప్పున ఆటోడ్రైవర్‌లకు ప్రతి జిల్లాల్లో ఆటోడ్రైవర్‌ల సేవలో పథకం అమలు చేస్తున్నాం. పథకం ద్వారా 2 లక్షల 90వేల 669 మందికి లబ్ధి చేకూరనుంది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక విధానం 2024 -2029కి క్యారవాన్ పార్కులు, క్యారవాన్‌లకి కేబినెట్ ఆమోదం. క్యారవాన్లు పెట్టేవారికి లైఫ్ ట్యాక్స్ , పార్కులు ఏర్పాటు చేసేవారికి స్టాంప్ డ్యూటీ మినహాయింపు. బదిలీల్లో 100శాతం ఇన్సెంటివ్ ఉంటుంది. మొదటిగా వచ్చిన 25 క్యారవాన్‌లకు 100శాతం లైఫ్ టాక్స్ మాఫీ. తర్వాత వచ్చే వాటికి ఇన్సెంటివ్‌లు ఉంటాయి. హోంస్టేలకు సంబంధించి టూరిజం పాలసీకి ఆమోదం. 1 నుంచి 6 రూములు హోంస్టేల కిందకు వస్తాయని.. అంతకు మించితే హోటల్‌గా పరిగణిస్తాం. ఈ హోంస్టేలలో ఓనర్‌లు కూడా అందులో నివాసం ఉండాలి అనే నిబంధన తప్పనిసర్థి అని తెలిపారు. **నూతన ఎమ్మెల్యేల పని తీరుపై సీఎం అసంతృప్తి:** ఏపీ అసెంబ్లీలో నూతన ఎమ్మెల్యేల పని తీరుపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశాల్లో వారు ఏ అంశాలపై మాట్లాడుతున్నారో ఆలోచన ఉండాలన్నారు. కేబినెట్ భేటీ తర్వాత పలు అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఎమ్మెల్యేలను నియంత్రించాల్సిన బాధ్యత ఇన్‌ఛార్జి మంత్రులదేనని స్పష్టం చేశారు. అసెంబ్లీలో కొందరు ఎమ్మెల్యేలు ఇష్టారీతిన మాట్లాడారని ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జి మంత్రుల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. శాఖాపరంగా ఎలాంటి విమర్శలొచ్చినా గట్టిగా స్పందించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. చరిత్రలో తొలిసారి 93 శాతం రిజర్వాయర్లు నింపామని విజన్2047లోని 10 సూత్రాల్లో ఇదో కీలక పరిణామమని సీఎం అన్నారు. పూర్వోదయ పథకంలో ఏపీకి స్థానం లభించిందన్న సీఎం చంద్రబాబు తద్వారా రాష్ట్రానికి రూ.65 వేల కోట్లు వచ్చే అవకాశమున్నట్లు వెల్లడించారు. అలానే ఉద్యాన, ఆక్వా రంగాల్లో రూ.65 వేల కోట్లు వచ్చే అవకాశం ఉందన్న సీఎం పశువుల హాస్టళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ విజయవాడ ఉత్సవ్ తరహా ఈవెంట్లు పెట్టాలని స్థానిక పండుగలను ప్రోత్సహించేలా నెలకో ఈవెంట్ ఉండేలా చూడాలని సూచించారు. కడపలో జిందాల్ ఉక్కు పరిశ్రమను 2028 లోపు పూర్తి చేస్తామన్న చంద్రబాబు ఈ నెల 16న ప్రధాని కర్నూలు పర్యటనను విజయవంతం చేయాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృత్తం కాకుండా ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 16వ తేదీన జరిగే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమావేశాన్ని విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. జీఎస్టీ వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకు వివరించాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## 100మందిపైగా మావోయిస్టుల లొంగుబాటు

>> చుట్టారు. నెలరోజుల క్రితం బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ ఎదుట 80 మంది మావోయిస్టులు లొంగిపోగా తాజాగా గురువారం 103 మంది మావోయిస్టులు లొంగిపోవడం సంచలనం కలిగించింది. లొంగిపోయిన వారిలో ఇరవై మంది మహిళలు ఉన్నారు. మరో 49 మంది పై సుమారు కోటి రూపాయల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. లొంగిపోయిన మావోయిస్టులకు తక్షన పరిహారం ఒక్కొక్కరికి యాభై వేల రూపాయల నగదును అందజేసారు. మావోయిస్టు ఉద్యమంలో ఉండి సాధించేది ఏమి లేదని చత్తీస్‌గఢ్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షమ పథకాలు వినియోగించుకోవాలని జనజీవన స్రవంతిలో కలిసిపోయి ప్రశాంత జీవనం గడపాలని ప్రభుత్వం లోన్ వర్కట్ (ఇంటికి రండి ) కార్యక్రమానికి ఆకర్షితులై లొంగిపోతున్నారని ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు.

## వరద బాధితులకు అండగా ఉంటాం

>> ఉత్తరాంధ్ర జిల్లాల్లో దాదాపు 90 శాతం మేర విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామని ఈపీడీసీఎల్ అధికారులు వెల్లడించారు. ఈ రోజు సాయంత్రంలోగా అన్ని ప్రాంతాల్లోనూ విద్యుత్ పునరుద్ధరించాలని సీఎం అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరా పునరుద్దరణలో ఎక్కడా జాప్యం లేకుండా చూడాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఆమదాలవలస నియోజకవర్గంలో ఆమదాలవలస, సరుబుజ్జిలి మండలాల్లో వంశధార నదీ ఉద్ధృతంగా ప్రవహించడంతో 2 మండలాల్లో పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. నది ఉద్ధృతిని ఆముదాలవలస ఎస్సై బాలరాజు సిబ్బందితో కలిసి పరిశీలన చేపట్టారు. వరద ఉద్ధృతంగా ప్రవహించే అవకాశం ఉందని, గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే ఆమదాసలవలస నిర్వాసిత ప్రాంతానికి తరలిస్తామని గ్రామస్థులకు తెలిపారు. సరుబుజ్జిలి మండలంలో పెద్ద మాలపేట, అగ్రహారం, ఎరగాం, పాతపాడు, చిన్న కాకితాపల్లి, పెద్ద సబలాపురం వద్ద వరి, మొక్కజొన్న, ఉద్యాన పంటలు ముంపునకు గురయ్యాయి. శ్రీకాకుళం జిల్లాలోని ఆమదాలవలస మండలం మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షాల కారణంగా విద్యుత్ శాఖకు రూ.9 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని వర్చువల్ సమావేశంలో విద్యుత్ శాఖ ఏఈలు శ్రీనివాస్, రవికుమార్ తెలిపారు. భారీ వర్షం ఈదురు గాలులకు పలు ప్రాంతాల్లో 11 పెద్ద విద్యుత్ స్తంభాలు, 7 చిన్న విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో ఎక్కడికక్కడ విద్యుత్ వైర్లు తెగిపడిపోయాయని తెలిపారు. 2 రోజుల నుంచి రాత్రి, పగలు పని చేస్తూ విద్యుత్ అందిస్తున్నామని అన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. కొన్ని ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉందన్న వాతావరణ శాఖ సమాచారంతో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను ఎప్పటికప్పుడు అలెర్ట్ చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్ ద్వారా 24 గంటలు సేవలు అందిస్తూ, అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. పరిస్థితిని ఎదుర్కొనేందుకు బృందాలుసిద్ధంగా ఉండాలని, అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. మంత్రులు, విపత్తునిర్వహణ బృందాలు పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలనిఅలానే అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు.

## వారం - వర్జ్యం

04-10-2025, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, శుక్లపక్షం
ద్వాదశి సా.5.03
ధనిష్ఠ ఉ.9.06
వర్జ్యం : మ.3.58-సా.5.30
దు.తె.5.59-ఉ.7.35
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ప్రముఖులను కలుసుకొని ముఖ్య విషయాలపై చర్చిస్తారు.

**వృషభం :** ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ధి పొందాయి. దీర్ఘకాలిక ఋణాలు తీరతాయి.

**మిథునం:** ఎంతటి కార్యాన్నైనా దీక్ష పట్టుదలతో సాధిస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**కర్కాటకం :** జీవితభాగస్వామి సలహాలు స్వీకరిస్తారు. నూతన ఉద్యోగావకాశాలు లభిస్తాయి.

**సింహం:** అవకాశాలు సద్వినియోగం చేసుకుంటారు. ప్రయాణాలు.

**కన్య :** నూతనవ్యక్తులతో పరిచయాలు. మిత్రత్వానికి దారితీస్తాయి.

**తుల :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ధన లాభం.

**వృశ్చికం:** కుటుంబ సభ్యుల నుండి ప్రోత్సాహం లభిస్తుంది. వస్తు లాభం.

**ధనుస్సు:** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**మకరం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీ కారం చుడతారు.

**కుంభం:** రాజకీయ, కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి.

**మీనం :** భాగస్వామ్య వ్యాపారాలు మినహా పూర్తి వ్యాపారాలు లాభాల బాటలో ఉంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## ఇంటర్ పరీక్షలు

>> ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒకే సమయానికి రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షలు జరుగుతాయి. పరీక్షల ఇలా జరుగుతాయి. ఫిబ్రవరి 23న మొదటి సంవత్సరం 2 లాంగ్వేజ్ పేపర్ -1 ఫిబ్రవరి 24న రెండో సంవత్సరం-2 లాంగ్వేజ్ పేపర్-2, ఫిబ్రవరి 25న మొదటి సంవత్సరం ఇంగ్లీష్ పేపర్ - 1 ఫిబ్రవరి 26న రెండో సంవత్సరం ఇంగ్లీష్ పేపర్ -2, ఫిబ్రవరి 27న మొదటి సంవత్సరం హిస్టరీ పేపర్ - 1, ఫిబ్రవరి 28న రెండో సంవత్సరం హిస్టరీ / బోటనీ పేపర్ - 2. మార్చి 2న మొదటి సంవత్సరం మ్యాథ్స్ పేపర్ - 1, మార్చి 3న రెండో సంవత్సరం మ్యాథ్స్ పేపర్ - 2ఏ/ సివిక్స్ - 11, మార్చి 5న మొదటి సంవత్సరం జూలాజీ / మ్యాథ్స్ - 1బి, మార్చి 6న రెండో సంవత్సరం జూలాజీ - 2/ ఎకనామిక్స్ - 2 మార్చి 7న మొదటి సంవత్సరం ఎకనామిక్స్ - 1 మార్చి 9న రెండో సంవత్సరం మ్యాథ్స్ పేపర్ - 2బి, మార్చి 10న మొదటి సంవత్సరం ఫిజిక్స్ - 1 మార్చి 11న రెండో సంవత్సరం ఫిజిక్స్ / కామర్స్ / సోషియాలజీ/మ్యూజిక్ -2 పరీక్షలు జరుగుతాయి. మార్చి 12న మొదటి సంవత్సరం కామర్స్ / సోషియాలజీ / మ్యూజిక్ -1 మార్చి 13న రెండో సంవత్సరం ఫిజిక్స్ - 2 మార్చి 14న మొదటి సంవత్సరం సివిక్స్ - 1. మార్చి 16న రెండో సంవత్సరం మోడ్రన్ లాంగ్వేజ్ / జియోగ్రఫీ-2 మార్చి 17న మొదటి సంవత్సరం కెమిస్ట్రీ - 1, మార్చి 18న రెండో సంవత్సరం కెమిస్ట్రీ -2, మార్చి 20న మొదటి సంవత్సరం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్/లాజిక్ - 1 మార్చి 23న రెండోసంవత్సరం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ / లాజిక్ -2 మార్చి 24న మొదటి సంవత్సరం మోడ్రన్ లాంగ్వేజ్/జియోగ్రఫీ-1 పరీక్షలు జరుగుతాయి.

## అరేబియా సముద్రంలో తొలి తుపాను 'సైక్లోన్ శక్తి'

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** దేశ పశ్చిమ తీరంలో 'సైక్లోన్ శక్తి' మంచుకొస్తోంది. ఈ యేడాది అరేబియా సముద్రంలో తొలి తుపాను ఏర్పడనుందని భారత వాతావరణశాఖ వెల్లడించింది. ద్వారకకు నైరుతి దిశగా 240 కిలోమీటర్లు పోర్‌బందర్‌కు పశ్చిమం వైపు 270 కి.మీ.దూరంలో అరేబియా సముద్రంలో ఈ అల్పపీడనం ఏర్పడింది. అది వాయుగుండంగా బలపడి గంటకు 12 కి.మీ. వేగంతో పశ్చిమ వాయవ్య దిశగా కదులుతోంది. మరో మూడుగంటల్లో ఇది తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. రానున్న 24 గంటల్లో తీవ్ర తుపానుగా మారవచ్చని అంచనా వేసింది. ఈ తుపానుకు 'శక్తి' అని పేరు పెట్టారు. ప్రపంచ వాతావరణ సంస్థ ఆదేశాల ప్రకారం హిందూ మహాసముద్రం తీరప్రాంతంగా కలిగిన 13 దేశాలు తుపాను పేర్లను నిర్ణయిస్తాయి. భారత్, బంగ్లాదేశ్, ఇరాన్, మాల్దీవులు, మయన్మార్, ఒమన్, పాకిస్తాన్, ఖతార్ సౌదీ అరేబియా, శ్రీలంక, థాయిలాండ్, యుఎఇ, యెమెన్ ఆ దేశాలు. కొన్ని తుపానుల ప్రభావం వారం కన్నా ఎక్కువ రోజులు ఉంటుంది.

## ఆటో డ్రైవర్ సేవలో..

>> లబ్ధిదారు నష్టపోకూడదని సిఎం స్పష్టం చేయడంతో గతానికంటే ఆర్థిక సాయం పెరగడంతో పాటు లబ్ధిదారుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. గత ప్రభుత్వంలో ఉన్న రోడ్ల దుస్థితి కారణంగా ఆటో డ్రైవర్లు, వాహనదారులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారు. గుంతల రోడ్ల కారణంగా ఆటోలు, ఇతర వాహనాలు దారుణంగా దెబ్బతినేవి. వీటి రిపేర్ల ఖర్చు తడిసిమోపెడు అయ్యేది. అయితే కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ సమస్య నుంచి గట్టెక్కించింది. రూ.1,000కోట్లు ఖర్చు చేసి రోడ్ల మరమ్మతులు చేపట్టి సాఫీగా ప్రయాణం సాగేలా చేసింది. అంతేకాకుండా పాతవాహనాలపై గత ప్రభుత్వం భారీగా వేసిన గ్రీన్ ట్యాక్స్‌ను కుదించింది. నాడు రూ.20 వేలు ఉన్న గ్రీన్ ట్యాక్స్‌ను రూ.3 వేలకు తగ్గించి వాహనదారులకు పెద్దమొత్తంలో ఉపశమనం కలిగించింది. దీంతో ఆటోలు, క్యాబ్ లపై పెద్ద ఎత్తున భారం తొలగింది. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకం అందేలా చేయాలని అధికారులకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు వెళ్లాయి. అర్హత ఉండి కూడా జాబితాలో పేరు లేకుంటే... వారి సమస్యను పరిష్కరించిన వెంటనే లబ్ధిదారుల జాబితాలో చేర్చేందుకు ఏర్పాట్లు చేశారు. దీని కోసం ప్రత్యేకంగా ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రభుత్వం ఓ వ్యవస్థను ఏర్పాటు చేసింది. వాట్సాప్ ద్వారా ఒక ప్రత్యేక గ్రీవెన్స్ హ్యాండ్లింగ్ సిస్టమ్‌ను కూడా అందుబాటులోకితెచ్చింది. లబ్ధిదారులు తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్‌లో చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## రక్తం చిందిన దేవరగట్టు

>> నాటుసారా, అక్రమ మద్యం అరికట్టడంలో జిల్లా ఉన్నతాధికారులు పూర్తిగా విఫలం చెందారని భక్తులు ఆరోపిస్తున్నారు. అర్ధరాత్రి దేవరగట్టు కొండపై విజయదశమి బన్ని ఉత్సవ కర్రల సమరం అత్యంత ఉత్కంఠ, ఉద్రిక్త వాతావరణంలో కొనసాగింది. జిల్లా ఎస్‌పి విక్రాంత్ పాటిల్ ఐపిఎస్, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ల పర్యవేక్షణలో సుమారు 800మందితో భారీ పోలీసు బందోబస్తు మధ్య దేవరగట్టు బన్ని జైత్రయాత్ర జరిగింది. సుదూర ప్రాంతాల నుండి లక్షల్లో భక్తులు దేవరగట్టు జైత్రయాత్రను తిలకించేందుకు తరలివచ్చారు. రాత్రి 11గం॥ల వరకు కాలినడకన వేలాదిగా భక్తులు దేవర గట్టు ప్రాంతానికి చేరుకున్నారు. అర్ధరాత్రి గిరిపైకి డుర్రు..గోపరాక్.. బహు పరాక్ అంటూ భక్తాదులు ఒక్కసారిగా ఇనుప రింగుకర్రలతో కదంతొక్కారు. అప్పటివరకు ప్రశాంతంగా ఉన్న దేవరగట్టు పరిసర ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కాగడాలు, దివిటీలతో నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట, ఎల్లార్తి గ్రామాలతో పాటు చుట్టుపక్కల గ్రామప్రజలు కర్రలతో సమరానికి సై అంటూ ఉరకలేస్తూ గట్టుపైకి చేరుకున్నారు. శ్రీ మాళమల్లేశ్వరస్వాముల కళ్యాణ మహోత్సవం అనంతరం ఒంటిగంట ప్రాంతంలో కొండపై నుండి పాదాల కట్ట వద్దకు ఉత్సవ పల్లకిని ఊరేగింపుగా(జైత్రయాత్ర) తీసుకొచ్చారు. మణి, మల్లాసుర అనే రాక్షసుల బారి నుండి రుషులు తమనురక్షించుకునే క్రమంలో మాళవి మల్లేశ్వరులను ఆశ్రయించి రాక్షసులను అంతమొందించిన పిమ్మట విజయబావుట ఎగరేస్తూ మాలమల్లేశ్వరుల కళ్యాణోత్సవ జైత్రయాత్ర నిర్వహించడం అనాదిగా వస్తున్న సాంప్రదాయం. ప్రతి ఏట జరిగే ఈ జైత్రయాత్రలో చెదురు ముదురు సంఘటనలు మినహా ఎలాంటి ప్రాణ నష్టం జరుగకపోవడంతో పోలీసులు ఊపిరిపీల్చుకునేవారు. ముళ్ల బండవద్ద ఉన్న రక్తపడి వద్ద గొరవయ్య రక్తపుబొట్టు చిందించడంతో జైత్రయాత్రకు తెరపడింది. **వైభవంగా కళ్యాణ మహోత్సవం:** శ్రీ మాలమ్మకు, శ్రీ మల్లయ్యకు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణోత్సవం నిర్వహించారు. విశేష పూజల అనంతరం స్వామి ఉత్సవ మూర్తులను పల్లకిలో ఉంచి గిరిపై నుండి సింహాసన కట్టవద్దకు తీసుకొచ్చారు. మరోవైపు ఉత్సవ మూర్తులను దక్కించుకోవడానికి కర్రలతో తలపడ్డారు. ఈ క్రమంలో 100మందికిపైగా భక్తులకు గాయాలు కాగా 40మంది తీవ్ర గాయాలయ్యాయి. ఐదు మంది భక్తులు హోళగుంద మండలం బిజిహళ్లి గ్రామానికి చెందిన గురులింగ, ధర్మవరం సమర, విరుపాపురం వీరేష్, తెర్నేకల్ మారెన్న, అరికెర బలరాం లకు తీవ్రగాయాలు కాగా వారిని దేవరగట్టులో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం నుండిఆదోని, ఆలూరు ఆసుపత్రులకు వైద్యులు రెఫర్ చేశారు. అలాగే అరికె రకుచెందిన తిమ్మప్ప(40), ఆదోనికిచెందిన ఆంజనేయ(50)లు మృతిచెందారు. **భవిష్యవాణి వినిపించిన గిరిమల్లయ్య స్వామి:** ఉత్సవమూర్తులను పాదాల గట్టు, శమీవృక్షం, రక్తపడి వద్దకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం పల్లకిని ఎదురు బసవన్నగుడి వద్దకు తీసుకొచ్చారు. ఆక్కడ ఆలయ పూజారి గిరిమల్లయ్య స్వామి భవిష్యవాణి (కార్ణికం) కన్నడ భాషలో వినిపించారు. ఈ ఏడాది తెల్ల పంట అయిన పత్తి రూ.7200లు, జొన్నలు రూ.3400లు ముందుగా భారీగా పెరిగి మళ్లి తగ్గుతాయన్నారు. ఉత్సవ మూర్తులు పల్లకిలో సింహాసన కట్టవద్దకు చేరిన వెంటనే గొరవయ్యలు దుర్రుగొబరక్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు.

## ఆసక్తిలేని సిఎం

>> కృష్ణా జలాల విషయంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, 1995లో ఆల్మట్టి ఎత్తు 209.16 మీటర్ల నుండి 524.25 మీటర్లకు పెంచుతుంటే కనీసం పట్టించుకోలేదని పేర్కొన్నారు. అప్పట్లోనూ టిడిపి ఎంపిల బలం మీదే కేంద్రం ఆధారపడి ఉందని అన్నారు. అయినా రాష్ట్ర ప్రయోజనాల కోసం ఆ బలాన్ని వాడలేదని విమర్శించారు. గడిచిన రెండున్నర దశాబ్దాలుగా వర్షాభావం నెలకొన్న సంవత్సరాల్లో ఆల్మట్టి ఎత్తు పెంపు ప్రభావం తీవ్రంగా ఉందని, కృష్ణా జలాలపై ఆధారపడ్డ ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు. ఇప్పుడు మరలా ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఆల్మట్టి ఎత్తు పెంచుతున్నారని తెలిపారు. నీటి నిల్వ సామర్థ్యాన్ని 129 టిఎంసిల నుండి 279 టిఎంసిలకు పెంచాలని నిర్ణయం తీసుకోవడంతోపాటురానున్న మూడేళ్లలో రూ.70 వేల కోట్లు ఖర్చు చేయాలని కర్ణాటక నిర్ణయించిందని తెలిపారు. ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రిగా చంద్రబాబు కనీస స్పందన లేదని విమర్శించారు. ఇప్పుడు కూడా కేంద్రంలో బలం ఉందని, దాంతో ప్రాజెక్టు ఎత్తు పెంపును ఆపాలని కోరారు. అలాగే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు రాష్ట్రం వినిపిస్తున్న వాదనలు బలహీనంగా ఉన్నాయని పేర్కొన్నారు.

VIJAYAWADA MUNICIPAL CORPORATION
'E' Procurement Notice No.27/VMC/CDB/2025-26, Dt.03-10-2025
Roads, Drain, Culvert, Water supply, Buildings, Labour Charges, repairs (Total 44 works)-Est. Amount Rs.,713.86 Lakhs
All rights are resersed to the Commissioner to Cancel or Reject the tenders without assigning any reasons there of
Further details and any corrigendum can be seen @www.tender.apeprocurement.gov.in
S/d-
for COMMISSIONER

వాసులు గత వారంరోజులపై విలేకర్లు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha Digital

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

4-10-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 243 పేజీలు: 10+4 వెల: 6.50


జిఎస్టీ వసూళ్లలో ఎపి రెండో స్థానం

ప్రముఖ నవలా రచయిత లల్లాదేవి కన్నుమూత

5లో

## వరద బాధితులకు అండగా ఉంటాం



శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ తదితర జిల్లాల కలెక్టర్లతో సమీక్షించిన సిఎం చంద్రబాబు

మృతుల కుటుంబాలకు రూ.4లక్షల పరిహారం

వెంటనే విద్యుత్ సరఫరా పునరుద్ధరించాలని సిఎం ఆదేశం

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** భారీ వర్షాలకు పంట,ఆస్తి నష్టం జరిగిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. భారీ వర్షాల బాధిత కుటుంబాలకు తక్షణ నష్టం పరిహారం అందిస్తామన్నారు. ఎవ్వరు కంగారు పడవద్దని, వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తామని చెప్పారు. వరదలు పూర్తిగా తగ్గేవరకు వరద సహాయక శిబిరాల్లో ఆశ్రితులను ప్రభుత్వమే ఆదుకుంటుందని వివరించారు. ఉత్తరాంధ్రలో భారీ వర్షాలు, వరద పరిస్థితులపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ తదితర జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ప్రస్తుతం జిల్లాల్లో ఉన్న పరిస్థితులను సీఎం అడిగి తెలుసుకున్నారు. గొట్టా బ్యారేజికి 1.89 లక్షల క్యూసెక్కులు, తోటపల్లికి 44 వేల క్యూసెక్కుల వరద వస్తోందని శ్రీకాకుళం కలెక్టర్ వివరించారు. ఒడిశాలోని ప్రాంతాల్లో పడిన భారీ వర్షాల కారణంగా వంశధారకు 1.05 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోందని తెలిపారు. భారీ వర్షాలు, ప్రమాదాల కారణంగా నలుగురు మృతి చెందినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. విశాఖలోని కంచరపాలెంలో ఒకరు, శ్రీకాకుళం జిల్లా మందసలో ఇద్దరు, పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో ఒకరు మృతి చెందినట్లు తెలిపారు. బాధితకుటుంబాలకు 4 లక్షల రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రస్తుతం ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షం లేదని, ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో నదుల్లో వరద ఉందని సీఎంకు వివరించారు. భారీ వర్షాల కారణంగా కొన్ని చోట్ల చెట్లు కూలాయని, ఇప్పటికే 90 శాతం కూలిన చెట్లను తొలగించామని చెప్పారు. >>2

# అమరావతికి 'భూసేకరణ'

ల్యాండ్‌పూలింగ్‌లో ఇవ్వని భూములను సేకరణ ద్వారా తీసుకోవడానికి కేబినెట్ ఆమోదం

కారవాన్ టూరిజం, హోంస్టేల పాలసీని ఆమోదించిన కేబినెట్

పలు సంస్థలకు భూకేటాయింపులు, కార్మిక చట్టాల్లో సవరణలకు గ్రీన్‌సిగ్నల్



శుక్రవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశం

సిఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు

**విజయవాడ,అక్టోబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల వాగ్దానాలతో నిమిత్తం లేకుండా, ప్రజా అవసరాలను గుర్తించి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. పేదరికం లేని వ్యవస్థ మనకు ముఖ్యమన్నారు, ఆర్థికంగా ఇబ్బందులున్నా మనం అనేక నూతన పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ఆదాయం, సంపద సృష్టికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం మధ్యాహ్నం తరువాత ఏపీ సచివాలయంలో మంత్రి మండలి సమావేశం దగ్గరదగ్గర మూడు గంటల పాటు జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేబినెట్‌తో చర్చించారు సీఎం చంద్రబాబు. ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్‌కు కేబి నెట్ ఆమోదించింది. జలవనరుల శాఖ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15 వేలు చొప్పున ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. కారవాన్ పర్యాటకంపై నిర్ణయం తీసుకుంది. అమృత్ పథకం 2.వీ పనులను ఏపీ కేబినెట్ ఆమోదించింది . ఈ బేటీలో రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. అమరావతి నిర్మాణం కోసం ల్యాండ్ పూలింగ్ ద్వారా సీఆర్డీఏకు ఇవ్వని భూములను భూసేకరణ ద్వారా తీసుకునేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతి కోసం ల్యాండ్ పూలింగ్ కోసం కొందరూ రైతులు భూములు ఇవ్వలేదు. వారి నుంచి భూసేకరణ చట్టం 2013 ద్వారా భూములు తీసుకోవాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఏపీ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ల్యాండ్ ఫూలింగ్‌కు భూములు ఇచ్చి ఫూలింగ్‌కు భూములు ఇవ్వని రైతుల భూముల్లో ప్లాట్‌లు వచ్చిన వారికి ఊరట లభించింది. అటూ ప్రభుత్వ భవన సముదాయాల పక్కన ఉండి ల్యాండ్ ఫూలింగ్‌కు ఇవ్వని భూములను కూడా సేకరణ ద్వారా తీసుకోవాలని నిర్ణయం తీసుకుంది మంత్రి మండలి. ఈ నిర్ణయంతో అమరావతి భూముల విషయంలో పూర్తిస్థాయిలో అడ్డం కులు తొలగిపోయాయి. ఏపీలో అన్ని చెరువులు పూర్తి స్థాయిలో నీటి నిల్వలు ఉన్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ సందర్భంగా నీటి పారుదల శాఖ అధికారులను అభినందించారు సీఎం చంద్రబాబు. పూర్ణోదయ పథకంలో ఆంధ్రప్రదేశ్‌ను చేర్చాలని సూచించారు. విజయవాడ ఉత్సవాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులను సీఎం అభినందించారు. ఇలాంటి ఉత్సవాలు ప్రతి జిల్లాలో జరిగే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. కడప స్టీల్ ప్లాంట్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. హంద్రీ-నీవా ప్రాజెక్ట్‌లో అమిద్యాల లిఫ్ట్ స్కీంని కేబినెట్ ఆమోదించింది ప్రకాశం బ్యారేజ్- దివిసీమ ప్రాంతాల్లో వరద నష్టం పనులకు అనుమతులను గత సంవత్సరమే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇందుకోసం రూ.107 కోట్లను కూటమి ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తుచేశారు. ప్రకాశం బ్యారేజీ వద్ద, దివిసీమ వద్ద వీక్ అయిన బండ్స్‌ను రూ.4.49 కోట్లకు పనులు చేయడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపిందని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లాలో మైలవరం రిజర్వాయర్‌ని 1981-1982లో నిర్మాణం చేశారని తెలిపారు. 2021లో వచ్చిన భారీ ఫ్లడ్‌ను పట్టించుకోకపోవడంతో రూ. 3 కోట్లతో రిపేర్లు చేయించడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. లక్ష 15వేలఎకరాలకు నీరు అందించడం, తిరుపతి, తిరుమలకు తాగునీరు అందించేందుకు 2017-2018లో టెండర్ల >>2

# త్వరలో ఆపరేషన్ సిందూర్-2



ఈసారి ప్రపంచపటంలో పాక్ ఉండదు: ఆర్మీచీఫ్ జనరల్ ఉపేంద్రద్వివేది తీవ్ర హెచ్చరిక

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది తీవ్ర హెచ్చరికలు చేశారు. 'సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపకపోతే, ప్రపంచ పటం నుంచి పాకిస్తాన్‌ను లేకుండా చేస్తాం. దేవుడి అనుమతి ఉంటే అలాంటి అవకాశం త్వరలోనే లభిస్తుంది. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌లో చూపించిన సంయమనాన్ని ప్రతిసారీ చూపించలేవు. ఈసారి నిర్ణయాత్మక, అత్యంత శక్తివంతమైన సమాధానం ఇస్తాం' అని హెచ్చరించారు. తక్షణమే పాక్ గడ్డపై ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడాన్ని ఆపేయాలని హితువు పలికారు. రాజస్థాన్‌లోని శ్రీగంగానగర్ జిల్లా అనుప్‌గఢ్‌లో సైనికులతో ఆర్మీ చీఫ్ మాట్లాడుతూ, భవిష్యత్ ఘర్షణల్లో భారత్ విధానం 'ఆపరేషన్ సిందూర్' కంటే చాలా దూకుడుగా ఉంటుందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ 1.0లోఉన్నట్లుగా కాకుండా, ఆపరేషన్ సిందూర్ 2.0లో పాకిస్థాన్‌పై మరింత తీవ్రమైన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. భవిష్యత్తులో తాము తీసుకునే చర్యలు, పాకిస్థాన్ తన ఉనికి గురించి ఆలోచించేలా చేస్తాయని జనరల్ ద్వివేది వ్యాఖ్యానించారు. భూమిపై ఉండాలనుకుంటే పాకిస్థాన్ తక్షణమే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపాలని గట్టిగా హెచ్చరికలు చేశారు. ఈసందర్భంగా సైనికులు ఎలాంటి పరిస్థితులకైనా సర్వసన్నద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఆటో డ్రైవర్ సేవలో..

కొత్త పథకాన్ని నేడు ప్రారంభించనున్న సిఎం చంద్రబాబు

ఆటో, క్యాబ్ డ్రైవర్లకు యేటా రూ.15 వేలు

2.90 లక్షల మందికి లబ్ధి

**విజయవాడ, అక్టోబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు వేసింది. ఇప్పటికే పెద్దఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం ఈ క్రమంలో డ్రైవర్ల సంక్షేమం కోసం 'ఆటో డ్రైవర్ సేవలో..' పథకానికి శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని సొంత ఆటో రిక్షా, మోటార్ క్యాబ్, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించింది. ఈ పథకం కింద అర్హులైన డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేల చొప్పున ఇవ్వ నున్నారు. ఈ పథకాన్ని శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభిం చనున్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో ఉదయం 11 గంటలకు జరగనున్న ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ హాజరుకానున్నారు. సొంత ఆటో, క్యాబ్ కలిగి వాటిపై ఆధారపడి జీవిస్తున్న వారి కోసం రూపొందించిన ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించారు. వీరి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.436 కోట్లను కేటాయించింది. ఈ నిధులను నేరుగా డ్రైవర్ల ఖాతాలో ప్రభుత్వం జమ చేయనుంది. గత ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు కేవలం ఏడాదికి రూ.10వేలు మాత్రమే ఇచ్చింది. కానీ కూటమి ప్రభుత్వం గత పాలకులకంటే 50 శాతం అదనంగా రూ.15 వేలు ఇస్తోంది. అలాగే గత ప్రభుత్వం ఈ పథకానికి కేవలం 2,61,516 మందిని మాత్రమే అర్హులుగా గుర్తించి రూ. 261.51 కోట్లే ఖర్చు పెట్టింది. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కూటమి సర్కారులో లబ్ధిదారులు సుమారు 30 వేల మంది పెరిగారు.. అలాగే డ్రైవర్లకు రూ.175 కోట్లు అదనంగా లబ్ధి చేకూరుతోంది. కూటమి ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకంలో ఆటో డ్రైవర్లు 2,25,621 మంది, త్రీ వీలర్ ప్యాసింజర్ వాహనాల డ్రైవర్లు 38,576 మంది, మోటార్ క్యాబ్ డ్రైవర్లు 20,072 మంది, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు 6,400 మంది ఉన్నారు. విశాఖ పట్నం జిల్లాలో అత్యధికంగా 22,955 మంది డ్రైవర్లకు లబ్ధి కలగనుంది. వాస్తవంగా చూస్తే ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు అనే కార్యక్రమం పార్టీ మేనిఫెస్టోలో చెప్పలేదు. అయితే స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం అమలు నేపథ్యంలో ఆటో డ్రైవర్లకు సాయం అందించాలనే ఉద్దే శ్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభిస్తోంది. ఏ ఒక్క >>2

## వచ్చే ఫిబ్రవరిలో ఇంటర్ పరీక్షలు

షెడ్యూలు విడుదల చేసిన ఇంటర్ బోర్డు

**విజయవాడ,అక్టోబరు 3,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు 2026 సంవత్సరానికి సంబంధించిన ఇంటర్ పరీక్షల తాత్కాలిక షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఏపీ ఇంటర్ బోర్డు. 2026 ఫిబ్రవరి 23వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మార్చి 24వ తేదీ వరకు పబ్లిక్ ఎగ్జామ్స్ జరగనున్నాయి. ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్ష జనవరి 23వ తేదీన జరుగుతుంది. ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరుగుతాయి. ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఫిబ్రవరి 23న సోమవారం ప్రారంభమవుతాయి. సెకండ్ ఇయర్ పరీక్షలు ఫిబ్రవరి 24న మంగళవారం మొదలవుతాయి. >>2

## 100మందిపైగా మావోయిస్టుల లొంగుబాటు

పోలీసులకు లొంగిపోయిన వారిలో సీనియర్‌నేత మల్లోజుల ఉన్నట్లు సమాచారం

**చర్ల,అక్టోబరు 3, ప్రభాతవార్త:** దాదాపు నాలుగుదశాబ్దాల పాటు చత్తీస్‌గఢ్ దండకారణ్యంలో సామాంతర పాలన చేసిన మావోయిస్టు పార్టీ నేడు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటుంది. ఉద్యమానికి ఊతం ఇచ్చిన ప్రాంతంలో నేడు మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. గడిచిన ఏడాదిన్న కాలంలో మునుపెన్నడూ చవిచూడవి ఎన్ కౌంటర్లు లొంగుబాట్లు ఆపార్టీ కకావికలం చేస్తుంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 2026 మార్చి 31 నాటికి మావోయిస్టు రహిత సమాజాన్ని చూస్తారని ప్రకటించారు. అందుకు అణుగుణంగానే నేటి పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఇప్పటికే కేంద్ర కమిటీ సభ్యులను ఐదుగురు పోగొట్టుకున్న పార్టీకి మరో ఇద్దరు కేంద్రకమిటీ సభ్యులు సుజాత మల్లోజుల వేణుగోపాలరావు పోలీసుల ఎదుట లొంగిపోయారు. దట్టమైన దండకారణ్యంలో వర్షాకాలంలో సైతం విశృత కూబింగ్ చేపడుతున్న భద్రతా బలగాల గాలింపు చర్యలను ఎదుర్కోవడం మావోయిస్టులకు పెను సవాల్ గా మారింది. భద్రాతా బలగాల దాటికి తట్టుకోలేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఉద్యమాన్ని ముందుకు సాగిస్తున్నారు కొందరు. మరికొందరు పార్టీలో ఉండి ప్రాణాలు పోగొట్టుకోవడం కన్నా లొంగిపోయి ప్రజాజీవనంలో కలవడమే మంచిది అన్న అలోచనతో లొంగుబాట్లకు శ్రీకారం >>2



రాష్ట్ర ప్రయోజనాలపై

## ఆసక్తిలేని సిఎం

మాజీ సిఎం జగన్

**విజయవాడ,సెప్టెంబరు 3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రయోజననాల పట్ల సీఎం చంద్రబాబుకు ఏ మాత్రం ఆసక్తి లేదని మాజీ సిఎం వైఎస్ జగన్ విమర్శించారు. చంద్రబాబు పరిపాలనా వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి కట్టు కథలు అల్లుతున్నారన్నారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు పెంచుతున్నా.. ముఖ్యమంత్రి చంద్రబాబు కనీసం స్పందించడం లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను పూర్తిగా గాలికొదిలేశారని . దీనిపై సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో ప్రకటన విడుదల చేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచడం కోసం కర్ణాటక చకచకా అడుగులు వేస్తూ కేబినెట్లోనూ ఎత్తు పెంపు కోసం ఆమోదం తెలుపుకుందని తెలిపారు. దీనిపై సిఎం చంద్రబాబుకు చీమకుట్టినట్లయినా లేదని, రాష్ట్ర హక్కులను కాపాడాల్సిన స్థానంలో ఉండి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయం లోనూ >>2

# రక్తం చిందిన దేవరగట్టు



బన్ని జైత్రయాత్రలో కర్రలతో తలపడుతున్న భక్తులు

ఆగని రింగుకర్రల సమరం


బన్ని జైత్రయాత్రలో ఇద్దరు మృతి, 100 మందికి పైగా గాయాలు

లక్షల్లో వచ్చిన వివిధ రాష్ట్రాల భక్తులు

**ఆలూరు,అక్టోబరు 3,ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని హోళగుంద మండలం దేవరగట్టు బన్ని జైత్రయాత్ర దేశవ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచింది. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరగట్టు కొండపై మాళవి మల్లేశ్వర స్వాముల జైత్రయాత్ర వేడుకలో రక్తం చిందింది. సాంప్రదాయ వేడుకగా జరుగుతున్న ఈ జైత్రయాత్రను తిలకించేందుకు దేవరగట్టు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో పాటు తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుండి లక్షల్లో భక్తులు తరలివచ్చారు. శ్రీ మాళమల్లేశ్వరుల కళ్యాణ మహోత్సవం అనంతరం కొండపై నుండి ఊరేగింపుగా శ్రీ మాళమల్లేశ్వర స్వాముల ఉత్సవమూర్తుల వేడుక ఉత్కంఠభరితంగా కొనసాగింది. అనాదిగా వస్తున్న ఆచారంమేరకు నేరణి, నెరణికి తాండ, కొత్తపేట, దేవరగట్టు గ్రామస్తులు మాళమల్లేశ్వ రుల ఉత్సవ మూర్తులను గురువారం అర్ధరాత్రి అత్యంత భక్తిశ్రద్ధలతో గిరిపై నుండి కిందకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. ప్రజలు, భక్తులు డివిటిలు పెట్టుకొని రింగుకర్రలతో డుర్రు.. గొబరక్ అంటూ నినదిస్తూ గట్టుపైకి ఒక్కసారిగా ఎగబా కారు. దేవరగట్టులో ప్రతిఏటా విజయదశమి రోజున అర్ధరాత్రి జరిగే మాళవి మల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవ ఊరే గింపు సంబరం ఇనుప రింగుకర్రల సమరానికి వేదికగా నిలిచింది. సాంప్రదాయాల ముసుగులో కొందరు రింగుకర్రలతో తలపడి ఆటవిక చర్యలకు పాల్పడుతుండడం సాదారణంగా మారిపోయింది. కర్రల సమరం కట్టడికి పోలీసులు చేపడుతున్న ముందస్తు చర్యలు భక్తుల కర్రల కరతాళనృత్యం ముందు చిన్నబోయాయి. గత 15రోజుల నుండి దేవరగట్టు చుట్టు పక్కల గ్రామాల్లో ప్రజలకు బన్ని ఉత్సవాలపై కలెక్టర్, ఎస్పితో పాటు అధికారులు ముందస్తు అవగాహన కార్యక్రమాలు చేపట్టినా ఫలితం లేకుండా పోయింది. అలాగే >>2

## భారీ వర్షాలు, వరదలపై హోంమంత్రి అనిత సమీక్ష

**సచివాలయం,అక్టోబరు 3,ప్రభాతవార్త :** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలతో నాగావళి, వంశధార నదులు ఉప్పొంగుతున్ననేపథ్యంలో హోంమంత్రి వంగలపూడి అనిత శ్రీకాకుళం, విజయనగరం, మన్యంజిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. వరద >>2

వార్త

తాము అజ్ఞానులమని ప్రజలు తెలుసుకోవడం కష్టం. ఎందుకంటే ఆ విషయం తెలుసుకోవడానికి విజ్ఞానం ఉండాలి.

-జేమ్స్ టైల్

# కాటేస్తున్న కాలుష్యం


కాలుష్య నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యం కాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. అన్నింటి కంటే ముఖ్యంగా పాలకులు కాలుష్య నివారణకు రూపొందిస్తున్న నిబంధనలు, చట్టాలను త్రికరణశుద్ధిగా అమలు చేయకపోవడంతో పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది. దేశవ్యాప్తంగా కోట్లాది మంది అనేక వ్యాధులకు లోనవుతున్నారు.మరెందరో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. అంతకంతకు కాలుష్యమేఘాలు కమ్ముకోవడం ఆందోళన కలిగించే అంశం. అన్నింటికంటే ముఖ్యంగా దేశంలోని అనేక నగరాల్లో పరిస్థితి రోజురోజుకు దారుణంగా తయారవుతున్నది.దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యం అదుపు తప్పిపోతున్నది. దీపావళి పండుగ వస్తున్నదంటేనే సామాన్యుల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పండుగ సందర్భంగా విధించిన నిబంధనలు కొందరు పాటించకపోవడం, ఇష్టానుసారంగా దీపావళి మందులు కాల్చడంతో ప్రతిసారి పరిస్థితి అదుపు తప్పుతున్నది. ఈయేడాది ఢిల్లీలో రాబోయే దీపావళి సందర్భంగా మందులు కాల్చడం నిషేధించారు. అయితే ఒక్క ఢిల్లీలోనే కాలుష్యం వెదజల్లే ఈ దీపావళి మందులను నియంత్రించడం ఏమిటని, మిగిలిన ప్రాంతాల్లో ఎందుకు కట్టడి చేయలేరని న్యాయస్థానాలు కూడా ప్రశ్నిస్తున్నాయి. గత రెండు, మూడేళ్లుగా ఇష్టానుసారంగా దీపావళి మందులు కాల్చడంతో పరిస్థితి అదుపు తప్పిపోయింది. దీంతో ఏకంగా కేవలం కాలుష్యం కారణంగానే అక్కడ పదిరోజులపాటు పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. దీనికితోడుఎందరో ఈ కాలుష్య భూతానికి భయపడి చలికాలంలో ఢిల్లీవదలి కుటుంబ సమేతంగా సుదూర ప్రాంతాలకు వెళ్లి కాలుష్య భూతం శాంతించిన తర్వాతనే ఢిల్లీకి చేరుకుంటున్నారు. ఇలా వెళ్లే వారి సంఖ్య రానురాను పెరిగిపోతున్నది. ఢిల్లీలోనే కాదు దేశంలో అనేక నగరాలలో కాలుష్య పరిస్థితి ప్రమాదస్థాయికి చేరుకుంటున్నదనే వార్తలు అందుతున్నాయి. ముఖ్యంగా కోల్‌కతా, ముంబయి నగరాలతోపాటు దక్షిణాదిన బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లలో వాయు నాణ్యత క్షీణిస్తున్నది. మరోకపక్క ఢిల్లీకి పొరుగునున్న యుపి, హర్యానా, పంజాబ్, రాజస్థాన్‌లలో కూడా ఈ కాలుష్య భూతం విస్తరిస్తూనే ఉన్నది. ఆప్రాంతాల్లో వ్యవసాయ వ్యర్థాలను కాల్చడంతో దట్టమైన పొగలు వ్యాపించి కాలుష్యాన్ని పెంచుతున్నాయి.ఇది ప్రతియేడాది జరుగుతున్నా, అధికారులు నియంత్రిస్తున్నట్లు చెప్తున్నా ఆచరణకు నోచుకోవడంలేదు. కొన్నినగరాల్లో వాయు కాలుష్యం ప్రజారోగ్యాన్ని పట్టిపీడిస్తుంటే మరికొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం తీవ్రస్థాయిలో ఉన్నట్లు వెలుగు చూసింది. హైదరాబాద్ నగరంలో నీటికాలుష్యంతోపాటు నిర్మాణ రంగంవల్ల వచ్చే గాలిని పీల్చడంవల్ల ధూళికణాలతో ఆరోగ్యం దెబ్బతింటున్నట్లు వైద్యనిపుణులే చెబుతున్నారు. ఇక గ్రామాల నుండి నగరాలకు వలసలు పెరిగిపోవడంతో ఒక క్రమపద్ధతి ప్రణాళిక లేకుండా ఎక్కడపడితే అక్కడ ఇష్టానుసారంగా కాలనీలను నెలకొల్పకుంటున్నారు.కొన్నిప్రాంతాల్లో చిన్ననీటి వనరులను ఆక్రమించుకొని నిర్మాణాలు జరగడంవల్ల వర్షాకాలంలో ఆ కాలనీల్లో నీరు బయటకు వెళ్లడం గగనమైపోతున్నది. మురికినీరు బయటకు వెళ్లే మార్గాలు లేక దోమల్లాంటి క్రిమికీటకాలకు స్థావరాలై రకరకాల వ్యాధులను విస్తరింపచేస్తున్నాయి. మురికివాడల నిర్మూలనకు ప్రత్యేకకార్యక్రమం చేపడుతున్నా ఈవలసలతో అవి ఎక్కడికక్కడ పెరిగిపోతున్నాయి. కాలుష్యం తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. 2019లో భారత్‌లో ఎంపిక చేసిన 102నగరాల్లో ధూళికణాలు ముప్పును ఇరవైశాతం వరకు తగ్గించేందుకు జాతీయ వాయుశుద్ధి కార్యక్రమాన్ని ఆరంభించారు.ఆతర్వాత క్రమేపీ దాన్ని మరో ముప్పైనగరాలకు విస్తరించారు.2025-26 నాటికి సూక్ష్మకణాలను యాభైశాతం వరకు నియంత్రిస్తామంటూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని దాదాపు ఏడువేల కోట్ల రూపాయ లకుపైగా వెచ్చించినా పరిస్థితుల్లో పెద్దగా మార్పురావడం లేదు. పశ్చిమ బెంగాల్,యూపి,తదితర రాష్ట్రాల్లో నిబంధ నలు పట్టించుకోవడం లేదు. అంతర్జాతీయంగా చైనా, అమెరికా లాంటి దేశాలు వాయుకాలుష్యాన్ని నియంత్రించడంలో సఫలీకృతం అవుతున్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి.కాలుష్యానికి మూలమైన దాదాపు ఐదువందలకు పైగా కార్ల మోడళ్లను నిషేధించి ప్రజారవాణా వ్యవస్థను కాలుష్యరహితంగా మార్చేందుకు చైనా తీసుకున్న నిర్ణయాలు సత్ఫలితాలు ఇచ్చాయి. బొగ్గు ఆధారిత విద్యుత్ కర్మాగారాల నిర్మాణాలకు ఆ దేశం దాదాపు ఫుల్‌స్టాప్ పెట్టించింది.అడవుల సంరక్షణకు ప్రత్యేకదృష్టిసారించింది. భారత్‌లో పర్యావరణాన్ని కాలుష్యం చేస్తూ మోతాదుకు మించిన పొగను వదులుతున్న వాహనాలసంఖ్య కోట్లల్లో ఉండొచ్చు.వాటిని నియంత్రించేందుకుఎన్నో చట్టాలు తీసుకువచ్చారు. నిబంధనలను విధించారు.జరిమానాలు వేస్తున్నారు.అయినా ఇది ఏమాత్రం ఆగడంలేదు. చాలావరకు చట్టం కాగితాలకే పరిమితం అవుతున్నది.భారత్‌లో ధూళి కణాలుండాల్సిన స్థాయికన్నా ఐదురెట్లు అధికంగా ఉండి శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్‌దాకా రకరకాల వ్యాధులకు కారణమవుతున్నాయని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రజారోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్న ఈకాలుష్య భూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉంది.అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణంపట్ల సామాన్యుల్లో సైతం అవగాహన పెంచేందుకు కృషి జరగాలి.

ఆలోచన వికసించే పుష్పం వంటిదైతే, ఆలాపన దాని అంకురం, ఆచరణ ఫలం.



ఎమర్సన్

అభిప్రాయాలు ఎప్పుడూ మార్చుకోని వ్యక్తి నిల్వ నీటితో సమానం. నిల్వ నీటిలో ఎన్నో జీవులు పెరుగుతాయి.



ఆస్కార్‌వైల్డ్

# ప్రజావాక్కు



## మాటే మంత్రం

మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఓ రోజు ప్రముఖ సినీ నటుడు, ఎన్.టి.ఆర్. తనయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బావమరిది, హిందూపురం శాసన సభ్యుడు అయిన నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ కొంతమంది వ్యక్తుల మీదనొచ్చుకునే పదజాలాన్ని వాడారు. అందులో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అయిన జగన్ మోహన్ రెడ్డినిఅనకూడని మాటలనడం, ప్రముఖ నటుడు, మెగాస్టార్ చిరంజీవి మీద తెచ్చిన ప్రస్తావన సభలోని వారికి, టి.వి. ముందు కూర్చుని యీ భాషణ విన్నవారికి బాధ కలిగించింది. ఆ రోజు అనారోగ్యంతో పవన్ కల్యాణ్, సభలో లేకపోవడం కాకతాళీయం. రాష్ట్రం మొత్తం ఆందోళనలను చేయడానికి సమాయత్తం అవగానే చిరంజీవి తన అభిమానులను వారించి కొత్త సమస్యలను తలెత్తకుండా ప్రశాంతతను కలిగించారు. మనుషుల మధ్య ప్రశాంత వాతావరణం నెలకొనాలంటే మాటే మంత్రంగా పనిచేయాలి.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## బాలల అక్రమ రవాణాకు పరిష్కారమేది?

మన దేశంలో బాలల అక్రమ రవాణా ఇంకా ఒక తీవ్రమైన, పరిష్కరించబడని సమస్యగా మిగిలిపోతోంది.ప్రతి ఎనిమిది నిమిషాలకు ఒక బాలుడు లేదా బాలిక గల్లంతవుతున్నారని గణాంకాలు చెబుతున్నాయి. అయినప్పటికీ, స్వాతంత్ర్యం నుండి ఇప్పటివరకు కేంద్రం గాని, రాష్ట్ర ప్రభుత్వాలు గాని ఈసమస్యకు తగిన ప్రాధాన్యతను చూపలేదు.లక్షల సంఖ్యలో గల్లంతైన పిల్లల వివరాలు ఇంకా చీకటిలో మిగిలిపోవడం మన సమాజానికి బాధాకరం. పోలీస్ శాఖలు,బాలల సంక్షేమ సంస్థల మధ్య సమన్వయం లేకపోవడం ఈ ప్రయత్నాన్ని తక్కువ ప్రభావవంతంగా మార్చింది.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## యుద్ధాన్ని ఆపలేరా?

ఇజ్రాయెల్ ఇప్పటికీ గాజా మీద దాడులు చేస్తూనే ఉంది. అమెరికా ట్రంప్ ప్రభుత్వం ఇజ్రాయెల్‌ను సమర్థిస్తూనే ఉంది. ఇండో-పాక్‌ల మధ్య జరిగిన యుద్ధాన్ని నాలుగు రోజులలోనే ఆపేశానని చెప్పుకుంటున్న ట్రంప్ ఉక్రెయిన్, రష్యాల మధ్యయుద్ధాన్ని ఆపలేకపోయాడు.ఏ యుద్ధం జరిగినా ప్రపంచదేశాలన్నిమూల్యం చెల్లించుకోవాలి.

- ఎన్.రామారావు, నల్గొండ జిల్లా

## హింసను ఆపలేమా?

కర్నూలు జిల్లా దేవరగట్టులో ప్రతి సంవత్సరం దసరా రోజున జరిగే బన్నీ ఉత్సవం చారిత్రాత్మకమైనది. శక్తి, ఉత్సాహానికి ప్రతీకగా వందలాది మంది గుంపులుగా చేరి ఒకరిపై ఒకరు కర్రలతో దాడిచేసుకోవడం ఈ ఉత్సవం ప్రత్యేకత. కానీ కాలక్రమేణా ఇది సాంప్రదాయ క్రీడగా కాకుండా ప్రమాదకర హింసగామారింది. ప్రతిసంవత్సరం డజన్లకొద్దీ గాయాలు, మరణాలు సంభవించడం దురదృష్టకరం.సాంప్రదాయం పేరుతో ప్రాణాలకు ముప్పు కలిగించే ఆచారం కొనసాగడమే విచారకరం. సాంస్కృతిక వైభవాన్ని కాపాడుకుంటూనే ప్రజల భద్రతను కూడా కాపాడడం అవసరం. పోలీసు,వైద్యసిబ్బంది నియామకం,అవగాహనకార్యక్రమాలు,ప్రత్యామ్నాయ పద్ధతులలో ఉత్సవాన్ని నిర్వహించే చర్యలుతీసుకోవాలి. యువతలో సహకారం, క్రమశిక్షణ పెరిగితే ఈ ఉత్సవం హింసాత్మక రూపం తగ్గుతుంది.ఆచారాన్ని గౌరవించడం తప్పు కాదు. కానీ దాని కోసం మానవ ప్రాణాలు బలవ్వకూడదు.

-తిప్పర్తి శ్రీనివాస్,చొప్పదండి

## సంస్థ నడవడికలో మార్పు అవసరం

ప్రపంచ దేశాల మధ్య శాంతి సౌభ్రాతృత్వం విలసిల్లేలా చేయడానికి వారధిలాగా ఉండే ఐక్యరాజ్యసమితి తన ప్రాసంగికతను కోల్పోతుంది. దానికి ప్రత్యక్ష ఉదాహరణే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం కావొచ్చు, గాజా మారణకాండ కావొచ్చు, అయితే వీటి వెనుక అమెరికా ఉందని తెలిసిన సంస్థ నిస్సహాయంగా ఉండిపోయింది. మరోవైపు శాశ్వత సభ్యత్వ దేశాలు వర్ధమాన దేశాలకు ఇంచు మందం సందు ఇవ్వకుండా వాటికి శాశ్వత సభ్యత్వం రాకుండా అడ్డుకుంటున్నాయి. ఇది ఎంత మాత్రం కూడా ప్రపంచ దేశాల మధ్య సమిష్టి తత్వంను ఇచ్చేదిగా ఉండదు. మరి ఆఫ్రికన్ దేశాల నుండి ప్రధాన కార్యదర్శిని చేస్తే అయిన సంస్థ నడవడికలో మార్పు ఉంటుందా చూడాలి.

-భారత అవినాష్, జనగామ

## కాలనీ బోర్డులు అవసరం

తెలంగాణ రాష్ట్రంలో పట్టణాలు నగరాలలో కాలనీలకు జాతీయ నాయకుల పేర్లు పెట్టడం జరిగింది. అట్టి కాలనీలకు ప్రవేశద్వారం వద్ద బోర్డులు ఏర్పాటు చేయాలి. కాలనీ ప్రజల ఆర్థిక సహాయంతో బోర్డులు ఏర్పాటు చేయాలి. స్థానిక సంస్థల గ్రామ పంచాయతీల వద్ద నమోదు చేసుకోవాలి. ఈ విధానం వలన అడ్రస్ సులువుగా దొరుకుతుంది.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ, వరంగల్ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# జారుడు మాటలతో దిగజారుతున్న ప్రతిష్ఠ

**పథకాలన్నింటికి తమ పార్టీ పేరో, లేక నేతల పేరో ఉండేలా ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఒక ముఖ్యమంత్రి దాదాపు రెండు డజన్లకుపైగా పథకాలకు తన పేరేపెట్టుకున్నారు. కానీ ఆయన దిగిపోయిన తర్వాత ఆయన పేరును దుర్భిణి పెట్టి వెతికినా రాష్ట్రంలో ఎక్కడా కన్పించకుండా పోయింది. ఇక కొందరైతే ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు పథకాలకు, ప్రాజెక్టులకు పోటీపడి వారి పేర్లనే పెట్టారు. అవకాశం లేకనో, ఆలోచన రాకనో ఏమోకానీ కృష్ణా, గోదావరి లాంటి జీవన నదుల పేర్లు మార్చి ఆ పెద్దల పేర్లుపెట్టి తమ స్వామిభక్తిని ప్రదర్శించుకోకపోవడం మన అదృష్టం. ఏదిఏమైనా అందరికి ఆదర్శంగా అనుకరణీయంగా ఉండాల్సిన నేతల్లో కొందరు నాయకులు ఇలా వ్యవహరించడం వల్ల తమ ప్రతిష్ఠను తామే దిగజార్చుకొంటున్నారు.**

దామెర్ల సాయిబాబ

కాలు జారితే వెనక్కి తీసుకోవచ్చు. ఒకవేళ విరిగినా ఆస్పత్రికి వెళ్లి అతికించుకోవచ్చు. కానీ మాట జారితే వెనక్కి తీసుకోలేం, ఆ తర్వాత చేయగలిగిందేమీ ఉండదు. కీలక పదవుల్లో ఉన్నవారు ప్రతి విషయంలోనూ ఆచితూచి మాట్లాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.బాధ్యతలు, అంతస్తులు, అధికారాలు పెరిగే కొద్దీ మాటలకు విలువ పెరుగుతుంది. వారు మాట్లాడే ప్రతి మాటకు ఎంతో గౌరవం ఉంటుంది. అందుకే ఎవరు ఎంత రెచ్చగొట్టినా ఎంత విపత్కర పరిస్థితులు ఎదురైనా కీలకబాధ్యతలు నిర్వహించే వ్యక్తులు ఎంతో సంయమనంతో వ్యవహరించాలి. బాధ్యతాయుతంగా మాట్లాడాలి. ఎందుకో కానీ ఇటీవల కొందరు నాయకుల మాటలకు అదుపు లేకుండాపోతున్నది. ఏం మాట్లాడుతున్నారో, ఎలాంటి భాషవాడుతున్నారో వారికే తెలియకుండా పోతున్నది. కీలక పదవుల్లో ఉన్నవారు సైతం రెచ్చగొట్టే విధంగా కొన్నిసందర్భాల్లో బూతులు మాట్లాడటానికి కూడా వెనుకాడడం లేదు. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ఈ సంస్కృతి విస్తరించిపోతున్నది. కొందరు నేతలు మాట్లాడుతున్న భాష సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నది. పత్రికల్లో రాయలేని భాష మాట్లాడుతున్నారు.అయితే గతంలో అలాంటి వారు వాడిన భాషను పత్రికలు ప్రచురించకపోవడంతో ప్రజలకు అంతగా తెలిసే అవకాశం లేకపోయేది. కానీ ఎలక్ట్రానిక్ మీడియా ముఖ్యంగా యూట్యూబ్ వచ్చిన తర్వాత యధాతథంగా ప్రసారం అవుతున్నాయి. కుటుంబ సభ్యులందరూ ఇంట్లో కూర్చొని టీవీల్లో చూడలేని, వినలేని దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. వీరా మన ప్రజాప్రతినిధులు? అంటూ ముక్కున వేలేసుకుంటున్నవారెందరో ఉన్నారు. అసలు రాజకీయంగా బూతులు మాట్లాడకపోతే నాయకులం కాలేమన్న భావన పెరిగిపోతుందేమోననిపిస్తున్నది. వ్యక్తిగత ధూషణకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇలా ఒకరినొకరు తీవ్ర పదజాలంతో ధూషించుకోవడం ఆ తర్వాత ఏదో సందర్భంలో కలుసుకున్నప్పుడు ఆప్యాయంగా, ఆహ్లాదకరంగా నవ్వుతూ మాట్లాడుకోవడాన్ని చూస్తున్నవారు ఏమనుకుంటారో ఒక్కసారి మనసుపెట్టి ఆలోచించాలి. రాజకీయంగా వేసే అడుగులు, విమర్శలు రాజకీయాలకే పరిమితం కావాలి. రాజకీయాలు ఎప్పుడు ఎలా ఉంటాయన్నది, సమీకరణలు ఎలా మారుతాయో, ఎప్పుడు ఏ పార్టీకి కప్పదాట్లకు పాల్పడతారో ఊహకందని పరిస్థితులు నెలకొన్నాయి. దేశవ్యాప్తంగా కూడా నెలకొన్న పరిస్థితులు ఏ పార్టీతో ఎవరు పొత్తుపెట్టుకుంటారో, ఎవరెవరు లోపాయికారీ ఒప్పందాలు చేసుకుంటారో చెప్పలేని పరిస్థితి. కత్తులు దూసుకున్నవారే కలిసిపోతున్నారు. ఎన్నికలు దగ్గరకు వచ్చే కొద్దీ కప్పదాట్లు పెరిగిపోతున్నాయి. చొక్కాలు మార్చినట్లుగా పార్టీలు మారుస్తున్న ఈ రోజుల్లో పార్టీ నేతలు కూడా దీన్ని ప్రోత్సహిస్తున్నారు. గతంలో పార్టీలు మారే సంప్రదాయం లేదని చెప్పడం లేదు.అప్పుడు కూడా ఈ సంస్కృతి కొద్దో గొప్పో ఉంది. ఆనాడు పార్టీలు మార్చాలనుకుంటే ప్రజలు ఏమనుకుంటారో? తమను భుజాన పెట్టుకొని మోసిన పార్టీ కార్యకర్తలకు ఏమని సమాధానం చెప్పాలనే జంకు, భయం, బిడియం ఉండేవి. సిద్ధాంతపరంగా విభేధాలు ఏర్పడినప్పుడు పార్టీలు మార్చిన వారు సైతం కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేసి వారితో చర్చించి తాము ఎందుకు పార్టీలు మార్చాల్సి వచ్చిందో వివరించి తామున్న పార్టీ ద్వారా వచ్చిన పదవులను, హోదాలను తృణప్రాయంగా త్యజించి పార్టీలు మార్చేవారు. ఇప్పుడు వేళ్ల మీద లెక్కపెట్టినవారు మాత్రమే ఇలాంటి సంప్రదాయాన్ని పాటిస్తున్నారు. ఇక ఒకపార్టీలో ఉన్నప్పుడు ప్రత్యర్థి

## ఒక్క మాట

పార్టీని, అందులోని నేతలను ఇష్టానుసారంగా హద్దుపద్దు లేకుండా ఆరోపణలు,విమర్శలు చేసి మరుసటి రోజు మళ్లీ అదే ప్రత్యర్థి పార్టీలోకి మారిపోయి గతంలో తమకు రాజకీయ భిక్ష పెట్టిన పార్టీని, పార్టీ నేతలపై విమర్శనాస్త్రాలు, వ్యక్తిగత ఆరోపణలు గుప్పిస్తున్నారంటే ఏమనుకోవాలి.ఇదేదో ఎవరినో విమర్శించడానికి రాయడం లేదు.ఎవరికివారే ఆత్మ పరిశీలన చేసుకోవాలి. అందుకే పెద్దలన్నారు విడిపోయేటప్పుడు మళ్లీ కలుసుకుంటామని విడిపోవాలి.అలాగే కలుసుకునేటప్పుడు మళ్లీ విడిపోతామని కలుసుకోవాలి. ఈ సూత్రాన్ని గుర్తుంచుకొని పాటిస్తే ఎవరి పరిధిలో వారుంటారు. ఇది పార్టీ నేతలకే కాదు,కుటుంబాలకు, స్నేహితులకుకూడా వర్తిస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో పొల్లుమాటలతో తమ ప్రతిష్ఠను తామే దిగజార్చుకుంటున్నారు. ఈ పార్టీ, ఆపార్టీ అని కాదు. అందరూ కాకపోయినా కొందరు నేతల మాటలకు అదుపులేకుండాపోతున్నది. ఎవరిపై విమర్శలు గుప్పిస్తున్నా గౌరవమైన ఉన్నత పదవుల్లో ఉన్నవారిని కూడా ఏకవచనంతో సంబోధించి వ్యక్తిగత ధూషణలకు పాల్పడడం ఎంత వరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి.సాక్షాత్తుభారత దేశ ప్రధానమంత్రిని కూడా ఏకవచనంతో సంబోధిస్తూ విమర్శలు చేస్తున్న చోటానాయకులు ఇటీవలకాలంలో పెరిగిపోతున్నారు. ఇందువల్ల వారి గౌరవప్రతిష్ఠలు వారే దిగజార్చుకుంటున్నారు. ఇలాంటి భాష వాడినప్పుడు బహిరంగ సభల్లో కేరింతలతోపాటు చప్పట్లు కొట్టవచ్చు.ఆ చప్పట్ల కోసమే కొందరు నేతలు అలాంటి భాష మాట్లాడుతుండవచ్చు.అది సభ్యతా సంస్కారం కాదు. ప్రజలకుఆదర్శంగా, అనుకరణీయంగా ఉండాల్సిన నేతలు అలాంటి భాషను మాట్లాడడం ఏరకంగా చూసినా సమర్థనీయం కాదు. అలాంటి భాష మాట్లాడిన వారినెందరినో తెలుగు రాష్ట్రాల్లో గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు మూలన కూర్చో పెట్టారు. ఇప్పుడు ఈదుస్సంస్కృతి గ్రామాలకు కూడావిస్తరిస్తే మాటలకే కాక, చేతల యుద్ధాలుగా మారుతాయి. ఇక ప్రతీకార రాజకీయాల పర్వం కూడా తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతున్నది.ఇది ఏమాత్రం వాంఛనీయం కాదు. అధికారంలోఉన్నప్పుడు తప్పులుచేస్తే చట్టాలున్నాయి.న్యాయస్థానాలున్నాయి. వ్యక్తిగతంగా కక్షలు తీర్చుకునేందుకు అధికారాన్ని వినియోగించడం సమంజసంకాదు. గతంలో ఇలా వ్యవహరించిన నాయకులు ఫలితాలను చవిచూస్తున్నారు. అసలు ఈ వ్యక్తిగత ప్రతీకారకక్షలు తీర్చుకునే సంస్కృతి ఒకనాడు పొరుగున్న తమిళనాడు పతాకస్థాయిలోఉండేది. ఇప్పుడు అక్కడ మార్పులు వచ్చాయి,వస్తున్నాయి.పొగడ్తలు, వ్యక్తిగతవిమర్శలన్నింటిని నియంత్రించేందుకు అక్కడ ముఖ్యమంత్రి స్టాలిన్ శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారు.అసలు పొగడ్తలకు తలవంచని మనిషి అంటూ ఉండడు. ఒకసారి పొగడ్తలకు అలవాటుపడితే వదిలిపెట్టడం సులువు కాదంటారు. పూర్వం రాజుల కాలంలో వారిసభల్లో కేవలం పొగడ్తల కోసమే కొందరు ఉండేవారు. పొగిడించుకోవడం కోసమే వారికి జీతభత్యాలతోపాటు భూములు, మాన్యాలిచ్చి రాజులు పోషించేవారు. పొగిడేవారికి ఎలాఉన్నా పొగడ్తలు ఎంత కమ్మగా, ఆనందంగా, తీయగా ఉంటాయో పొగిడించుకునే వారికే తెలుస్తుదంటారు.రాజులు,రాజ్యాలు పోయాయి. ప్రజాప్రభువులు వచ్చారు.ప్రజాప్రభువుల్లో పొగిడించుకునేందుకు పోటీపడేవారు ఎక్కువైపోతున్నారు. అలాంటిది మొన్న ఆ మధ్య తమిళనాడు శాసనసభలో తమ పార్టీ సభ్యులు పొగడ్తలతో ముంచెత్తుతుంటే ఆ రాష్ట్రముఖ్యమంత్రి స్టాలిన్ అడ్డుకొని ప్రజాధనంతో నిర్వహిస్తున్న శాసనసభలో ముఖ్యమంత్రిని పొగడడం ఏమాత్రం సమంజసంకాదంటూ, అలా ఎవరైనా ఇకనుంచి పొగిడితే వారిపై చర్యలు తీసుకుంటామని సభాముఖంగా ప్రకటించారు. అలాగే గతప్రభుత్వం ప్రవేశపెట్టిన 'అమ్మ క్యాంటిన్' లాంటి పథకాలు యధాతథంగా అప్పటి ముఖ్యమంత్రి జయలలిత పేరుతోనే కొనసాగించాలన్నారు. ప్రతి పక్షనేతల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకుంటున్నారు.ముఖ్యమంత్రి,మంత్రుల ఫొటోలు లేకుండా ప్రభుత్వ ముద్రకే పరిమితం చేశారు. ఇలాంటి చర్యలెన్నో తీసుకుంటూ రాజకీయ హుందాతనాన్నిపాటిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఆ పరిస్థితి కన్పించడం లేదు. పథకాలన్నింటికి తమ పార్టీ పేరో, లేక నేతల పేరో ఉండేలా ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ఒక ముఖ్యమంత్రి దాదాపు రెండు డజన్లకుపైగా పథకాలకు తన పేరేపెట్టుకున్నారు.కానీ ఆయన దిగిపోయిన తర్వాతఆయన పేరును దుర్భిణి పెట్టి వెతికినా రాష్ట్రంలో ఎక్కడా కన్పించకుండా పోయింది. ఇక కొందరైతే ఢిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకు పథకాలకు, ప్రాజెక్టులకు పోటీపడి వారి పేర్లనే పెట్టారు.అవకాశం లేకనో,ఆలోచన రాకనోఏమో కానీ కృష్ణా,గోదావరి లాంటి జీవన నదులపేర్లు మార్చి ఆ పెద్దల పేర్లుపెట్టి తమ స్వామిభక్తిని ప్రదర్శించుకోకపోవడం మన అదృష్టం.ఏదిఏమైనా అందరికి ఆదర్శంగా అనుకరణీయంగా ఉండాల్సిన నేతల్లో కొందరు నాయకులు ఇలా వ్యవహరించడం వల్ల తమ ప్రతిష్ఠనుతామే దిగజార్చుకొంటున్నారు. ●

# సుస్థిర అభివృద్ధితోనే వికసిత భారత్ సాధ్యం

ఐ.ప్రసాద రావు

నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాదాపు ప్రజలందరినీ పండుగల పేరుతో మతం మత్తులో ముంచి తేలిస్తున్నారు. సహజంగా మన దేశంలో ప్రజలకు దైవభక్తి ఎక్కువ. దీనిని ఆసరాగా చేసుకుని భారత రాజ్యాంగం ప్రకారం ప్రమాణం చేసిన పాలకులు, ఆ ప్రమాణాలను, రాజ్యాంగ లక్ష్యాలను పక్కన బెట్టి, సెక్యులర్ అనే భావన పాటించకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా అనేక మత క్రతువుల్లో పాల్గొంటూ, ప్రజలను కూడా వీటిలో భాగస్వామ్యం చేయడం జరుగుతుంది. దీంతో దేశంలో తాండవిస్తున్న నిరుద్యోగం,అధిక ధరలు,ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, మానవ అభివృద్ధి వంటి అంశాలు పక్కదోవ పట్టిస్తూ, ప్రజలను మభ్య పెడుతున్నారు. ప్రజలు కూడా ఇటువంటి అంశాలను సీరియస్‌గా ఆలోచించకుండా పండుగలు జరుపుకుంటూ కాలం వెలిబుచ్చుతున్నారు. ఈ మత మైకంలో వాస్తవ పరిస్థితిని అర్థం చేసుకోకపోవడం బాధాకరం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా, నేటికీ మన అక్షరాస్యత 74 శాతంగా ఉంది. ఇది కూడా కేవలం సంతకాలు చేసిన వారినికలుపుకుంటే. లేదంటే అరవై శాతం లోపే. దీనివల్ల ప్రజల్లో చైతన్యం, అవగాహన లేకపోవడం వల్ల అసలు సమస్యలు, దేశంలో తాండవిస్తున్న నిరుద్యోగం అధిక ధరలు ప్రైవేటీకరణ వంటి అంశాలు అర్థం చేసుకోలేకపోవడంతో పాలకులు చెప్పే మాటల గారడీలో పడిపోతున్నారు. అందుచేతనే వారి జీవితాలు అన్నిరకాలుగా అంతంత మాత్రంగానేఉన్నాయి. నేటికీ దాదాపు సగం జనాభా ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్ పథకం, సంక్షేమ పథకాలు, ఉచిత పథకాల మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని వివిధ రకాల పండుగలు మనదేశంలో ఉన్నాయి. పూర్వకాలంలో పండుగ కార్యక్రమాలు జరుపుకుని, వారి దైనందిన జీవితంలో మునిగిపోయే వారు. కానీ నేడు పండుగలను 'పెద్ద పెద్ద ఈవెంట్స్' లాగా ప్రభుత్వాలే జరపటం ఆశ్చర్యంవేస్తుంది. కొద్ది మొత్తంలో ప్రభుత్వాలు ఖర్చుచేసి, భారీఎత్తున ప్రజల నుంచి ఆదాయం సమకూర్చుకోవడం జరుగుతుంది. అనగా భక్తిని 'వ్యాపారం'గా మార్చి వేసారు. ప్రజల నుంచి కొన్ని కోట్ల రూపాయలు దండుకుంటున్నారు. దేవస్థానాలు, ట్రస్టులు, ప్రభుత్వాలు, వ్యాపార సంస్థలు భారీగా ఆర్థికంగా బలపడుతున్న పరిస్థితి. నేటి ప్రభుత్వాలు ప్రజలకు కావలసిన విద్య, వైద్యం, కనీస అవసరాలు తీర్చడం మానేసి, ప్రజలను మభ్యపెట్టే మత క్రతువుల్లో పాల్గనేటట్లు ప్రోత్సహిస్తున్నాయి. ఇవా ప్రభుత్వాలు చేసే పనులు అని ఆలోచన చేయాలి. అసలు ఈ ఆధునిక కాలంలో ప్రపంచ దేశాలతో పోలిస్తే వివిధ రంగాల్లో అనగా అక్షరాస్యత,ఆరోగ్యం, ఉద్యోగ, ఉపాధి విషయంలో, సంతోష సూచిలో, మానవ అభివృద్ధి సూచికల్లో మనం ఎక్కడ ఉన్నాం?అని ప్రశ్నించుకుని, ప్రభుత్వాలు పని చేయాలి.కొంతమంది చేతిలోనే దేశ సంపద కేంద్రీకృతమై, కొద్దిమంది బిలియనీర్ల సంపద పెరుగుదల చూసి దేశం త్వరలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ మారుతుంది అని మురిసి పోవడం చాలా హాస్యాస్పదంగా ఉంది. ఎందుచేతనంటే దాదాపు సగం జనాభా ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత, సంక్షేమ పథకాలతోనే జీవితాలు గడుపుతున్నారు. నిరక్షరాస్యత, నిరుద్యోగం నిరంతరం వెంటాడుతూనే ఉంది అనే వాస్తవాన్ని మరువరాదు. కావున ఇకనైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల వాస్తవ జీవన ప్రమాణాలు ఎలా పెంచాలి అనే అంశంపై దృష్టి సారించాలి. అంతర్జాతీయ స్థాయిలో వివిధరంగాల్లో మనదేశం గర్వించదగ్గ స్థాయిలో ఉండే విధంగా చూసుకోవాలి. ఫిన్లాండ్, స్వీడన్, నార్వే వంటి దేశాలను దృష్టిలో ఉంచుకుని మన దేశాన్ని నడిపించాలి. వలసలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి.అవినీతిని నిర్మూలించాలి. దక్షిణ కొరియా, జపాన్, చైనా, క్యూబా వంటి దేశాలు ఉత్పత్తి రంగంలో ఎలా అభివృద్ధి చెందుతున్నాయో చూసి, మన దేశంలో అమలు చేయాలి. నైపుణ్యాభివృద్ధికి పెద్ద పీట వేయాలి. శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలి. 'ఆత్మ నిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా' అనే కార్యక్రమాలు మొదలు పెట్టి దాదాపు దశాబ్దం కాలం గడిచినా ఏమేరకు ఆ లక్ష్యం చేరేమో ఈ ప్రభుత్వాలు పునఃసమీక్ష చేసారా? ఇటువంటి అంశాలపై దృష్టిసారించడంమాని వేసి, కేవలం మత క్రతువులకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తే ఎలా? ప్రపంచ దేశాలు అన్ని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో రాకెట్లు స్పీడ్‌తో ముందుకు సాగుతుంటే, మన విద్యాలయాల్లో తిరిగి వాస్తు, జ్యోతిష్యం, మతపరమైన అంశాలువంటివి ప్రవేశపెడుతుంటే, ఇక మన విద్యార్థులు అంతర్జాతీయ విద్యార్థిగా ఎలా మారతాడో ప్రభుత్వాలు చెప్పాలి? ఇకనైనా ప్రభుత్వాలు ప్రజలను మభ్య పెట్టే కార్యక్రమాలు విడనాడాలి. ప్రజల తలసరి ఆదాయం పెరగడానికి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి తగు చర్యలు తీసుకోవాలి. ●

# జీవవైవిధ్య పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలి

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

పాతరాతి యుగం నుంచి నేటి వరకు కూడా ప్రపంచ మానవాళి ఆహారం, ఔషధాలు, గృహ నిర్మాణం, ఇంధనం,వస్త్రాల కోసం వనాలపై లేదా అటవీ వృక్ష జంతు జాలాలపై ఆధారపడి ఉంటున్నాడు. ప్రకృతి సహజ అందాల విందులు ఆరబోస్తున్న అటవీ సంపద పర్యావరణ వ్యవస్థను కాపాడడం జరుగుతున్నప్పటికీ మానవ తప్పిదాలతో జంతువుల సంఖ్య తగ్గడం, జీవ వైవిధ్యానికి విఘాతం కలగడం జరుగుతున్నది. అన్నిరకాల వృక్ష జంతు జాతులతో మనిషి కలిసి స్నేహంగా జీవితాలను గడపని యెడల రాబోయే తరాలు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. జంతు సంక్షేమ సమతుల్యత దెబ్బతినకుండా వాటిని రక్షించుకుంటూ, జీవవైవిధ్యానికి పట్టం కట్టవలసిన సమయం ఆసన్నమైనది. భూమిపై సహజంగా జీవితాలను గడుపుతున్న అనేక రకాల జీవరాసులను పరిరక్షించుకోని యెడల పలు జాతులు అంతరించే ప్రమాదంతో పాటు మానవ ఉనికి కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని అందరం తెలుసుకోవాలి. మన పిల్లలకు అపార సంపదలను సంపాదించిపెట్టినప్పటికీ తాగడానికి చుక్క శుద్ధ నీరు, పోల్చడానికి పరిశుద్ధ గాలి లేనప్పుడు మనిషి వద్ద ఎన్నిఉన్నా నిరర్థకమే అవుతాయని తెలుసుకోవాలి. పర్యావరణ వ్యవస్థను కాపాడడం, జీవ వైవిధ్యాలను సంరక్షించడం, సహజ ప్రక్రియలను నియంత్రించడం, మానవ జాతికి కనీస అవసరాలు తీర్చడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరడానికి వన్యప్రాణులు అమూల్య సేవలను అందిస్తున్నాయి. మనిషి అడగక ముందే తనకు కావలసిన కనీస అవసరాలైన కూడు, గూడు, గుడ్డను ఇస్తున్న జంతువుల పరిరక్షణ అవసరాలను ప్రజల్లో ఏకరువు పెట్టడానికి, హెచ్చరికలు చేయడానికి సెయింట్ ఫ్రాన్సిస్ ఆఫ్ అస్సిసీ ఫీస్ట్ డే" రోజు ప్రతి ఏటా 04 అక్టోబర్ ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం లేదా వరల్డ్ ఆనిమల్ వెల్ఫేర్ డే' నిర్వహించడం జరుగుతున్నది. అడవుల్లో దాదాపు 60,000 వృక్ష జాతులు, 80శాతం ఉభయచర జాతులు,75శాతం పక్షిజాతులు ప్రపంచవ్యాప్త 1.6 మిలియన్ల ప్రజలకు నేరుగా నిత్యావసరాలను తీర్చుతున్నాయి. నేటి జీవజాతుల్లో దాదాపు ఒక్క మిలియన్ వరకు అంతరించే అంచన ఉన్నాయని



భయంకర వాస్తవమే నిజమైతే మానవ శాంతియుత జీవనం బుగ్గిపాలు కావడం తప్పనిసరి. భూమిని, భూగ్రహంపై సహజంగా జీవిస్తున్న జీవరాశులను కాపాడకపోవడం మన కనీస కర్తవ్యం అని తెలపడంతో పాటు జీవవైవిధ్య పరిరక్షణకు అవసర నిధులు కూడా సహకరించడం ప్రధాన అంశమని ఐరాస పేర్కొంటున్నది. ప్రపంచ సగం జిడిపీ ప్రకృతి సంపద మీదనే ఆధారపడి ఉంటున్నది. జీవవైవిధ్య పరిరక్షణకు, పునర్నిర్మాణానికి ప్రతి ఏటా 143 బిలియన్ల డాలర్ల నిధులను ప్రపంచ దేశాలు అందిస్తున్నాయని, ఈ సత్కార్య నిర్వహణకు 824 బిలియన్ డాలర్లు అవసరం అవుతాయని, కనీసం ఏడాదికి 500బిలియన్ డాలర్లు అయినా ప్రపంచ దేశాలు వెచ్చించాలని ఐరాస ప్రధాన కార్యదర్శి పేర్కొనడం విశేషం. ఇంటర్నేషనల్ ట్రేడ్ ఇన్ ఎండేంజర్డ్ స్పీసీస్ ఆఫ్ వైల్డ్ ఫానా అండ్ ఫ్లోరా అనే సంస్థ 50వ వర్షికోత్సవం సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో జంతు సంక్షేమ కార్యాలు పటిష్ట పథకాలతో నడవాలి. ప్రపంచ జంతు సంక్షేమ దినం 2025 ఇతివృత్తంగా జంతు సంరక్షణతో భూగృహ పరిరక్షణ (సేవ్ ఆనిమల్స్, సేవ్ ది ప్లానెట్) అనబడే అంశాన్ని తీసుకున్నారు. ప్రపంచ మానవాళి ఆయురారోగ్యాలకు జీవవైవిధ్యంతోపాటు పర్యావరణ వ్యవస్థల సమతుల్యత అవసరం అవుతాయని, వీటి సాధనకు అవసరమైన ఆర్థిక నిధులు అందించారని ప్రపంచదేశాలను, ముఖ్యంగా అభివృద్ధి చెందిన దేశాలను కోరడం జరుగుతున్నది. ప్రపంచ జంతు సంక్షేమ దినం వేదికగా ప్రజలకు అవగాహన కల్పించడం, వన్యప్రాణులను కాపాడే సంస్థలు లేదా వ్యక్తులను గుర్తించడం, ఆర్థిక నిధుల సేకరణ, ప్రభుత్వాల చొరవ, ప్రజల సహకారం, ఎన్జీవోల చొరవ లాంటివి నిర్వహిస్తేనే వన్యప్రాణుల పరిరక్షణ ఆవశ్యకతను వివరించేకార్యశాలలు, సెమినార్లు, ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ అవగాహనలు, నిధుల సేకరణ కార్యక్రమాలు, ప్రపంచ దేశాల సమన్వయ సహకారాలు, విజ్ఞాన వితరణలు లాంటివి నిర్వహించడం మంచిది. పర్యావరణ సమతుల్యతకు గొడుగు పట్టడం, జీవ వైవిధ్యానికి ఊపిరులూదడం, సహజ అందాలను ఆస్వాదిస్తూ కాపాడుకోవడం లాంటివి నిరంతరం కొనసాగాలి. జీవ వైవిధ్య పరిరక్షణతో ఆహార భద్రత, ఔషధాల లభ్యత, శుద్ధ జలాలు/పీల్చే గాలులు, వాతావరణ సానుకూల మార్పులు సమకూరుతాయి. ఈ విషయాలను నేటి మనిషి పెడచెవిన పెట్టివిధ్వంసానికి పాలుపడితే రేపటి తరం మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, మనం కూర్చున్నా కొమ్మను మనమే నరుక్కోవద్దని గుణపాఠం నేర్చుకోవడంతో పాటు జీవవైవిధ్య దీపం ఉండగానే భూగృహాన్ని చక్కదిద్దుకుందాం. ●



# వచ్చే బ్రహ్మోత్సవాలకు మాడవీధుల్లోని గ్యాలరీలకు పైకప్పు!

**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** దేశం నలుమూలల నుండి తిరుమలకు వస్తున్న భక్తులు ఇచ్చే విలువైన అభిప్రాయాలు, సూచనలతో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ తెలిపారు. భక్తులు సలహాలతో ఎప్పటికప్పుడు, ఎక్కడికక్కడ కొన్ని అమలుచేస్తున్నాం. భక్తుల అభిప్రాయాలతో టిటిడి తిరుమలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. దేవదేవుని ఆశీస్సులు, భక్తుల ఆశీర్వాదాలతో టిటిడి ఇఒగా రెండవసారి రావడం తనపై సిఎం చంద్రబాబు మరింత బాధ్యతలు గుర్తుచేశారన్నారు. శుక్రవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో 'డయల్ యువర్ ఇఒ'కార్యక్రమం జరిగింది. అనంతరం ఇఒ సింఘాల్ మీడియాప్రతినిధులతో మాట్లాడారు. ఈ వారం 23మంది భక్తులు తమతమ అమూల్యమైన సూచనలు, సలహాలు చేశారన్నారు. ఇందులో ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీలకు పైకప్పు(షెల్టర్)ఏర్పాటుచేస్తే వర్షం వచ్చినా భక్తులకు ఇబ్బంది ఉండదని సూచించారన్నారు.దీనిపై ఆగమపండితులతో, బోర్డుతో చర్చించి అవకాశం ఉన్నవరకు వచ్చే బ్రహ్మోత్సవాలకు ఈ పనులు చేపడతామన్నారు. అంగప్రదక్షిణటోకెన్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయడంలో లక్కీడిప్‌లో కేటాయించడం మంచిదికాదని, దీన్ని మార్పుచేయాలని భక్తులు కోరారన్నారు. ఈ విషయంపై బోర్డు సమావేశంలో చర్చించి తగిన విధంగా నిర్ణయం తీసుకుంటామన్నారు. బ్రహ్మోత్స వాల్లో భక్తులకు అందించిన సేవలు, సౌకర్యాలపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నా యన్నారు. ఆన్‌లైన్ లక్కీ డిప్ ల్లో బుకింగ్స్ లో అవకతవకలు జరిగా యంటూ భక్తుల నుండి ఫిర్యాదులు వచ్చాయని, దీనిపై విచారణ చేయాల్సిన అవసరం ఉంద న్నారు. భక్తుల సూచనలు, సలహాలను టిటిడి బోర్డు దృష్టికి తీసుకెళ్లి సానుకూలమైన నిర్ణయాలు తీసుకుంటా మన్నా రు. భక్తుల సహకారంతో బ్రహ్మోత్స వాలు విజయవంతంగా నిర్వహించా మన్నారు. హైదరాబాద్‌నుండి శంకరయ్య గౌడ్ మాట్లాడుతూ నవంబర్ 14నుండి 16వతేదీ వరకు పరకామణిసేవ బుక్‌చేసుకున్నామని, 14వతేదీ రిపోర్టుచేయాలని ఉందన్నారు. దీనిపై ఇఒ సింఘాల్ సమాధానంగా సాఫ్ట్‌వేర్‌లో మార్పులుచేశామని, 13వతేదీన రిపోర్టుచేయాలని తెలిపారు. తిరువూర్‌నుండి నాగేశ్వరరావు మాట్లాడుతూ వెండివాకిలినుండి బంగారువాకిలి వరకు భక్తుల మధ్య తోపులాట ఎక్కువగా ఉందని, అక్కడ విధుల్లో ఉండే సెక్యూరిటీ సిబ్బంది, శ్రీవారిసేవకులు, టిటిడి సిబ్బంది భక్తులపట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ ప్రశ్నకు సమాధానంగా ఇఒ ఆ ప్రాంతంలో భక్తుల పట్ల వ్యవహరించాల్సిన విధానంపై శిక్షణనిస్తున్నామన్నారు. స్వామివారి దర్శనానికి 20గంటలపైగా పడుతోంది,కావున భక్తులు నిమిషంపాటు స్వామివారిని చూడాలనుకుంటున్నారు. క్యూలైన్లు సాఫీగా ఉండేలా చర్యలు చేపడతామన్నారు. హైదరాబాద్‌నుండి సుబ్బలక్ష్మి,అరుంధతి మాట్లాడుతూ వయోవృద్ధులు, దివ్యాంగులకు ఇదివరకు తిరుమలలోనే ప్రతిరోజూ కేటాయించే విధంగా దర్శన టోకెన్ల విధానం మార్చాలని, ఆన్‌లైన్‌లో మూడునెలల ముందుగాకుండా 15రోజుల ముందు విడుదల చేయాలని కోరారు. ఇందుకు ఇఒ సింఘాల్ స్పందిస్తూ వీలైనంతవరకు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ మీడియా సమావేశంలో టిటిడి సివిఎస్ఒ మురళీకృష్ణ, సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఓ నీలిమ, డిప్యూటీ ఇఒలు భాస్కర్, రాజేంద్రకుమార్, సోమన్నారాయణ, డిఎఫ్ఒ ఫణికుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

- అంగప్రదక్షిణటోకెన్లు విడుదలపై బోర్డులో చర్చించి నిర్ణయం
- ఆన్‌లైన్‌లో బల్క్‌బుకింగ్స్ అక్రమాలపై విచారణ
-'డయల్ యువర్ ఇఒ'లో ఏకే సింఘాల్



# భారత దేశమే అతిపెద్ద మార్కెట్.. యాచించే స్థాయి పోయింది..శాసించే స్థాయికి రావాలి

## - సిఎం చంద్రబాబునాయుడు

**విజయవాడ,అక్టోబరు3,ప్రభాతవార్తప్రతినిధి:** మన దేశం ప్రపంచాన్ని యాచించే స్థాయిని దాటిపోయిందని...ఇకపై శాసించే స్థాయికి భారత్ చేరుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎస్ఎస్ కన్వెన్షన్ సెంటర్ లో విజయదశమి సందర్భంగా ఏర్పాటు చేసిన ఖాదీ సంత కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆత్మ నిర్భర్ అభియాన్ లో భాగంగా ఏర్పాటు చేసిన స్వదేశీ ఖాదీ సంత కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ముందుగా వేదిక వద్ద ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మా గాంధీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులు అర్పించారు. స్వదేశీ ఉద్యమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఖాదీ సంత ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సీఎం పరిశీలించారు. దేశీయంగా చేతివృత్తుల కళాకారులు ఉత్పత్తి చేసిన వివిధ ఉత్పత్తులను, ఆర్గానిక్ ఉత్పత్తులను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఖాదీ ఉద్యమంలో...స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకున్న వారి ఫొటో ఎగ్జిబిషన్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు తిలకించారు. అలాగే ఆర్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్ ను సీఎం సందర్శించారు. ఖాదీసంత ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రాట్నంపై చంద్రబాబు నూలు వడికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.."దసరా రోజు సంకల్పించిన ప్రతీ పని విజయవంతం అవుతుంది. స్వదేశీ పేరిట ఏర్పాటు చేసిన ఈ ఖాదీ సంత కార్యక్రమం కూడా విజయం సాధిస్తుంది. ఖాదీసంత, స్వదేశీ భారతీయ ఉత్పత్తులకు గ్లోబల్ సంతగా తయారవుతుందని ఆశిస్తున్నాను. ఆ దిశగానే భారత్ ముందడుగులు వేస్తోంది. ఇప్పటి వరకూ విదేశీ వస్తువులు, విదేశీ టెక్నాలజీనే వాడుతూ వచ్చాం. ఇప్పుడు ప్రధాని మోదీ టెక్నాలజీ రంగంలోనూ స్వదేశీకి పిలుపునిచ్చారు. అందుకే బీఎస్ఎన్ఎల్ ఇటీవలే స్వదేశీ 4 స్టాక్ ను దేశ ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. కోవిడ్ సమయంలో భారత్ ఉత్పత్తి చేసిన వ్యాక్సిన్లే వివిధ దేశాల ప్రజల ప్రాణాలు కాపాడాయి."అని సీఎం అన్నారు. గతంలో ఏమీ చేయలేని నిస్సహాయ స్థితి నుంచి భారత్ ఇప్పుడు పటిష్టమైన స్థానానికి ఎదిగింది. 2038కి ఆర్థికంగా రెండో స్థానానికి భారత్ చేరుతుంది.

2047 నాటికి అగ్రస్థానంలోకి వస్తాం. ఇదే భారత మాతకు నిజమైన నివాళి అవుతుంది. గతంలో శాటిలైట్ లను ఇతర దేశాల నుంచి ప్రయోగించే పరిస్థితి నుంచి ప్రైవేటు వ్యక్తులు కూడా ఉపగ్రహాలను తయారు చేసి లాంచ్ చేసే పరిస్థితికి వచ్చేశాం. ప్రధాని మోదీ భారత దేశ మూలాలను ఎప్పుడూ గుర్తు తెస్తూనే ఉంటారు. ఆ మూలాలను వదిలిపెట్టకుండా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. స్వాతంత్ర్యానికి పూర్వం 60 శాతం మేర వివిధ ఉత్పత్తుల ఎగుమతులు భారత్ నుంచి జరిగేవి. బ్రిటిషర్లు వచ్చాక పరిస్థితులు మారి విదేశీ వస్తువులు మనం వాడే స్థితికి చేరుకున్నాం. ఈ పరిస్థితి మారాలి. బీ ఇండియన్ బై ఇండియన్ అన్న నినాదం దేశమంతా రావాలి. దేశంలో ఉండే జనాభా మనకు అతిపెద్ద ఆస్తి, సంపద, అతిపెద్ద మార్కెట్.



# అమరావతిలో పర్యటించిన మలేసియా బృందంతో మంత్రి నారాయణ

**విజయవాడ,అక్టోబరు 3,ప్రభాతవార్తప్రతినిధి:** మలేషియా ప్రజాప్రతినిధుల బృందం రాజధాని అమరావతిలో శుక్రవారం పర్యటించింది. రాజధానిలోని నిర్మాణాల గురించి వారికి మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు, అదనపు కమిషనర్ భార్గవ్ తేజ వివరించారు. సీడ్ యాక్సెస్ రహదారి పక్కనే నిర్మిస్తున్న సీఆర్డీఏ నూతన కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. ఈ సముదాయాల వివరాలను మలేషియా బృందానికి అధికారులు తెలిపారు. రెండున్నరేళ్లలో రాజధాని నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. సిఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రపంచలో టాప్ 5 రాజధానుల్లో అమరావతిని ఒకటిగా రూపుదిద్దుతామని స్పష్టం చేశారు. అమరావతిలో పెట్టుబడులు పెట్టడానికి మలేషియాకు చెందిన పలు ప్రైవేటు సంస్థలు ఆసక్తి కనబరిచినట్లు మంత్రి తెలిపారు. రాబోయే 5 ఏళ్లలో రూ.6 వేల కోట్ల నుంచి రూ.10 వేల కోట్ల వరకు పెట్టుబడులు పెట్టేలా పలు ప్రాజెక్టులను మంత్రి నారాయణకు మలేషియా ప్రతినిధులు వివరించారు



# ప్రముఖ నవలా రచయిత లల్లాదేవి కన్నుమూత

లల్లాదేవి

**విజయవాడ, అక్టోబరు 3, ప్రభాతవార్త ప్రతినిధి:** లల్లాదేవిగా తెలుగు పాఠకులకు సుపరిచితులైన నప్రముఖ నవలా రచయిత పరుచూరి నారాయణ చార్యులు(82) శుక్రవారం వేకువజామున కన్ను మూశారు. ఆయన 150పైగా నవలలు రాశారు. 150కిపైగా నవలలు, కొన్ని నాటకాలు.. చారిత్రక ప్రాధాన్యత కలిగిన రచనలు.. ఆమ్రపాలి, మహామంత్రి తిమ్మరుసు, వైద్య విజ్ఞానం పంచే రచనలు ఎయిడ్స్, వాత్సాయన కామసూత్రాలు వగైరా.. ఇలా బహుముఖీనమైన ప్రతిభతో రచనా వ్యాసాంగం ద్వారా తెలుగు సాహి త్యాన్ని పరిపుష్టం చేశారు. లల్లాదేవి శ్వేతనాగు గత శతాబ్దంలో అంటే 1980-90వ దశకంలో ఒక సంచలనం. వేలకొలది కాపీలు అమ్ముడు పోవడమేకాక కీర్తిప్రఖ్యాతలు తెచ్చిన నవల. ఆ నవలను సినిమా కూడా తీశారు. 1982లో యార్లగడ్డ రాజ్యలక్ష్మీవెంకన్నచౌదరి కళాపీఠం అవార్డు, యల్లాప్రగడ సుబ్బారావు మెమోరియల్ పురస్కారం, డా. పఠాభి కళాపీఠం విజయవాడవారిచే ఉత్తమ నవలారచయితగా ఎంపికై 'గోల్డ్ మెడల్', ప్రశంసా పత్రం, లైఫ్‌టైమ్ ఎచీవ్‌మెంట్‌అవార్డు, గుంటూరు జిల్లా ఉగాది పురస్కా రాలు మూడుసార్లు, 1985 ప్రపంచ తెలుగు మహాసభల సావనీర్‌కు ఎం పికై, కథ ప్రచురితమైంది. 14 నవలలు కన్నడంలోకి అనువాదమై, వివిధ కన్నడ పత్రికల్లో ధారావాహికంగాను, నవలలుగాను వెలువడ్డాయి. ఆయన తిరుచరణాలు చారిత్రక నవల 'శ్రీచరణ్'గా హిందీలోకి అనువాదమై వెలువడింది. ఇక తిరుమల తిరుపతి దేవస్థానంలో, ధర్మప్రచార పరిషత్ (గుంటూరు) పురాణ పండిట్‌గాను, ఎండోమెంట్స్ డిపార్ట్‌మెంట్‌లోను, ఎపి ఆస్థాన పౌరాణిక ప్రవచకారునిగాను, స్వగ్రామంలో వైష్ణవ అర్చకస్వామి గాను, కొన్ని ఛానల్స్‌లో ఆస్ట్రాలజీ ప్రొగ్రామర్‌గా పనిచేసారు. రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ లల్లాదేవి మృతి పట్ల విచారం వ్యక్తం చేసారు.

# సమష్టిగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు విజయవంతం

## - 32లక్షల లడ్డూలు విక్రయం - టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను సమష్టిగా అందరి సహకారంతో విజయవంతంగా నిర్వహించామని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు వెల్లడించారు. తొమ్మిదిరోజులు సామాన్యభక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు, అన్ని శాఖలు సమన్వయంతో సమష్టిగా సేవ లందించాయని తెలిపారు. టిటిడి పాలకమండలి,అనుభవజ్ఞులైన అధికారులతో కలసి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించడంపై మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ ఏడాది తిరుమలేశుని సాలకట్ల బ్రహ్మోత్సవాలను దిగ్విజయం చేసిన టిటిడి అర్చకులు, సీనియర్ అదికారులు, ఉద్యోగులు, జిల్లా అధికారులు, పోలీస్ యంత్రాంగం, శ్రీవారి సేవకులు, భక్తులకు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచం నలుమూలల నుండి విచ్చేసిన లక్షలాదిమంది భక్తులకు 16రకాల వాహనసేవలతోబాటు మూలవిరాట్టు దర్శనం కల్పించామన్నారు. తొమ్మిదిరోజులు 7.30లక్షలమంది భక్తులు మూలవిరాట్టును దర్శనం చేసుకున్నారన్నారు. కానుకల ద్వారా హుండీ ఆదాయం 30.51కోట్ల రూపాయలు చేకూరిందన్నారు. ప్రతిరోజూ తాను, టిటిడి ఈఓ,జిల్లా ఎస్పీ అధికారులతో కలసి గ్యాలరీలను పరిశీలించడం, గ్యాలరీల్లో భక్తులతో మాట్లాడామన్నారు. టిటిడి కల్పించిన సౌకర్యాలు,ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారన్నారు.

# బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి రూ.30లక్షలు విరాళం




**తిరుమల,అక్టోబర్ 3ప్రభాత వార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న అనేక పథకాలు, ట్రస్టులకు దాతలు విరివిగా విరాళాలందిస్తున్నారు. ఖమ్మంకు చెందిన గుర్రం వెంకటేశ్వర్లు టెక్స్‌టైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ డైరెక్టర్ అంకిత్ టిటిడి బాలాజీ ఆరోగ్యవరప్రసాదినికి 30లక్షలు రూపాయలు డిడి విరాళంగా టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడుకు అందజేశారు. ఈ సందర్భంగా టిటిడి బోర్డుసభ్యుడు శాంతారామ్ ఉన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## : స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**చోడవరం, అనకాపల్లి జిల్లా:** రైతుల సంక్షేమమే లక్ష్యంగా తమ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, సహకార సంఘాలను బలోపేతం చేసి రైతన్నలకు అండగా నిలుస్తామని గౌరవ ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి శ్రీ అయ్యన్నపాత్రుడు గారు అన్నారు. శుక్రవారం అనకాపల్లి జిల్లా చోడవరంలో నిర్వహించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) అధ్యక్షుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, సహకార రంగం ద్వారానే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమవుతుందని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు, వారికి అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించే బాధ్యత పీఏసీఎస్‌లపై ఉందని గుర్తుచేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, వారి అభ్యున్నతే తమ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రతి రైతుకు చేరేలా చూడటంలో పీఏసీఎస్ అధ్యక్షులు కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. చిరు వ్యాపారులకు రుణాలు ఇచ్చి వారిని ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

# అరకు కాఫీకి ఛేంజ్ మేకర్ అవార్డుపై సిఎం చంద్రబాబు అభినందనలు..



అరకు కాఫీకి ఛేంజ్ మేకర్ అవార్డును అందుకున్న మంత్రి సంధ్యారాణిని అభినందిస్తున్న సీఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబర్ 3, ప్రభాత వార్తప్రతినిధి:** అరకు కాఫీ ద్వారా జాతీయ స్థాయిలో బిజినెస్ లైన్ ఛేంజ్ మేకర్ అవార్డు దక్కించు కున్న గిరిజన సహకార సంస్థను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అభినందించారు. అరకు వ్యాలీకి కాఫీకి ఫైనాన్షియల్ ట్రాన్స్‌ఫర్మేషన్ విభాగంలో అవార్డు దక్కడంపై గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, జీసీసీ ఎండీ కల్పన కుమారిని ముఖ్యమంత్రి ప్రశంసించారు. శనివారం సీఎం చంద్రబాబును మంత్రి సంధ్యారాణి, ఎండీ కల్పన కుమారి సచివాలయంలో కలిశారు. ఈ సందర్భంగా బిజినెస్ లైన్ నుంచి స్వీకరించిన అవార్డును, ప్రశంసా పత్రాన్ని సీఎం పరిశీలించారు. జీఐ ట్యాగ్ పొందిన తర్వాత అరకు కాఫీ అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ బ్రాండ్ గా మారిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

ఏజెన్సీ ప్రాంతంలో సేంద్రీయ విధానంలో సాగు అవుతున్న అరకు కాఫీ స్వచ్ఛత, సువాసనలతో పాటు... ప్రత్యేక రుచిని కలిగి ఉందన్నారు. ఈ విశిష్టత కారణంగా అరకకు మంచి బ్రాండ్ అనే పేరు వచ్చిందని సీఎం చెప్పారు. కాఫీ సాగు ద్వారా అరకులోని గిరిజనుల జీవన శైలిలో మార్పు వచ్చిందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

# జిఎస్టీ వసూళ్లలో ఎపి దేశంలో రెండో స్థానం

## రాష్ట్ర పన్నుల ప్రధాన కమిషనర్ బాబు

**విజయవాడ,అక్టోబరు 3,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీలో గతంలో ఎన్నడూ లేని విధంగా సెప్టెంబర్ నెలలో జీఎస్టీ వసూళ్లలో అత్యధికంగా 7.45 శాతం నమోదు చేయడం జరిగిందని రాష్ట్ర పన్నుల ప్రధాన కమిషనర్ బాబు. ఏ శుక్రవారంఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 2025 లో విడుదల చేసిన జీఎస్టీ 2.0 ద్వారా పలు లావాదేవీలపై పన్నుల శాతం తగ్గడం వల్ల వ్యాపార లావాదేవీలు మందగించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 2025 లో జీఎస్టీ వసూళ్ల లో గరిష్టంగా రూ. 2,789 కోట్ల నికర జీఎస్టీ వసూళ్లతో నమోదయ్యిందన్నారు. 3,653 కోట్ల స్థూల జీఎస్టీ వసూళ్లతో రెండవ అత్యధిక రికార్డుగా నమోదుకాగా సెప్టెంబర్ 2023 తో పోల్చితే, సెప్టెంబర్ 2025లో నికర జీఎస్టీ వృద్ధి 12.67 పెరిగిందన్నారు. సెప్టెంబర్ 2024 తో పోల్చితే, నికర జీఎస్టీ సేకరణలు 7.45 పెరగగా, స్థూల సేకరణలు అదే కాలక్రమంలో 4.19 కు పెరిగిందన్నారు. సెప్టెంబర్ 2025 లో రాష్ట్ర జీఎస్టీ (వసూళ్లు రూ. 1,185 కోట్లకు చేరాయని, ఇది సెప్టెంబర్ 2024 తో పోల్చితే 8.28 వృద్ధి సాధించాయన్నారు. సెప్టెంబర్ 2023 తో పోల్చితే 5.50 వృద్ధి నమోదు కావడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 2025 లో ఐజీఎస్టీ సెటిల్‌మెంట్ ద్వారా రాష్ట్రానికి రూ. 1,605 కోట్లు లభించగా, సెప్టెంబర్ 2024 తో పోలిస్తే 6.84 ఎక్కువని, సెప్టెంబర్ 2023 తో పోల్చితే 18.62 వృద్ధి నమోదయ్యిందని, దీనికి ప్రధానంగా సమర్థవంత పర్యవేక్షణ వ్యవస్థలు, నిర్ణీత కాలంలో జరిగిన సమన్వయం, మెరుగైన సెటిల్‌మెంట్ విధానాలని చెప్పారు.సెప్టెంబర్ 2024 తో పోల్చితే నికర జీఎస్టీ వసూళ్ల గణనీయంగా పెరగడం, పన్ను చెల్లింపుల్లో మెరుగైన క్రమశిక్షణ, సమర్థవంతమైన ఐజీఎస్టీ సెటిల్‌మెంట్లు, అలాగే పన్ను పరిధి క్రమంగా పెరగడం వల్ల సాధ్యమైందని అన్నారు. ప్రభుత్వం అమలు కట్టుదిట్టం చేయడం, పన్ను చెల్లింపుదారుల సేవలను మెరుగుపరచడం, డేటా విశ్లేషణ వినియోగించడం స్వచ్ఛంద అనుసరణలను పెంచి ఆదాయాన్ని బలోపేతం చేశాయని పేర్కొన్నారు. వినియోగం పెరగడం సమర్థవంతమైన పన్ను విధానం, కఠినమైన అమలు ఈ వృద్ధికి దోహదపడ్డాయన్నారు.

# తిరుమల సమాచారం

# భక్తుల పుణ్యస్నానాలతో ముగిసిన చక్రస్నానమహోత్సవం



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాత వార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో తొమ్మిదిరోజులు జరిగిన శ్రీవారి సాలకట్లవార్షిక బ్రహ్మోత్సవాలుచివరిరోజు గురువారం ఉదయం చక్రధారుడి చక్రస్నాన మహోత్సవంతో వైభవంగా ముగిశాయి. విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానాలా చరించారు. ఉదయం 6గంటల నుండి 9గంటల వరకు శ్రీభూవరాహస్వామి ఆలయం ముఖమండపంలో శ్రీదేవిభూదేవి సమేత శ్రీమలయప్ప స్వామివారికి శ్రీసుదర్శన చక్రత్తాళ్వారుకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో ముందుగా విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ,ముఖప్రక్షాళన, దూపదీపనైవేద్యం,రాజోపచారం నిర్వహించారు. అర్ఘ్యపాదనివేదనలో భాగంగా పాలు,తేనె, కొబ్బరినీళ్ళు ,పసుపు,గంధంతో స్నపనం నిర్వహించారు. అభిషేకానంతరం వివిధ పాశురాలను పెద్దజియ్యర్‌స్వామి, చిన్నజియ్యర్‌స్వామి పఠించారు. చక్రస్నానంలో శ్రీవారి సుదర్శనచక్రంకు పుష్కరిణిలో స్నానం నిర్వహించే ముందు శ్రీభూసమేత మలయప్పస్వామివారికి స్నపనతిరుమంజనం నిర్వహించారు.చక్రస్నానసమయంలో అర్చకులు కర్పూరహారతులిచ్చారు. అదే సమయంలో భక్తులు పుష్కరిణిలో గోవిందనామాలతో పుణ్యస్నానాలాచరించారు. తొలినుండి పక్కాప్రణాళికలతో పోలీసుయంత్రాంగం తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఓ మురళీకృష్ణ, తిరుమల డిఎస్పీ విజయశేఖర్, విజిలెన్స్ విఎస్ఓలు తదితర అధికారులు,సిబ్బంది పక్కాప్రణాళికతో భక్తులను క్రమబద్ధీకరించారు. చక్రస్నానమహోత్సవంలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు దంపతులు, టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్ దంపతులు, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ,సివిఎస్ఒ మురళీకృష్ణ, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, బోర్డు సభ్యులు భానుప్రకాశ్‌రెడ్డి, నరేశ్, శాంతారాం, పనబాకలక్ష్మి,సిపిఆర్ఓ డాక్టర్ తలారి రవి, అర్చకులు,వేదపండితులు పాల్గొన్నారు.

# శ్రీవారి సేవలో న్యాయమూర్తులు



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం నైవేద్యవిరామ సమయంలో పలువురు న్యాయమూర్తులు కుటుంబంతో కలసి దర్శనం చేసుకున్నారు. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్లా కార్తీక్, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమిత్‌శర్మ, రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూశ్వన్‌గోయల్ కుటుంబసభ్యులతో కలసి వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. రంగనాయకులు మండపంలో వేదాశీర్వచనం చేశారు. తీర్థప్రసాదాలు అందజేశారు.

# అనంతాళ్వారు తోటకు మలయప్ప

## - కన్నులపండువగా 'భాగ్ సవారి' ఉత్సవం



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో నిర్వహించే ఉత్సవాలలో ఒకటైన భాగ్‌సవారి ఉత్సవం శుక్రవారం సాయంత్రం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు పూర్తయిన మరుసటిరోజు భాగ్‌సవారి ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీ. సాయంత్రం ఆలయంలో నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి మాఢవీధుల్లో అప్రదక్షిణంగా అనంతాళ్వారు తోటకు చేరి ప్రత్యేక పూజలందుకొని తిరిగి ఆలయంలోనికి ప్రవేశించడంతో ముగిసింది. ఈ కార్యక్రమంలో పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ,ఆలయ పేష్కార్ రామకృష్ణ, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, పోటుపేష్కార్ శ్రీనివాసులు,అర్చకులు పాల్గొన్నారు.

# భగవంతుని కృప అందరిపై ఉండాలని వేడుకున్నా - బిజెపి ఎంపి పురందేశ్వరి



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించిన టిటిడి బోర్డు, అధికారులు, సహకరించిన భక్తులకు అభినందనలు తెలిపారు బిజెపి ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి. తిరుమలకు వచ్చి భగవంతుడ్ని దర్శనం చేసుకోవడమేగాక క్రమశిక్షణతో మెలగి, ఆ దేవుని వాహనసేవలను వీక్షించడంలో భక్తులు కూడా ఎంతో సంయమనం పాటించడం శుభపరిణామమన్నారు. దేవుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని వేడుకున్నానని, తప్పుచేసిన వారిని భగవంతుడు శిక్షిస్తాడని ఆమె అన్నారు. శుక్రవారం ఉదయం ఎంపి పురేందేశ్వరి కుటుంబంతో కలసి ఆలయం వద్దకు వచ్చారు. ఆలయ అధికారులు, బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అదికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అందరికీ భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

# బాంబు బెదిరింపుల ఈమెయిల్స్‌తో పుణ్యక్షేత్రాల్లో హైఅలర్ట్ !

## - తిరుపతి, తిరుమల, తిరుచానూరు, శ్రీకాళహస్తిలలో రంగంలోకి బాంబ్‌స్క్వాడ్



**తిరుమల,అక్టోబర్ 3ప్రభాతవార్తప్రతినిధి:** తమిళనాడు చెన్నై నగరంతోబాటు ఆంధ్రప్రదేశ్‌లోని పుణ్యక్షేత్రాలు తిరుమల, తిరుపతి, శ్రీకాళహస్తిల్లో బాంబుబెదిరింపు ఈ మెయిల్స్‌తో పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఈ మెయిల్‌ద్వారా గుర్తుతెలియని వ్యక్తులు తిరుపతి నగరానికి బాంబు బెదిరింపు రావడంతో శుక్రవారం ఉదయం తీవ్ర కలకలం సృష్టించింది.నగరాన్ని బాంబులతో పేల్చేస్తామంటూ హెచ్చరికలతో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, అదనపు ఎస్పీలు రవిమనోహరచారి, వెంకట్రావు, డిఎస్పీలు, బాంబునిర్వీర్యం తనిఖీ సిబ్బంది వెంటనే తిరుపతినగరంలోకి రంగంలోకి దిగారు. తిరుపతితోబాటు తిరుమల, తిరుచానూరు, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాల్లో హైఅలర్ట్ ప్రకటించి బాంబుస్క్వాడ్ బృందాలతో విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారు. ఆర్టీసిబస్టాండు, రైల్వేస్టేషన్, అలిపిరి, విష్ణునివాసం, శ్రీనివాసంతోబాటు కపిలతీర్థం ఆలయం, కోర్టు ప్రాంగణం, తిరుపతికి వచ్చే అన్ని ప్రధాన కూడళ్ళలో, ముఖద్వారాల వద్ద నిరంతరాయంగా తనిఖీలు చేస్తున్నారు.

అయినా పోలీసులు అన్ని రకాల ముందు జాగ్రత్తచర్యలు తీసుకుంటున్నా ఈ బాంబు బెదిరింపులతో మరింతగా అప్రమత్తమయ్యారు. ఇప్పటికే పలు రాష్ట్రాలకు బాంబు బెదిరింపు కాల్స్‌రావడంతో ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, అనుమానిత వ్యక్తులు, వస్తువులు పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. ప్రజలు ఎలాంటి భయభ్రాంతులకు గురికావద్దని, అనవసరమైన అపోహాలకు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఐఎస్ఐ మాజీ ఎల్టీటిఇ మిలిటెంట్ల కుట్ర అంటూ ఈ మెయిల్స్ రావడంతో తిరుపతిలో అలర్ట్‌అయిన పోలీసులు వెంటనే తనిఖీలు చేపట్టారు. ఇప్పటికే తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సమయంలో పోలీసు యంత్రాంగం భారీ భద్రత,అనూహ్యారీతిలో తనిఖీలు చేపట్టిన విషయం విదితమే.



## పెనుగొండ శ్రీ వాసవి శాంతి ధామ్ క్షేత్రంలో భక్తుల సందడి

**పెనుగొండ, అక్టోబర్ 03 ప్రభాతవార్త :** ఆధ్యాత్మికతకు ఆలయంగా వెలుగొందుతున్న శ్రీ వాసవి శాంతి ధామ్ క్షేత్రంలో, నేడు వేలాది మంది భక్తులు శ్రీ విజయ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవి దర్శన భాగ్యాన్ని పొందారు. ధర్మం, శాంతి, అహింసకు ప్రతీకగా నిలిచిన వాసవి మాత ఆశీస్సులు పొందేందుకు భక్తులు తెల్లవారుజామున నుంచే క్షేత్రానికి తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, హెూమాలు, అభిషేకాలు నిర్వహించబడినాయి. వేద పండితుల మంత్రోచ్చారణలతో పరిసరాలు పవిత్రతతో నిండిపోయాయి. భక్తుల కోసం అన్నప్రసాద వితరణ, సంగీత కార్యక్రమాలు కూడా నిర్వహించబడ్డాయి.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త



# వశిష్టా నది ఉధృతం

## నీట మునిగిన పల్లపు చేలు




పొంగిన సరిపల్లి డ్రైన్

**ప్రభాతవార్త నరసాపురం :** గోదావరి వరద తీవ్రం కావడంతో పోలవరం వద్ద వదిలిన లక్షలాది క్యూసెక్కుల నీరు ప్రభావం వల్ల దిగువ గోదావరి పాయలు వరద ఉధృతి కొనసాగుతున్నాయి. సిద్ధాంతం నుండి బియ్యపు తిప్ప వరకు గల వశిష్టా నది ఉగ్రరూపం దాల్చింది. గత రెండు వరదలు సాధారణంగా ఉన్న ఈసారి వరద గోదావరి పరివాహ ప్రజలను భయపెట్టింది. మురుగు కాలువలో పక్కన గల పల్లపు చేలు చెరువులు ముంపు బారిన పడ్డాయి. మాధవాయపాలెం సరిపల్లి కాజా నక్కల దర్భ రేవు మొగల్తూరు తదితర మురుగు కాలువలు బాగా పొంగాయి. కొన్నిచోట్ల వరద నీరు రోడ్లపై ప్రవహిస్తోంది. పొన్నపల్లి ముప్కే పాలెం ప్రాంతాల్లోకి వరద నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. నరసాపురం పట్టణానికి ఆనుకుని ఉన్న రెండు స్మశానాలు కూడా వరద ముంపున పడ్డాయి. వశిష్టా నది కొండాలమ్మ గుడి రేవు వలందర రేవు ప్రాంతాల్లో వరద నీరు బాగా పైకి చేరింది. గతంలో ఇంతకన్నా ఎక్కువ వరదనే ఈ ప్రాంతాలు తట్టుకోవడంతో ఎలాంటి నష్టం లేదు. పల్లపు ప్రాంతాల్లోని సార్వా పంట మాత్రం పూర్తిగా దెబ్బతింది. భారీ వర్షాలు లేకపోవడంతోమెరక ప్రాంత చేలు మాత్రం సురక్షితంగానే ఉన్నాయి. ఈ ఏడాది ఈ ప్రాంతంలో వర్షం పెద్దగా లేకపోవడం వరదలు వచ్చినా నష్టం ఎక్కువ కనబడలేదు. అక్టోబర్ నెల రావడంతో ఇక వరదల సమస్య ఉండదని జనం ఆశిస్తున్నారు.



వలందరరేవులో గోదావరి మాత విగ్రహం వద్ద వరద ఉధృతి



కర్మల షెడ్డు మునిగింది



కొండాలమ్మ గుడి వద్ద స్నానాల రేవు

## వైభవంగా మహాసమాధి కార్యక్రమం.

**ఆగిరిపల్లి అక్టోబర్ 3 ప్రభాతవార్త. :** స్థానిక సింగన్న గూడెం బస్టాప్ వద్ద గల శ్రీ సర్వకార్య సిద్ధి షిరిడి సాయిబాబా మందిరంలో శుక్రవారం 107వ పుణ్య తిధి మహాసమాధి కార్యక్రమంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం బాబా వారికి విశేష విభూది అభిషేకం, మీ సర్వ కార్యసిద్ధి షిరిడి సాయిబాబా సమాజం వారిచే సర్వనామ సంకీర్తన మహాసమాధికి పుష్పాంజలి సమర్పణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ఆలయ అర్చకులు దేవులపల్లి నరసింహమూర్తి నిర్వహించగా ఆలయ కమిటీ సభ్యులు , కంభంపాటి శ్రీనివాసరావు విభూది అభిషేకం మనకు వంశపారంపర్య ఉభయ దాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమం



**ఏలూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త. :** సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఎంఎస్ఎంఈ , వర్తకులు, వినియోగదారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి శుక్రవారం సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో రెండవ వారం చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమ నిర్వహణాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ప్రజలు వినియోగించే నిత్యావసర సరుకులపై ఏ మేరకు జీఎస్టీ తగ్గింపుతో ఏ మేరకు లబ్ధి కలుగుతుందో ప్రతీ కుటుంబానికి తెలియజేయాలన్నారు. ఇందుకోసం ప్రచురించిన కరపత్రాలను గ్రామ/వార్డ్ సచివాలయ స్థాయిలో ప్రతీ కుటుంబానికి అందించి, జీఎస్టీ 2. %ా% కింద ఏ వస్తువుపై ఏ మేరకు తగ్గింపు వర్తిస్తుందో తెలియజేసి, వారు వినియోగించుకునేలా అవగాహన కలిగించాలన్నారు. సూపర్ జీఎస్టీ... సూపర్ సేవింగ్స్ కార్యక్రమంపై జిల్లాలో నాలుగు వారాల పాటు ప్రతీ వారం ఒక థీమ్ తీసుకుని ప్రజలకు అవగాహన కలిగించడం జరుగుతున్నదని, మొదటివారం ఇంట్లో వినియోగించే నిత్యావసర వస్తువులు ధరల పొదుపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామన్నారు.

## నేడే ఆటో డ్రైవర్ల సేవలో ప్రారంభం -కలెక్టర్ నాగరాణి

**భీమవరం అక్టోబర్ 3ప్రభాతవార్త :**జిల్లాలో అర్హత కలిగిన 8,489 మంది లబ్ధిదారులకు అక్టోబర్ 4న "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం ద్వారా లబ్ధి చేకూరనున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం ఏర్పాట్లపై శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ అక్టోబర్ 4న "ఆటో డ్రైవర్ల సేవలో" పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి లాంచనంగా ప్రారంభించనున్నారని, దీనికి అనుగుణంగా నియోజకవర్గాల వారీగా కార్యక్రమాలను ఏర్పాటు చేసి ఆటో డ్రైవర్లకు నమూనా చెక్కులను అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో అర్హత గల 8,489 మంది ఆటో డ్రైవర్లకు 15 వేల రూపాయలు చొప్పున వారి బ్యాంకు ఖాతాలలో జమ చేయనున్నదన్నారు. రవాణా శాఖ అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.



## నేడు మంత్రి నాదెండ్ల పర్యటన

ఏలూరు, **అక్టోబర్ 3 ప్రభాతవార్త. :** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ఈనెల 4వ తేదీ ఏలూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఈనెల 4వ తేదీ ఉదయం 10 గంటలకు ఏలూరు కొత్తదిబ్బలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో "ఆటో డ్రైవర్ సేవలో" కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పాల్గొంటారు.



# ఆటో డ్రైవర్లకు అండగా

## కూటమి ప్రభుత్వం- ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

**ఏలూరు, అక్టోబర్ 03: ప్రభాతవార్త** : మహిళలకు ఉచిత బస్సు పథకంతో ఆదాయం తగ్గితే ఆటో డ్రైవర్లు ఇబ్బంది పడతారనే ఉద్దేశంతో వారిని ఆదుకునేందుకు తీసుకువచ్చినదే "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. ఆటో డ్రైవర్లకు 15 వేలు ఆర్థిక సాయం అందించే పథకం ప్రారంభం సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇది దసరా పండగ సమయం అని, కొద్ది రోజుల్లో దీపావళిహా పండుగ కూడా రాబోతోందని, ఈ పండుగల సమయంలో ఆటో డ్రైవర్ల, క్యాబ్ డ్రైవర్ల కుటుంబాల్లో సంతోషం నింపేందుకు 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించే కార్యక్రమానికి మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అక్టోబర్ 4 నుంచీహా "ఆటో డ్రైవర్ సేవలో" పథకం ప్రారంభించిందన్నారు ఎంపీ. గతంలో వైసిపి ప్రభుత్వం "వాహన మిత్ర" పథకం పేరుతో పదివేల రూపాయలుహాఆటో డ్రైవర్లకు ఇచ్చేదనీ, అదే సమయంలో జరిమానాల పేరుతో అంతకు రెట్టింపు ఆటో డ్రైవర్ల నుంచి వసూలు చేసేదన్నారు. కానీ ఇప్పుడు అలాంటి వేధింపులు ఏమి లేవని చెప్పారు.హాఏ రోజు ఆటో నడపకపోయినా ఆ రోజు ఇంట్లో పూట గడవని పరిస్థితుల్లో నిరంతరం కష్టపడుతూ బతికే వృత్తి ఆటో డ్రైవింగ్ అని, ఆటో డ్రైవర్లలో 90 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలవారే ఉంటున్నారని, వీరికి ఇప్పుడు కూటమి ప్రభుత్వం అందించే 15 వేల ఆర్థిక సాయం ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తున్నట్లు చెప్పారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఇటీవల కూటమి ప్రభుత్వం "శ్రీ శక్తి"హా పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం అమల్లోకి తీసుకురావడం జరిగింది. దీనివల్ల ఆటోలో వెళ్ళే ప్రయాణికుల సంఖ్యహా కొంత తగ్గితే ఆటో డ్రైవర్లకిహా నష్టం జరుగుతుందేమో అనే ఉద్దేశంతో, వీరిని కూడా ఆదుకోవాలని భావించిన మన గౌ. ముఖ్యమంత్రి గారుహా ఒక్కొక్క ఆటో డ్రైవర్ కి 15 వేల రూపాయలు చొప్పున సాయం అందిస్తానని హామీ ఇచ్చారన్నారు. హామీ ఇచ్చినట్లుగానే రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 లక్షల మంది ఆటో డ్రైవర్లకుహా సాయం అందిస్తున్నారని, ఇందులో మన ఏలూరు జిల్లా నుంచి 10,655 మందికి లబ్ధి పొందుతున్నారని, వీరిలో 9,193 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలవారే ఉన్నారన్నారు. ఈ సాయానికి గాను గౌ. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఏలూరు జిల్లా ఆటో డ్రైవర్ల తరపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు చెప్పారు. ఆటో డ్రైవింగ్ లో ఉండే సోదరులు ఈ డబ్బులను ఆటో నిర్వహణ, మరమ్మతులు, కుటుంబ అవసరాలు దేనికైనా వాడుకోవచ్చునని చెబుతూ, ఈ పండుగల సమయంలో ఆటో సోదరులంతా తమ కుటుంబ సభ్యులతో,హా బంధుమిత్రులతో ఈ సంతోషాన్ని పంచుకుంటూ, కూటమి ప్రభుత్వానికి అండగా నిలవాలని ఎంపీ కోరారు.






స్థానిక వైన్ కళాశాల గ్రంధి వెంకట్ రెడ్డి నాయుడు బీఈడీ కళాశాలలో బీఈడీ పూర్తి చేసిన విద్యార్థులలో 18 మంది ఇటీవల జరిగిన డీఎస్సీలో ఎంపిక అయ్యారు. వారి కృషి పట్టుదలను కళాశాల ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నిమిల్లి సత్యనారాయణ రావు అభినందించారు. ఎంపికైన వారిని సత్కరించారు. ప్రభాతవార్త నరసాపురం

## పేద, మధ్యతరగతి వారికి మేలు – జీఎస్టీ పన్ను శాతం తగ్గింపు

### ఎమ్మెల్యే నాయకర్

**ప్రభాతవార్త నరసాపురం :** స్థానిక స్టీమర్ రోడ్ లో గల ద్విచక్ర వాహన షో రూమ్ లో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ జిఎస్టి తగ్గింపు పై పరిశీలించారు. ప్రతి స్కూటర్పై 6 నుంచి 11000 తగ్గడం లేదా మధ్యతరగతి వారికి ఎంతో మేలు జరిగిందని దేశ ప్రధాని మోడీ కూటమి నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తదితరుల కృషికి నిదర్శనమని దేశంలో కొనుగోలు శక్తి కూడా తద్వారా ఎంతో పెరిగిందని ఆయన అన్నారు. టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పి రామరాజు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు దేశంలో ఆర్థిక వనరుల పెంపుకు నిదర్శనమని తద్వారా ప్రజలందరికీ మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నేతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, నరసాపురం పట్టణ టీడీపీ అధ్యక్షులు – చైర్మెన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ – మాజీ చైర్మెన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు అధికారి అనంత రామారావు, నరసాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమా మహేశ్వరరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు, శంకు భాస్కర్ నాయుడు (తుమ్మా) భూపతి మంగయ్య నాయుడు, తిరుమాని శశిదేవి,షేక్ హుస్సేన్, కొప్పాడి సత్యనారాయణ, తిరుమాని గోవిందరాజు, కోరాడ పాపారావు, నాట్ర నరేష్,సమతం వెంకటేశ్వరరావు, నాగిడి రాంబాబు, ముంగడ శివ, ఒడుగు వడ్డికాసులు, మరియు తెలుగుదేశం,జనసేన, బీజేపీ, పార్టీల నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి జి గీతా బాయి, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం తూర్పుతాళ్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికముగా పరివేక్షణ జరిపి డెలివరీలు మొదలగు వివరములు తెలుసుకొన్నారు. లక్ష్యములు 100 పూర్తి చేయాలనీ మరియు కాన్పులు మరియు ఇతర అత్యవసర కేసులను నకు అవసరమైనవారిని తరలించాలని ఆదేశం ఇచ్చారు. వివిధ అంశాలపై సిబ్బందికి తగిన సూచనలు చేశారు. పీహెచ్ సి స్టాఫ్ నర్స్,చేశారు శ్రీనివాసరావు, నాగమణి, నాగమణి, సిబ్బందికి సూచనలు ఇచ్చినారు.
ప్రభాతవార్త నరసాపురం రూరల్

# జనసేనలో చేరిన అయ్యప్ప నాయుడు

**ప్రభాతవార్త నరసాపురం :** నరసాపురం మండలం సీతారామపురం సౌత్ మాజీ సర్పంచ్ అడబాల అయ్యప్ప నాయుడు జనసేన పార్టీ సిద్ధాంతాలకు పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు మరియు బొమ్మిడి నాయకర్ గారి నాయకత్వానికి ఆకర్షితులై వైసిపి నుండి సుమారు 50 మంది కార్యకర్తలతో జనసేనలో చేరారు. గురువారం ఉదయం నరసాపురం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ మరియు నర్సాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ సమక్షంలో పార్టీలో చేరారు. అయ్యప్ప నాయుడికి నాయకర్ పార్టీ కండువాను కప్పి స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు కోటిపల్లి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు ఆకన చంద్రశేఖర్, జిల్లా మత్స్యకార సంఘ అధ్యక్షులు మైల వసంతరావు, మొగల్తూరు సొసైటీ చైర్మన్ నిప్పులేటి తారక రామారావు , ఏఎంసీ వైస్ చైర్మన్ దేశినీడి గంగాధర్ , సీతారామపురం సౌత్ జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు ఇంటి మురళి,అడబాల బాబు మంధపల్లి రాజు,జంపన గణపతిరాజు, జంపన సుబ్బరాజు,పెనుగొండ శ్రీను,కైల మణి,నాని,బన్ను, రావి దొరబాబు,కొండవీటి చంటి,గుత్తుల వాసు,అడబాల రమేష్,అడబాలా సాయి, అడబాలా సత్తిబాబు మరియు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ పనిముట్ల మీద జీఎస్టీ తగ్గింపు

**చింతలపూడి.. ప్రభాత వార్త :** చింతలపూడి నగర పంచాయతీ పరిధిలోని సమ్మెటవారిగూడెం గ్రామంలో రైతులు ఉపయోగించే వ్యవసాయ పనిముట్లకు సబ్సిడీ, ఉందని, అదేవిధంగా వ్యవసాయ పనిముట్ల మీద జీఎస్టీ కూడా ఉమ్మడి కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో తగ్గించడం జరిగిందని, కాబట్టి రైతులందరూ ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన యంత్ర పరికరాలను ప్రారంభించిన చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ సొంగ రోషన్ కుమార్ ఈ కార్యక్రమంలో చింతలపూడి టౌన్ అధ్యక్షులు తాటి అప్పారావు, ప్రధాన కార్యదర్శి బోడ నాగభూషణం, జనసేన మండల అధ్యక్షులు చీదరాల మధుబాబు, ఐటీడీపీ చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్, ఏలూరు జిల్లా రైతు అధ్యక్షులు గుత్త వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు చిట్లూరి ధర్మరాజు, జనసేన నాయకులు గుమ్మిశెట్టి భారతి, స్థానిక టిడిపి నాయకులు రావెళ్ళ హనుమంతరావు, వనమాల శ్రీను,సొంగ ఏసు పాదం , వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# అత్తిలిలో గాంధీ జయంతి



అత్తిలి–అక్టోబర్ 3 (ప్రభాత వార్త ):అత్తిలి గ్రామ సర్పంచ్ గంటా విజేత నాగరాజు ఆధ్వర్యంలో అత్తిలి గ్రామ పంచాయతీ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జాతిపిత మహాత్మ గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్ విగ్రహాలను అత్తిలి గ్రామ సర్పంచ్ గంటా విజేత నాగరాజు ఆవిష్కరించారు. అత్తిలి ఎంపీపీ మక్కా సూర్యారావు, అత్తిలి ఏ ఎం సీ చైర్మన్ దాసం ప్రసాద్, అత్తిలి సొసైటీ ప్రెసిడెంట్ పోలిశెట్టి గోపి కృష్ణ, డీసీ చైర్మన్ నల్లూరి సురేష్ , అత్తిలి మండల టిడిపి మాజీ అధ్యక్షులు ఆనాల ఆదినారాయణ రావు, అత్తిలి మండల బీజేపీ అధ్యక్షులు నాగబాబు పంచాయతీ కార్యదర్శి, అత్తిలి గ్రామ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# హెడ్ పోస్ట్ ఆఫీస్ లో గాంధీ జయంతి



అత్తిలి –అక్టోబర్ 3( ప్రభాత వార్త ):తణుకు హెడ్ పోస్ట్ ఆఫీస్ లో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జన్మదిన వేడుకలను ప్రధాన తపాలా అధికారి చిట్టా వెంకట సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నాగపూర్ పి అండ్ టి సీనియర్అకౌంట్స్ ఆఫీసర్ ఎస్ చంద్రశేఖర్, పోస్ట్ ఆఫీస్ సీనియర్ అధికారి వి ఎస్ వి ప్రసాద్, సబ్ డివిజనల్ అధికారి ఎం సూర్య ప్రకాష్, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మార్కెట్ రోడ్ లో మురుగునీరు వస్తుంది.

అత్తిలి –అక్టోబర్ 3 (ప్రభాత వార్త): అత్తిలి పంచాయతీ లోని ఎం ఎం స్కూల్. రోడ్లో బజారు నుండి పంచాయతీ డ్రింకింగ్ వాటర్ మురుగు కాలవ నీరు తో కలిసి పోయివాటర్ కలుషితం అయి నీరు త్రాగలేక చాలా బాధలు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పుప్పాల అర్జునరావు గ్రామ పంచాయితీ కార్యాలయంలో జరిగిన గ్రామ సభలో తెలియజేసినట్లు తెలిపారు. మూడు నెలలుగా త్రాగునీరు లేక ప్రజలు నానా ఇబ్బంది పడుతున్నారని తెలిపినట్లు చెప్పారు.. ఈవిషయమై గ్రామ కార్యదర్శి తక్షణ చర్యలు తీసుకోవాలని అర్జున రావు కోరారు.

# రేషన్ బియ్యం పట్టివేత



చాట్రాయి, అక్టోబరు3, ప్రభాతవార్త : చాట్రాయి మండలం గుడిపాడు నుండి చనుబండ మీదుగా తిరువూరు తరలిస్తున్న 40 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని సీజ్ చేసినట్లు సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ జి వెంకటేశ్వరరావు చెప్పారు. వివరాల ప్రకారం రెండవ తేదీ రాత్రి 11.30 గంటల సమయంలో చాట్రాయి మండలం మరియు గ్రామానికి చెందిన కోట సురేష్ బాబు, గుడిపాడుకి చెందిన దనికొండ గోపిరాజు మరియు తిరువూరు కి చెందిన చారీ కి సంబంధించిన ఏపీ 39యుజె 7193 వాహనం నందు ఎన్టీఆర్ జిల్లా లోని రేషన్ బియ్యంను అక్రమముగా కొనుగోలు చేసి చాట్రాయి మండలం గుడిపాడు గ్రామం వద్ద నిల్వ చేసి గుడిపాడు నుండి చనుబండ మీదుగా తిరువూరుకి అక్రమంగా తరలిస్తుండగా చాట్రాయి పోలీస్ లతో కలసి పట్టుకొన్నట్లు ఆయన చెప్పారు. అక్రమంగారలిస్తున్న 40.00 క్వింటాళ్ల బియ్యం సీజ్ చేసి సదరు వ్యక్తులపై 6ఏ మరియు 7(1) కేసులు నమోదు చేసినట్లు వివరించారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన విజిలెన్స్ అధికారులు.



అత్తిలి– అక్టోబర్ 3 (ప్రభాతవార్త): విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ డీఎస్పీ ఎస్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అత్తిలి మండలంలోని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, లక్ష్మీ వెంకటేశ్వర ఫెర్టిలైజర్స్ ఎరువులు పురుగు మందులు దుకాణాలపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు.. ఈ తనిఖీలో భాగంగా ఎరువుల నిల్వలను, ఈ పాస్ నిల్వలను తనిఖీ చేశారు. ఎరువుల డీలర్లు ఎరువుల నిల్వలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎస్సై కే సీతారాము, వ్యవసాయాధికార టీ. రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీఎస్టీ పై అవగాహన.



అత్తిలి–అక్టోబర్ 3 (ప్రభాతవార్త) అత్తిలి మండలం అత్తిలి గ్రామంలో ఎంపీడీఓ పి. శ్యామ్యూల్, తహసీల్దార్ దశిక వంశీ, కమర్షియల్ టాక్స్ ఆఫీసర్స్, పంచాయతీ కార్యదర్శి భాస్కర్ సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో జీఎస్టి పై షాపు యజమానులకు వినియోగదారులకు అవగాహన కల్పించారు. అత్తిలిలో శుక్రవారం వారపు సంత కావడంతో దుకాణదారులకు జీఎస్టీ పై అవగాహన కల్పించారు.

# మంచిలి లో గాంధీ జయంతి



అత్తిలి–అక్టోబర్ 3( ప్రభాతవార్త ):గాంధీ జయంతి సందర్భంగా మంచిలి లో గ్రామ టిడిపి నాయకుడు శిరగాని నాగేశ్వరరావు (నాగు) గ్రామ టిడిపి అధ్యక్షుడు దువ్వపు ధనరాజు, ఉండ్రు శివయ్య, బోడా నరసింహ మూర్తి, పెండెం రాంబాబు, కలిగితి దయానందమూర్తి, పెద్దిరెడ్డి గంగాధర రావు, సీతాల అప్పారావు, మట్టపర్తి శివ శంకర్, పలువురు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. భారతదేశానికి స్వతంత్రం సంపాదించి పెట్టిన మహనీ యుడు గాంధీజీ అని భారత దేశ ప్రజలందరూ ఆయనను జాతిపితగా గౌరవిస్తారని తెలిపారు. మహాత్మా గాంధీ ఎనలేని కృషి, సేవలను ప్రజలు గుర్తుంచుకోవాలని టిడిపి నాయకుడు నాగేశ్వరరావు అన్నారు.

## నవరాత్రుల సందర్భంగా శ్రీ కామాక్షి ఆలయ దర్శనానికి ఎమ్మెల్యే పితాని



పెనుగొండ అక్టోబర్ 03 ప్రభాత వార్త : దేవీ నవరాత్రుల పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని ఆచంట నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీ పితాని సత్యనారాయణ గురువారం నాడు శ్రీ కామాక్షి ఏకాంబరేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ ప్రాంగణంలో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కొండవీటి సూరిబాబు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేశారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ పరిసరాల్లో భక్తులతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని మాట్లాడుతూ నవరాత్రులు భక్తికి, శక్తి ఆరాధనకు ప్రతీక. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సిరిసంపదలు, ఆనందం, ఐశ్వర్యం నిండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. ఈ పుణ్యకాలంలో అమ్మవారిని ఆరాధించడం ద్వారా మనకు ఆత్మబలంతో పాటు సామాజిక శాంతి కూడా కలుగుతుంది. ఈ కార్యక్రమంలో పెనుగొండ విశ్వబ్రాహ్మణ సంఘం, తెలుగు యువత, టిడిపి నాయకులు, మరియు ప్రాంతీయ ప్రముఖులుమండా ప్రసాద్ తెలుగు యువత మండల అధ్యక్షుడు, అరటికట్ల రవీంద్రనాథ్,ఉప్పనపల్లి రామోజు కృష్ణ కిషోర్, యానాపు సత్తిబాబు, అరటికట్ల శ్రీనివాస ప్రభు,చంటి, మునుబర్తి శివ శ్రీనివాస్,ర్యాలీ వీర వెంకయ్య, మార్ని సూర్యప్రసాద్, పెనుగొండ టిడిపి ఆర్గనైజేషన్ సెక్రటరీ పాల్గొన్నారు.

## పెన్షన్ అదాలత్ సద్వినియోగం చేసుకోండి:ఏపీ. ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ శాంతి ప్రియ



భీమవరం అక్టోబర్ 3ప్రభాతవార్త : భీమవరంలో అక్టోబర్ 10న నిర్వహించనున్న "పెన్షన్ అదాలత్" కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎస్.శాంతి ప్రియ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. "పెన్షన్ అదాలత్ – ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ ఎట్ యువర్ డిస్ట్రిక్ట్" అనే కార్యక్రమాన్ని జిల్లాల వారీగా చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల డ్రాయింగ్ ఆఫీసర్లకు, పెన్షన్ మంజూరు అధికారులకు మార్గనిర్దేశం చేయడం, ఉద్యోగులు, పెన్షనర్ల పెన్షన్ ప్రతిపాదనలను సకాలంలో, సరైన రీతిలో సమర్పించడం గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు

## రావిపాడు ఆలయంలో దొంగతనం

. అత్తిలి/ పెంటపాడు– అక్టోబర్ 3 (ప్రభాత వార్త): పెంటపాడు మండలం రావిపాడు లో కొండాలమ్మ ఆలయం వద్ద దుండగులు హుండీ పగలగొట్టి హుండీలో సొమ్ములు కాజేసారు. దసరా రోజు అమ్మవారి ఆలయంలో తాళ%శీ% కప్పలో పెట్రోల్ పోసి పగలగొట్టే ప్రయత్నంలో విఫలం కావడంతో,సీసీ కెమెరాలు ధ్వంసం చేసి నిందితులు పరారయ్యారు.. దీనిపై పెంటపాడు పోలీస్ స్టేషన్లో ఆలయ కమిటీ నిర్వాహకులుపిర్యాదు చేసారు.

## జి ఎస్ టి తగ్గింపు పై అవగాహన కల్పించాలి:జె.సి.రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం అక్టోబర్ 3ప్రభాతవార్త: ఎంఎస్ఎంఇ, చేనేత, హస్తకళల ఉత్పత్తులకు జివిస్టి తగ్గింపుపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలనిజిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిఅన్నారు. సూపర్ జిఎస్టి....సూపర్ సేవింగ్స్ రెండవ వారం ప్రచార కార్యక్రమం అమలులో భాగంగా భీమవరం కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఎంఎస్ఎంఈ, చేనేత, హస్తకళల ఉత్పత్తుల ప్రదర్శనను శుక్రవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సందర్శించారు.

# విద్యార్థుల వృత్తి, విద్యలకు ఇంటర్న్ షిప్ ఎంతో మేలు



పెనుమంట్ర–ప్రభాతవార్త,:విద్యార్థులలో వృత్తి నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు ఇంటర్న్ షిప్ శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని మండలంలోని మార్టేరు ఎస్ వి జి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండలంలోని మార్టేరు ఎస్ వి జి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులలో దేశ పారిశ్రామిక రంగానికి కావలసిన వృత్తి నిపుణుల కొరతను తీర్చేందుకు ఇంటర్న్ షిప్ కార్యక్రమం దసరా సెలవుల్లో నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే మధుసూదన్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకింగ్ ఫైనాన్స్ సర్వీసెస్ ఇన్సూరెన్స్ (బి ఎఫ్ ఎస్ ఐ ) ట్రైనర్ గా పి లతా స్పందన, ఎలక్ట్రానిక్స్ ట్రైనర్ గా సిహెచ్ కుశలత లు సంబంధిత ట్రేడ్ లో విద్యార్థులను నిపుణులుగా తీర్చిదిద్దుతున్నట్లు ఆయన తెలిపారు. థియరీతో పాటు స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో, వివిధ ఎలక్ట్రానిక్ రిపేర్ షాపులలోను ప్రాక్టికల్స్ చేయిస్తూ ఇంటర్నషిప్ కూడా నిర్వహిస్తున్నారని తెలిపారు. వృత్తి నైపుణ్యాలు విద్యార్థులకు వరమని పేర్కొంటూ, తమ పాఠశాలను పిఎం శ్రీ కింద ఎంపిక చేసి ఒకేషనల్ టీచర్స్ ని నియమించినందుకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మానవత ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



పెనుమంట్ర–ప్రభాతవార్త : మండలంలోని మార్టేరు మానవత ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీ జన్మదిన వేడుకలు సంస్థ అధ్యక్షులు శిరం విశ్వనాథం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మార్టేరు కూడలిలో గల గాంధీ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆలమూరు గ్రామ సర్పంచ్ మేడపు రెడ్డి వెంకటరమణ త్రిమూర్తులు అధ్యక్షతన మానవతా బృందంచే పారిశుద్ధ్య కార్మికులను సత్కరించి పండ్లు పంపిణీ చేశారు. పంచాయతీ ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ కడలి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ: మహాత్మా గాంధీ ఆశయ సాధనకు కోసం దేశ ప్రజలందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పలివెల ఆశాలత, **గ్రామ కార్యదర్శ సుధారాణి** టిడిపి నాయకులు ఏడుకొండలు, తేతలి రామారెడ్డి, గురు పరమేశ్వర శంకర్, సంస్థ జిల్లా మెంబర్ కొత్త సత్యనారాయణమూర్తి, సెక్రెటరీ బండి ప్రసాద్, కర్రీ కృష్ణారెడ్డి, చిర్లా శ్రీనివాస రెడ్డి,వడూరి చలమయ్య, కోనాల నర్సిరెడ్డి, పులగం సత్యనారాయణ రెడ్డి, కడలి గోవిందు, పడాల కేశవరెడ్డి, శ్రీనివాసులు మురళీకృష్ణ, గుప్తా, గ్రామ సచివాలయం బృందం పాల్గొన్నారు

**CHANGE OF NAME**

I, **JALLI NAGA VENI** (Old name). W/o JALLI ADINARAYANA, R/o D.No. 1-179, Kotta Pet L.B.Cherla Village, Narsapur Mandal, West Godavari District, A.P. I have changed my name as **JALLI NAGAMANI** (New Name) W/o JALLI ADINARAYANA. Here after my name is known as **JALLI NAGAMANI**(New Name)

## మూడవ విడత రీసర్వే:కలెక్టర్ నాగరాణి


భీమవరం అక్టోబర్ 3 ప్రభాతవార్త : అక్టోబర్ 3 నుండి మూడో విడత రీ సర్వే ప్రారంభమయ్యిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చెప్పారు. ఇప్పటివరకు పశ్చిమగోదావరి జిల్లాలో 221 గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేయడం జరిగిందని, అక్టోబర్ 3 నుండి మరో 22 గ్రామాలలో రీ సర్వే చేయడం జరుగుతుందని అన్నారు.

# ఆదికర్మయోగి అభియాన్ తో గిరిజనులు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి

ఏలూరు, అక్టోబర్, 3 : గ్రామాభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని నమ్మిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు . గిరిజనాభివృద్ధిలో భాగంగా ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం ద్వారా గిరిజనులు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపట్టింది. ఆది కర్మ యోగి పథకం జిల్లాలో తొమ్మిది గిరిజన మండలాలలోని బుట్టాయగూడెం మండలంలో 19 గ్రామాలూ, ఏలేరుపాడు 9, పోలవరం 5, జీలుగుమిల్లి 5,కుక్కునూరు 2, టి.నరసాపురం 1, చాట్రాయి 1, నూజివీడు 2, చింతలపూడి మండలంలో 2 గ్రామాలూ మొత్తం 46 గిరిజన గ్రామాలున్నాయి. గిరిజనులు, గిరిజనాభివృద్ధికి చేపట్టే ప్రతీ కార్యక్రమ ఫలాలు చిట్టచివరి గిరిజన గ్రామంవరకు చేరాలన్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన ఆశయం. ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా గిరిజనులు అవసరాలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన రహదారులు, త్రాగునీరు, వ్యక్తిగత మరుగుదొడ్లు, విద్యుత్, వంటి మౌలిక సదుపాయాలతో పాటు గృహాలు, పరిశ్రమల స్థాపన, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, వ్యవసాయం, అనుబంధ రంగాలకు చేయూత వంటి అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక పెన్షన్లు, తదితర సంక్షేమ కార్యక్రమాలు, శాంతి, భద్రతలు వంటి అనేక అంశాలకు సంబంధించి ప్రతీ గ్రామానికి అవసరమైన అంశాలతో గ్రామాల వారీగా విజన్ యాక్షన్ ప్లాన్ రూపొందించవలసిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులను ఆదేశించాయి. ఇందుకోసం గిరిజన సంక్షేమ శాఖల సిబ్బందికి అవసరమైన శిక్షణను కూడా అందించారు. గిరిజన సంక్షేమానికి కృషి చేసే వివిధ శాఖల సమన్వయంతో జిల్లాలోని 9 మండలాల్లోని 46 గ్రామాలకు సంబంధించి విజన్ యాక్షన్ ప్లాన్ లను ఆయా ఎంపిడిఓ లు రూపొందించి గాంధీజీ జయంతి జయంతి సందర్భంగా అక్టోబర్,2వ తేదీన ఆయా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి, దానిలో ఆ ప్రాంత గిరిజనులు భాగస్వాములను చేసి వారితో చర్చించి తుది గ్రామ విజన్ యాక్షన్ ప్లాన్ లను రూపొందించారు. ఆదికర్మ యోగి అభియాన్ కార్యక్రమం గిరిజనులు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఒక వరం లాంటిది. ఈ కార్యక్రమం ద్వారా గిరిజనుల జీవితాలలో వెలుగు నిండి, గిరిజన ప్రాంతాల రూపురేఖలు మారి అభివృద్ధికి చిరునామాగా నిలుస్తాయి అనడంలో సందేహం లేదు.మండలాల వారీగా విజన్ యాక్షన్ ప్లాన్ ఆది కర్మ యోగి పథకం జిల్లాలో తొమ్మిది గిరిజన మండలాలలోని 46 గ్రామాలలో అమలు జరుగుతున్నది.

# పెనుగొండలో జీఎస్టీ చైతన్య ర్యాలీ

## వడలిలో సేవింగ్స్ సందేశం



పెనుగొండ అక్టోబర్ 03 ప్రభాత వార్త :పెనుగొండ మండలం వడలి గ్రామంలో రైతు సేవా కేంద్రం, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా టిడిపి మండల కార్యదర్శి ఉప్పలపాటి చంటి మాట్లాడుతూ . 2025 సెప్టెంబర్ 22వ తేదీ నుండి అమల్లోకి వచ్చిన తగ్గించిన వస్తు సేవల పన్ను (జీఎస్టీ) రేట్లు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎన్డిఏ ప్రభుత్వం అందించిన సూపర్ కానుక" అని అభిప్రాయపడ్డారు. తాజా నిర్ణయాల వల్ల ప్రతి కుటుంబానికి ఏటా రూ.10 వేల నుండి రూ.15 వేల వరకు ఆదా అవుతుందని తెలిపారు. వ్యాపారులకు అమ్మకాలు పెరగడంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఊపిరి పోసేలా ఉందని చెప్పారు. అలాగే కిరాణా వస్తువులపై జీఎస్టీని 18 శాతం నుండి 5 శాతానికి తగ్గించడం ద్వారా 13 శాతం మేర ఆదా అవుతుందని వివరించారు. ఆరోగ్య సేవలు, జీవిత బీమాపై జీఎస్టీ రేటును 18 శాతం నుండి శూన్యానికి తీసుకురావడం ప్రజలకు అమూల్యమైన వరమని అన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయాలకు ఎన్డిఏ కూటమి నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్లకు ఘనత దక్కుతుందన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాసాని విజయలక్ష్మి, డిపిఆర్సి టీమ్ సభ్యుడు ఎన్. ఎడ్వర్డ్, మాజీ సర్పంచ్ అంగర వర ప్రసాద్, టిడిపి సెక్రటరీ బొర్రా త్రిమూర్తులు, గణపతినీడిబుల్లయ్య, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది రెడ్డి, విఆర్ఓ సాయి, గణపతినీడి శ్రీనివాస్తో పాటు పలు ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ అవగాహన ర్యాలీ సందర్భంగా పేద, మధ్యతరగతి ప్రజల్లో ఆనందం వ్యక్తమైంది. "జీఎస్టీ తగ్గింపుతో ప్రతి ఇంటి ఖర్చు తగ్గుతుందనే ఆశలు పెరిగాయి" అని గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు.

# హెల్త్ వర్కర్ల హక్కుల కోసం సిఐటియు పోరాటం వేతన బకాయిలు చెల్లించండి!

**పెనుగొండ అక్టోబర్ 3 ప్రభాతవార్త:** పెనుగొండ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్సి)లో పారిశుద్ధ్య కార్మికులు మరియు సూపర్వైజర్లు గత ఐదు నెలలుగా బకాయి వేతనాలు, ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) మరియు ఎంప్లాయీ స్టేట్ ఇన్సూరెన్స్ (ఈఎస్ఐ) బకాయిలు చెల్లించకపోవడం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదనంగా, కార్మికులకు వారి పారిశుద్ధ్య పనులకు సంబంధం లేని అదనపు పనులు (రోగులకు సెలైన్లు పెట్టడం, డ్రెస్సింగ్ చేయడం, కుట్లు వేయడం మరియు నర్సుల టిఫిన్లు తెచ్చే పనులు) అప్పగించడం వల్ల పని భారం మరింత పెరిగింది. కొత్త మరియు పాత ఆసుపత్రుల్లో మొత్తం 45 పడకలు ఉన్నప్పటికీ, 15 నుండి 16 మంది సిబ్బంది చేయవలసిన పనులను కేవలం 8 మంది మాత్రమే నిర్వహిస్తున్నారు ఈ సమస్యలపై ఈ రోజు (అక్టోబర్ 03, 2025) శుక్రవారం ఉదయం సిహెచ్సి సూపరింటెండెంట్ కె. రాంబాబు కు కార్మికులు సమ్మె నోటీసు విడుదల చేశారు. ఈ సందర్భంగా, సెంట్రల్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) నాయకులు సమస్యలు తక్షణం పరిష్కరించమని సూచించారు. మరోవైపు, 14 రోజుల్లోపు (అక్టోబర్ 03, 2025 నుండి అక్టోబర్ 17, 2025 వరకు) సమస్యలు పరిష్కారం కాకపోతే, కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెలోకి దిగుతామని హెచ్చరించారు. ఈ సమ్మెకు సంబంధించిన బాధ్యత సూపరింటెండెంట్ మరియు జిల్లా అధికారులపై ఉంటుందని సిఐటియు నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, ఎస్కే పాదుషా స్పష్టం చేశారు.

వార్త

విలేకరులు కావలెను

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా... జంగారెడ్డిగూడెం, జంగారెడ్డిగూడెం రూరల్, ఏలూరు, ద్వారకాతిరుమల, కామవరపుకోట, టి.నర్సాపురం, చెందులూరు, పెదవేగి, పోలవరం,కొయ్యలగూడెం

పశ్చిమ గోదావరి జిల్లా... ఆకివీడు, గణపవరం, నిడమర్రు, ఆచంట, పాలకొల్లు, వీరవాసరం, యలమంచిలి, పెనుగొండ

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది ఫోన్ నెంబర్ కు సంప్రదించవలెను.

ఫోన్:9704502377

## రాష్ట్రీయ స్వయంసేవక్ అంటే దేశభక్తిని చాటి చెప్పే ఒక బడి



చాట్రాయి, అక్టోబర్ 3, ప్రభాతవార్త : రాష్ట్రీయ స్వయంసేవక్ ఒక మత సంస్థ అని అపోహ ఉందని దేశభక్తిని చాటి చెప్పే ఒక బడి అని ఆర్ఎస్ఎస్ ప్రాంత బౌద్ధిక్ ప్రముఖ్ ఎం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండల కేంద్రమైన చాట్రాయిలో విజయదశమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాసరెడ్డి దేశభక్తిని చాటి చెప్పే వారికి ఆర్ఎస్ఎస్ స్వాగతం పలుకుతుందని చెప్పారు. భారతదేశ హిందూ దేశమని హిందువు అంటే ఒక మత సంస్థ కాదని ఒక జాతి అని ఆయన గుర్తు చేశారు. కులాలు పక్కన పెట్టి బయటకు వచ్చాక అందరం హిందువులనే భావన ప్రతి ఒక్కరిలో కలగాలని ఆయన వివరించారు.

## ఆచంటలో ఘనంగా గాంధీజీ జయంతి



పెనుమంట్ర–ప్రభాతవార్త : మండల కేంద్రం ఆచంటలో జాతిపిత మహాత్మాగాంధీ 156 వ జయంతి వేడుకలు మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆయన గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు నేదునూరి శ్రీనుబాబు మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ చూపించిన మార్గంలో సమాజం నడిచినప్పుడు దేశం లో సమ సమాజం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి అందే బసవ గణపతి, జిల్లా యువమోర్చా ఉపాధ్యక్షుడు కాసుల సాయి, దిర్శిపో శ్యాంబాబు, ఖండవల్లి వెంకట్రావు, ముమ్మిడివరపు నాగేశ్వరరావు, దమ్మా రాంబాబు,సూర్నీడి వంశీ, దుర్గా రావు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా భవాని బంధంతో బయలుదేరిన భవానిలు.



ఆగిరిపల్లి అక్టోబర్ 3 ప్రభాతవార్త: స్థానిక వివాహ పుష్కరణ వద్ద గల శ్రీ కనకదుర్గ దేవస్థానం నందు విజయదశమి సందర్భంగా గురువారం మహా చండీ హోమం పూర్ణాహుతి అన్నదానకార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారు గ్రామోత్సవం మేళతాళాలతో విద్యుత్ దీపాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం ఆలయంలో భవానీలు బంధం కట్టుకుని విజయవాడ కనకదుర్గమ్మ వారి గుడికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమాల్లో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## ముగిసిన శ్రీదేవి నవరాత్రుల మహోత్సవాలు



**మొగల్తూరు అక్టోబర్ 3 ( ప్రభాతవార్త) :** కే.పీ.పాలెం నార్త్ గ్రామం బొక్క గూడెం శ్రీ రామాలయం నందు శ్రీదేవి నవరాత్రుల మహోత్సవాలు ఘనంగా శుక్రవారం ముగిశాయి. ముగింపు సందర్భముగా శుక్రవారం ఉదయం శ్రీ రామాలయం నందు ఆలయ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసంతర్పణ నిర్వహించారు. గ్రామం నలుమూలల నుండి సుమారుగా 800 మంది భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదములు స్వీకరించారు. కమిటీ సభ్యులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

# తెర

## ఉత్తర పాత్రలో నటి లయ విశ్వరూపం



**శివాజీప్రొడక్షన్ హౌస్‌లో** రానున్న ఈచిత్రానికి సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈటీవీ విన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్నారు.. దసరా సందర్భంగా అక్టోబర్2న ఈచిత్రానికి సంబంధించినఅప్డేట్ ఇచ్చారు.ఇంకాటైటిల్ ఖరారు చేయని ఈమూవీ నుంచి దసరా స్పెషల్‌గా నటిలయ పోషించిన పాత్రకు సంబంధించిన పరిచ యాన్ని చేశారు. లయ ఈ చిత్రంలో ఉత్తరఅనే గృహిణి పాత్రను పోషిసున్నారు. ఈక్యారెక్టర్‌లో ఎన్నో వేరియేషన్స్ ఉన్నాయని పోస్టర్‌ను చూస్తేనే తెలుస్తోంది. పైకి ఒకలా.లోపల ఇంకోలా ఎమోషన్స్ ను దాచుకునే ఈ పాత్రలో లయ చాలాకొత్తగా,డిఫరెంట్‌గా కనిపించబోతోన్నారనితెలుస్తోంది. బయటకి సాధారణ మహిళగాకనిపిస్తూనే,లోపలక్రిమినల్ నేచర్ నుదాచిపెట్టుకుంటూ, డ్యూయల్ బిహేవియర్‌తో (రెండు రకాల మనస్తత్వాలతో) సాగే ఈ పాత్రలో లయ తన నట విశ్వరూపాన్ని చూపించబోతున్నారని చిత్ర బృందం తెలిపింది.

## మళ్లీ సినిమా చేయాలనే బలాన్ని ఇచ్చింది:పవన్ కళ్యాణ్



**పవర్ స్టార్** పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా గర్జించిన చిత్రం 'ఓజీ'. సుజీత్ దర్శకత్వంలో డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య,కళ్యాణ్‌దాసరిప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ సినిమా, భారీ అంచనాల నడుమ సెప్టెంబర్ 25న థియేటర్లలోఅడుగుపెట్టింది. తెలుగు రాష్ట్రాల్లో సెప్టెంబర్ 24 రాత్రి నుంచే ప్రత్యేక షోలు ప్రదర్శించబడ్డాయి. మొదటి షో నుంచే అన్నివర్గాల ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. . మొదటి వారాంతంలోనే ప్రపంచవ్యాప్తంగా రూ.252 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసిన ఓజీ.. పవన్ కళ్యాణ్ కెరీర్ లో అత్యధిక వసూళ్ళు రాబట్టిన చిత్రంగా నిలవడమే కాకకుండా, తెలుగు సినీ చరిత్రలో సరికొత్త రికార్డులను నమోదు చేస్తోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లోని ట్రైడెంట్ హోటల్ లో చిత్ర విజయోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు ఈవేడుకలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, "ముందుగా ఇక్కడకి వచ్చిన మీడియా వాళ్ళకి, అభిమాను లకి,స్నేహితులకి, సోదర సోదరీమణులు అందరికీ ఓజీ యూనిట్ తరుపున నా హృదయపూర్వక నమస్కారాలు. ఓజీ సినిమా అనేది మా అందరికి చాలా చక్కటి అనుభూతి. .చిత్ర దర్శకుడు సుజీత్ మాట్లాడుతూ, "పవన్ కళ్యాణ్‌తో ఒక సినిమా చేస్తాను అని నేను ఎప్పుడుఅనుకోలేదు. ఒకకథ కూడా రాసుకోలేదు ఆయన కోసం. కానీ ప్రకృతి ఎంత బలమైంది అంటే నన్ను తీసుకు వచ్చి పవన్ తో సినిమా చేసేలాగా చేసింది. త్రివిక్రమ్ వల్ల ఈ అవకాశం రావడం నాకు సంతోషంగా ఉంది. ఆయనే వచ్చి నువ్వు పవన్‌తో ఒక సినిమా చేస్తే బాగుంటుంది అని చెప్పడం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. తర్వాత డీవీవీ దానయ్యని కలవడం జరిగింది. ఆయన చెప్పిన ఒకే ఒక్క మాట సినిమా ఎలా అయినా హిట్ అవ్వాలి దానికి నీకు ఏం కావాలి. నేను పవన్ కళ్యాణ్‌కి నా బ్యానర్ లో ఒక హిట్ ఇవ్వాలి అనేసరికి నా నోటి నుంచి మాట రాలేదు. అంతసపోర్ట్ చేశారు సినిమా పూర్తి అయ్యేవరుకు .ఇంకాసినిమాబ్యాక్ బోన్ అనిపంచుకుంటున్న తమన్ అన్న సినిమాకే కాదునాకు కూడా ఒకబ్యాక్‌బోన్‌లా నుంచు న్నాడు సినిమా పూర్తి అయ్యేవరుకు. మిగతా తారాగణం అంతాకూడా సినిమాకి చాలా సపోర్టివ్‌గా ఉన్నారు. చిత్ర నిర్మాత డీవీవీ దానయ్య మాట్లాడుతూ, "నేను ఈ సినిమా చేయడానికి ముఖ్యకారణం, దర్శకుడు త్రివిక్రవ్ ఆయన వల్లే ఈ సినిమా చెయ్యగలిగాను. అలాగే పవన్ కళ్యాణ్ ఈ సినిమా కోసం చాలా కష్టపడి, అలాగే ఇష్టపడి మరీ ఈ సినిమాని చేశారు. అద్భుతంగా నటించారు. సుజిత్ కూడా ఈ సినిమాకోసం చాలా కష్టపడ్డాడు. సోదరుడు తమన్ కూడా బాగా కష్టపడి చేశాడు. ఇంతటి ఘన విజయాన్ని ఇచ్చినందుకుఅందరికి నా ధన్యవాదాలు అన్నారు. సంగీతదర్శకుడు తమన్ మాట్లాడుతూ,"ఓజీ సినిమా మా అందరికీ ఒక మిరాకిల్ లాంటిది. సుజీత్, నాతో సహా అందరూ ఎంతో భయంతో, బాధ్యతతో ఈ సినిమా చేశారు.ఇదిమా విజయం కాదు, పవన్ కళ్యాణ్ అభిమానుల విజయం అన్నారు. కథా నాయిక ప్రియాంక అరుళ్ మోహన్ మాట్లాడుతూ,"ఓజీని ఇంత పెద్ద హిట్ చేసినందుకు చాలా థాంక్స్. అలాగే, ఇలాంటి ఒక బ్లాక్ బస్టర్ ఆల్బమ్ కళ్యాణ్‌కి ఇచ్చినందుకు తమన్‌కి చాలా థాంక్స్. చివరిగా ఒక్కమాట పవన్ కళ్యాణ్ ఎంత బిజీగా ఉన్నా ఏడాదికి ఒకసారి ఓజీ లాంటి సినిమా ఇస్తే సంతోషిస్తాం అన్నారు. ఈ వేడుకలో నటీనటులు శ్రియా రెడ్డి,అర్జున్ దాస్, వెంకట్, ఛాయా గ్రాహకుడు రవి కె చంద్రన్, కళా దర్శకుడు ఏఎస్ ప్రకాష్‌లు పాల్గొని 'ఓజీ' సినిమా ఘన విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## పూర్ణానాయుడు ప్రొడక్షన్స్
### పూజా కార్యక్రమాలు ప్రారంభం



**శ్రేయాస్ చిత్ర,** పూర్ణానాయుడు ప్రొడక్షన్స్ బ్యానర్ల మీద చైతన్య రావు మదాడి, ఐరా, సాఖీ హీరో హీరోయిన్లుగా క్రాంతి మాధవ్ దర్శకత్వంలో పూర్ణా నాయుడు, శ్రీకాంత్. వి ప్రొడక్షన్ నెంబర్.5ని ప్రారంభించారు. 'ఓనమాలు' 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు' 'వరల్డ్ ఫేమస్ లవర్'అంటూ సెన్సిబుల్ స్టోరీలతో ఆకట్టుకున్న సెన్సిబుల్ డైరెక్టర్ క్రాంతి మాధవ్ ఇప్పుడు మరోయూత్‌ఫుల్‌కథతోఅందరినీ అలరించే ందుకు రెడీగా ఉన్నారు. గ్యాప్ తరువాత వస్తున్న క్రాంతి మాధవ్ సరికొత్త ప్రేమకథతో అందరినీ మెప్పిం చేందుకు వస్తున్నారు. దసరా సందర్భంగా ఈమూవీని శుక్రవారం (అక్టోబర్3)నాడు పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రార ంభించారు. ముహూర్తపు సన్నివేశానికి దేవా కట్టా క్లాప్ కొట్టగా, కెఎల్ దామోదర్ ప్రసాద్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు. నిర్మాతలు పూర్ణ నాయుడు,శ్రీకాంత్‌స్క్రిప్ట్ అంద జేయగా..తొలి సన్నివేశానికి వర ముళ్ళపూడి గౌరవ దర్శకత్వం వహించారు. ర్శకుడు క్రాంతి మాధవ్ మాట్లాడుతూ, ఇదినాకుఐదో చిత్రం. చైతన్యతో రెండో సినిమా.పూర్ణానాయుడు,శ్రీకాంత్ ఈమూవీని నిర్మిస్తున్నారు.ఈ సినిమాతో ఐరా తెలుగులోకి హీరోయిన్‌గా పరిచయం కాబోతోన్నారు. సాఖీ బెంగాలీలో సీరియల్స్ చేశారు. ఈ మూవీతో ఆమె కూడా తెలుగులోకి రాబోతోన్నారు. చైతన్య, పూర్ణతో నాది ఎన్నో ఏళ్ల బంధం. మళ్లీ మళ్లీ ఇది రాని రోజు తరువాత పూర్ణతో ఓ మూవీనిచేయాలి. హిట్స్‌లో ఉన్నప్పుడు చేయను.. బాధల్లో ఉన్నప్పుడు చేస్తానుఅని అన్నారు.అలా నా గత చిత్రం ఫ్లాప్ అయినప్పుడు ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఆ టైంలోనే పూర్ణ వచ్చి సినిమా చేద్దామని అన్నారు. న్యూ ఏజ్ లవ్ స్టోరీగా ఈ చిత్రం రాబోతోంది. అందమైన లొకేషన్లలో భారీగా ఈ మూవీని చిత్రీకరిస్తున్నా మ్మని అన్నారు.హీరో చైతన్య రావు మాట్లాడుతూ, శేయాస్ చిత్ర, పూర్ణానాయుడు బ్యానర్లో పూర్ణా నాయుడు, శ్రీకాంత్ నిర్మాతలుగా క్రాంతి మాధవ్ అన్న దర్శకత్వంలోమూవీని చేస్తు న్నాను. క్రాంతి అన్నతో నాది మూడేళ్ల బంధం. ఆయనతో బ్యాక్ టు బ్యాక్ చిత్రాలు చేస్తున్నాను. 2026లోనే ఆయనతో చేస్తున్న రెండు సినిమాలు రిలీజ్ కానున్నాయి. నాకు మళ్లీ మళ్లీ ఇది రాని రోజు చాలా ఇష్టమైన సినిమా. ఆయనకెంతో ఇష్టమైన దర్శకుడు. ఆయనతో వరుసగా రెండు చిత్రాలు చేస్తుండటం ఆనందంగా ఉంది. ఇంత కంటే ఎక్కువగా నేను ఆ దేవుడ్ని ఏదీ కోరుకోను. 'మయసభ 'ఘాటీ తరువాత ఇంత మంచి సినిమాను చేస్తుండటంఅదృష్టంగా భావి స్తున్నాను నేను ఓ సినిమా చేస్తున్నాను అంటే.. ఏదో ఒకటి కొత్తగా ఉంటుందనే ఆడియెన్స్ నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. ఇదొక న్యూ ఏజ్ లవ్ స్టోరీ. క్రాంతి అన్న చెప్పినకథ నాకుచాలా నచ్చింది.ఐరా, సాఖీలకు ఆల్‌ది బెస్ట్. నాకు అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్ అని అన్నారు. నిర్మాతపూర్ణనాయుడు మాట్లాడుతూ,క్రాంతిని నేను దర్శకుడిగా పరిచయం చేయాలని అనుకున్నాను. కానీ ఇన్నాళ్లకు మా ఇద్దరికీ సమయం కుదిరింది. క్రాంతి చెప్పే కథలంటే నాకుచాలా ఇష్టం శ్రీకాంత్ నాప్రతీ ప్రాజెక్ట్‌లో భాగస్వామి అవుతూనే ఉంటారు. త్వరలోనే మరిన్ని వివరాల్నితెలియ జేస్తామని అన్నారు. హీరోయిన్ మాట్లాడుతూ, నాది బెంగళూరు. ఇంట్లో తెలుగులోనే మాట్లాడుకుంటాం. నేను తెలుగులోనే ఇంట్రడ్యూస్ అవ్వాల్సింది. కానీ తమిళంలో నాపరిచయం జరిగింది. నాకు 'మళ్లీ మళ్లీ ఇది రాని రోజు' అనే చిత్రం చాలా ఇష్టం. నేను ఆమూవీని దాదాపు 20సార్లుచూసిఉంటాను. క్రాంతి నుంచి నాకుఫోన్ రావడంతో చాలా సంతోషించాను. కథ నాకు చాలా నచ్చింది.ఈ ప్రాజెక్ట్‌లో భాగం అవ్వడం నాఅదృష్టం .నాకు అవకాశం ఇచ్చి నిర్మాతలకు థాంక్స్. చైతన్యతో కలిసి నటించడం కోసం ఎదురుచూస్తున్నాను అని అన్నారు.

## దిమంతం"టీజర్ విడుదల



**నూతన చిత్రం** 'దిమంతం" టీజర్‌ను ప్రముఖ దర్శకుడు తేజ విడుదల చేశారు. ఇది ఓ క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.గర్భిణీ మహిళలపై హత్యలుఅనే మూడుతో కథ సాగనుందని టీజర్ సూచిస్తోంది.
ఈ చిత్రానికి రచన, దర్శకత్వం 'సుధాకర్ పాణి' వహించారు. వజ్రయోగి, శ్రేయ భారతి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. నిర్మాత :ప్రశాంత్ టాటా,

సహ నిర్మాత గాయత్రి సౌమ్య గుడిసేవ.

సంగీతాన్ని ఎస్. సుహాస్ సమకూర్చారు.
తేజ మాట్లాడుతూ,"బీజీఎం, విజువల్స్ చాలా ఇంటెన్స్‌గా ఉన్నాయి. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ చాలా బాగా ఉన్నాయి అన్నారు.సినిమా త్వరలో విడుదల కానుంది.మూవీ: దిమంతం మూవీ కాన్సెప్ట్ : సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్.తారాగణం హీరో : వజ్రయోగి హీరోయిన్ : శ్రేయ భర్తీ తదితరులు. టెక్నికల్ టీం : డైరెక్టర్ : సుధాకర్ పాణి,బ్యానర్ : టీఅర్ డ్రీమ్ ప్రొడక్షన్స్: ప్రొడ్యూసర్: ప్రశాంత్ టాటా: సహ నిర్మాత: గాయత్రీ సౌమ్య గుడిసెవా,డీఓపీ : శ్రీనివాస్ విన్నకోట ఎడిటర్: అమర్ రెడ్డి, మ్యూజిక్: ఎస్. సుహాస్,ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్: వీరవల్లి శ్రీనివాస్,ఆర్ట్ డైరెక్టర్ : వీరవల్లి మురళి కృష్ణఫైట్ మాస్టర్స్: రామ కృష్ణ, వెంకట్ కొరియోగ్రాఫర్ : దుర్గేష్ మేనేజర్ :

## నాని 34.విక్టరీ వెంకటేష్ క్లాప్‌తో లాంచ్



**నేచురల్ స్టార్** నాని, స్టైలిష్ డైరెక్టర్ సుజీత్, వెంకట్ బోయనపల్లి, నిహారిక ఎంటర్టైన్మెంట్, యూనానిమస్ ప్రొడక్షన్స్ ప్రతిష్టాత్మక చిత్రం నాని34, విక్టరీ వెంకటేష్ క్లాప్‌తో గ్రాండ్‌గా లాంచ్ మాన్ ఆఫ్‌ది మొమెంట్, వరుస సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్లతో తెలుగు సినిమా ప్రేక్షకులను అలరిస్తున్న వెర్సటైల్ యాక్టర్ నాని, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తన భారీ చిత్రం 34ని అనౌన్స్ చేశారు. ఇది ఒక అంబిషస్ సినీమాటిక్ జర్నీకి ఆరంభం. ఈ పవర్‌ప్యాక్ ప్రాజెక్ట్‌కి ఓజీ మెగా బ్లాక్‌బస్టర్‌తో భారీ విజయాన్ని అందుకున్న స్టైలిష్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్యాషనేట్ ప్రొడ్యూసర్ వెంకట్ బోయనపల్లి (నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్), అలాగే నాని స్వంత నిర్మాణ సంస్థ యూనానిమస్ ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి. ఈ కాంబినేషన్ గ్రాండ్ స్కేల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కి గ్యారంటీ ఇస్తోంది. దసరా శుభ సందర్భంగా ఈ సినిమా లాంచ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఆ వేడుకకు విక్టరీ వెంకటేష్ హాజరై, ఫస్ట్ క్లాప్ కొట్టి బెస్ట్ విషెస్ అందించారు.నాని తండ్రి రాంబాబు ఘంటా కెమెరా స్విచ్ ఆన్ చేయగా, నాని, నిర్మాత వెంకట్ బోయనపల్లి కలిసి స్క్రిప్ట్‌ను దర్శకుడు సుజీత్‌కి అందించారు. ఫస్ట్ షాట్ కి దర్శకులు రాహుల్ సంకృత్యాన్, శ్రీకాంత్ ఒదెల, శౌర్యువ్ కలిసి గౌవర దర్శకత్వం వహించారు.ఈ వేడుకకు దర్శకుడు రామ్ జగదీష్, నిర్మాత సుధాకర్ చెరుకూరితో పాటు పరిశ్రమలోని ప్రముఖులు హాజరయ్యారు.

## దసరా సందర్భంగా రామ్ అబ్బరాజు2 అనౌన్స్‌మెంట్..



ప్రతిష్టాత్మక పాన్‌ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ మరో ఎక్సయిటింగ్ కొత్త ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసింది. హిలేరియస్ బ్లాక్‌బస్టర్ సామజవరగమనను అందించిన తర్వాత కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ శ్రీ విష్ణు, దర్శకుడు రామ్‌అబ్బరాజు మరోసారి ఈ వెంచర్ కోసం జతకడుతున్నారు. ఇది మరింత వైల్డ్‌గా, ఫన్‌గా ఉంటుందని హామీ ఇస్తుంది.'శ్రీ విష్ణు, రామ్ అబ్బరాజు 2' కంప్లీట్ డిఫరెంట్ స్టయిల్‌లో కొత్త కథాంశంతో కూడిన ఫ్రెష్ స్క్రిప్ట్. కాన్సెప్ట్, హైవోల్టేజ్ హ్యూమర్ ఎక్కువగా వుండే కథనంతో, ఈ చిత్రం నాన్‌స్టాప్ వినోదాన్ని అందించబోతోంది .ఈ చిత్రం దసరా శుభ సందర్భంగా ఈరోజు గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ముహూర్తపుసన్నివేశానికి సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ క్లాప్ కొట్టారు. స్క్రిప్ట్‌ను నారా రోహిత్‌తో కలిసి నిర్మాతలకు అందజేశారు. నరేష్, వెన్నెల కిషోర్, సుదర్శన్, దర్శకులు వివేక్ ఆత్రేయ, హసిత్ గోలి కూడా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.సామజవరగమనకి పని చేసిన రైటర్స్ భాను భోగవరపు, నందు సావిరిగణ మరోసారి స్క్రిప్ట్ రాయడానికి చేతులు కలిపారు. వారి సహకారం మరో మెమరబుల్ మూవీని అందించబోతోంది.నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో బలమైన తారాగణం, టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. త్వరలో మేకర్స్ మిగతా వివరాలు తెలియజేస్తారు.

## 'మన శంకర వరప్రసాద్ గారు' ఫస్ట్ సింగిల్ ప్రోమో

మెగాస్టార్ చిరంజీవి తన అప్ కమింగ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్"మనశంకరవప్రసాద్" తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నయనతార కథానాయిక. ఈ ప్రాజెక్ట్‌ను షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్‌తో కలిసి గ్రాండ్ కాన్వాస్‌పై నిర్మిస్తున్నారు. అర్చన గర్వంగా సమర్పిస్తున్నారు.దసరా సందర్భంగా మేకర్స్ ఫస్ట్ సింగిల్ "మీసాల పిల్ల" ప్రోమోను రిలీజ్ చేశారు. ఈ ఆల్బమ్‌ని స్పెషల్ కాన్సెప్ట్ డిజైన్ చేశారు. ప్రతి పాటకీ మెగాఅన్న ప్రిఫిక్స్ జోడించి మెగా గ్రేస్, మెగా స్వాగ్, మెగా మాస్ అంటూ క్యూరియాసిటీ క్రియేట్ చేశారు. ఈ ఐడియాఫ్యాన్స్, మ్యూజిక్ లవర్స్‌ని ఆకట్టుకుంది.
ఈ ఏడాది సంక్రాంతికి సంక్రాంతికి వస్తున్నాం ఆల్బమ్‌తో సంచలనం సృష్టించిన మ్యూజిక్ సెన్సేషన్ భీమ్స్ సిసిరోలియో, ఇప్పుడు మరోసారి పండుగ సందడి క్రియేట్ చేసే చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌తో రాబోతున్నారు.
ఈ ఉదయం రిలీజ్ చేసిన అనౌన్స్‌మెంట్ వీడియోలో అనిల్ రవిపూడి స్టైల్‌లోని సరదా టచ్, అలాగే లెజెండరీ సింగర్ ఉదిత్ నారాయణ్ పాడిన ఫస్ట్ సింగిల్ మీసాల పిల్లని పరిచయం చేశారు. వీడియోలోని క్విర్కీ ప్రెజెంటేషన్ నవ్వులు పంచి మ్యూజిక్ ఫీవర్‌కి స్టేజ్ రెడీ చేసింది.మెగా గ్రేస్ ట్రాక్ ప్రోమోగా వచ్చిన మీసాల పిల్ల ఫ్రెష్‌గా, ఎనర్జిటిక్‌గా, ఫస్ట్ బాల్ కే సిక్స్ కొట్టినట్లుగా ఉంది. నాస్టాల్జియా, మెలొడీ, యూనివర్సల్ అపీల్‌ని కలిపిన ఈ సాంగ్ అందరికీ నచ్చే హిట్ ట్యూన్ అవ్వడం ఖాయం. ఈ చిత్రానికి సమీర్‌రెడ్డి సినిమాటో గ్రాఫర్‌గా, తమ్మిరాజు ఎడిటర్‌గా,ఎఎస్‌ప్రకాష్‌ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. ఎస్. కృష్ణ, జి.ఆది నారాయణ సహరచయితలు.ఎస్.కృష్ణఎగ్జిక్యూటివ్ నిర్మాతగా పనిచేస్తున్నారువ్యవహరిస్తున్నారు.మనశంకరవరప్రసాద్2026లో సంక్రాంతి పండుగ సందర్భంగా థియేటర్లలోకి రానుంది. నటీనటులు: మెగాస్టార్ చిరంజీవి, నయనతార, వీటీవీగణేష్.సాంకేతిక సిబ్బంది:రచన, దర్శకత్వం అనిల్ రావిపూడి నిర్మాతలు : సాహు గారపాటి సుస్మిత, కొణిదెల బ్యానర్లు:షైన్‌స్క్రీన్స్ గోల్డ్ బాక్స్ ఎంటర్టైన్మెంట్స్ సమర్పణ అర్చనసంగీతం: భీమ్స్ సిసిరోలియో డీవోపీ :సమీర్ రెడ్డి ప్రొడక్షన్ డిజైనర్ ఎ.ఎస్. ప్రకాష్‌ఎడిటర్ : తమ్మిరాజు,రచయితలు : ఎస్ కృష్ణ,జిఆది నారాయణ,ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : ఎస్ కృష్ణ,సూపర్‌వైజర్ : నరేంద్ర లోగిసా,లైన్ ప్రొడ్యూసం: నవీన్ గారపాటి:ఎడిషినల్, డైలాగ్స్ : అజ్జు మహంకాళి, తిరుమల నాగ్,చీఫ్ కో డైరెక్టర్:సత్యంబెల్లంకొండవంశీశేఖర్, మార్కెటింగ్: హాష్‌ట్యాగ్ మీడియా .



## 'కామ్రేడ్ కళ్యాణ్' గ్లింప్స్ రిలీజ్

**శ్రీవిష్ణు**, జానకి రావ్ మారెళ్ల, స్కంద వాహన మోషన్ పిక్చర్స్ 'మూవీ టైటిల్'.కామ్రేడ్ కళ్యాణ్', ఇంట్రస్టింగ్ గ్లింప్స్ రిలీజ్‌ఎంటర్టైన్‌మెంట్ కింగ్ శ్రీ విష్ణు తన వెర్సటైల్ పెర్ఫార్మెన్స్, యూనిక్ కథలతో అలరిస్తుంటారు. ప్రతి సినిమాలోనూ హ్యూమర్ వుండేలా చూసుకునే ఆయన తాజా ప్రాజెక్ట్ కూడా అదే రీతిలో ఎంటర్ టైన్మెంట్ అందించబోతున్నారు. 'కామ్రేడ్ కళ్యాణ్' అనే టైటిల్‌తో వస్తున్న ఈ ఫన్‌ఫుల్ యాక్షన్ ఎంటర్టైనర్ ని వెంకట్ ప్రెజెంట్ చేస్తుండగా, జానకిరామ్ మారెళ్ల దర్శకత్వం హిస్తున్నారు. వెంకటకృష్ణ కర్నాటి, సీతాకర్నాటి స్కంద వాహన మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పీ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు.టైటిల్‌ను పరిచయం చేస్తూ విడుదల చేసిన ప్రోమో ఆసక్తికరంగా ఉంది. 1992లో ఆంధ్ర-ఒడిశా సరిహద్దులోని విశాఖ జిల్లా మాడుగుల గ్రామం నేపథ్యంలో సాగే ఈ కథ, రేడియోలో నక్సలైట్ ముప్పు పెరుగుతోందని అనౌన్స్‌చేసే సన్నివేశంతో మొదలవుతుంది. ప్రభుత్వం ఆందోళనలోఉండగా, పోలీసులు,గ్రేహౌండ్స్ టీమ్ ఒక నక్సలైట్ లీడర్ కామ్రేడ్ కళ్యాణ్ ను పట్టుకోవడానికి బయలుదేరతారు. కామ్రేడ్ కళ్యాణ్ కోసం విడుదల చేసిన 5లక్షల రివార్డ్ వాంటెడ్ పోస్టర్‌ను అతడే స్వయంగా అతికించడం ట్విస్ట్. చివరగా శ్రీవిష్ణులుక్‌రివీల్ అవుతూ ప్రోమో ఎంటర్టైనింగ్‌గా ముగుస్తుంది సీరియస్ ప్రీమైస్‌తో మొదలైన ఈ కథలో హ్యూమర్ ప్రధాన పాత్ర పోషించనుంది. యాక్షన్, పొలిటికల్ టెన్షన్, పోలీస్ క్రాక్‌డౌన్ మధ్య రొమాన్స్,కామెడీ సన్నివేశాలతో కలిపి కామ్రేడ్ కల్యాణయాక్షన్‌కామెడీ జానర్‌కు కొత్త టచ్‌ను ఇవ్వనుంది.ఈ సినిమాలో శ్రీ విష్ణు డ్యుయల్ రోల్స్‌లో కనిపించనున్నారు.ఆయనలుక్ స్టైలిష్‌గా, ఇంట్రెస్టింగ్‌గా వుంది. హీరోయిన్‌గా మహిమానంబియర్ నటిస్తుండగా, రాధికా శరత్‌కుమార్, షైన్ టామ్ చాకో, ఉపేంద్ర లిమయే కీలక పాత్రలు చేస్తున్నారు.సాయి శ్రీరామ్‌విజువల్స్ చిత్రానికి ప్రత్యేకతను తీసుకువస్తుంటే, విజయ్ బుల్గానిన్ అందిస్తున్న బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఎమోషన్, యాక్షన్ ని మరింత ఎలివేట్ చేస్తోంది. చోటా కె ప్రసాద్ ఎడిటర్, ప్రస్తుతం చిత్రీకరణ సగానికి చేరుకుంది, టీమ్ ఫుల్ స్పీడ్‌లో ముందుకువెళ్తోంది.తారాగణం: శ్రీవిష్ణు,మహిమానంబియార్, రాధికశరత్ కుమార్, షైన్‌టామ్ చాకో, ఉపేంద్రలిమాయే.సాంకేతికసిబ్బంది:దర్శకత్వం:జానకిరామ్‌మారెళ్లసమర్పణ:కోనవెంకట్‌నిర్మాతలు: వెంకటకృష్ణ కర్నాటి,సీతా కర్నాటి.



## అభిరామ్ చిత్రం ప్రారంభం



**అనురాధ దేవి** సమర్పణలో శ్రీ సాయి శోభనాచల పిక్చర్స్ తొలి చిత్రం షూటింగ్ విజయదశమిరోజు హైదరాబాద్‌లో నిరాడంబరంగా ప్రారంభమయ్యింది.ఫిలింనగర్‌లోని సంస్థ కార్యాలయంలో దేవుడి పై తీసిన ముహూర్తపు షాట్ కు కళారత్న భగీరథ కెమెరా స్విచ్ ఆన్ చెయ్యగా, హీరో అభిరామ్ క్లాప్ ఇచ్చారు, సినిమా స్క్రిప్టును సమర్పకురాలు ఎన్. ఆర్. అనురాధాదేవి అందించారు.పూజా కార్యక్రమాన్ని ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు నిర్వహించారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ దీపావళి తరువాత మొదలవుతుందని నిర్మాత అభిరామ్ రెడ్డి దాసరి చెప్పారు.ఈ సినిమా లవ్, థ్రిల్లర్ గా రూపొందుతుందని, ఈ తరానికి నచ్చే కథ తో నిర్మిస్తున్నామని, త్వరలోనే మిగతా నటీనటులను ఎంపిక చేస్తామని చెప్పారు.ఈ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం: అభిరామ్ రెడ్డి దాసరి, ఛాయాగ్రహణం: విజయ భాస్కర్ సద్దాల, సహ దర్శకుడు: సాయి, సంగీతం: మంత్ర ఆనంద్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: నారాయణ రాజు ఎస్. బి, కూర్పు: కోటగిరి వెంకటేశ్వర రావు,నిర్మాత: అభిరామ్ రెడ్డి దాసరి. ఇంకా పేరు నిర్ణయించని ఈ ప్రేమ కథా చిత్రాన్ని సీనియర్ నిర్మాత అనురాధా దేవి సమర్పిస్తున్నారు.

## ధనుష్ సినిమాకి 2వ రోజు స్ట్రాంగ్ వసూళ్లు!


**కోలీవుడ్** స్టార్ నటుడు ధనుష్ హీరోగా నిత్య మీనన్, షాలిని పాండే హీరోయిన్స్ గా ధనుష్ నే దర్శకత్వంలో తెరకెక్కించిన క్లీన్ ఫ్యామిలీ ఎమోషనల్ చిత్రమే 'ఇడ్లీ కడై'. తెలుగులో ఇడ్లీ కొట్టుగా రిలీజ్ అయ్యిన ఈ సినిమా మంచి ఎమోషన్స్ తో డీసెంట్ డే 1 ని తెలుగులో అందుకుంది. కానీ తెలుగు కంటే తమిళ్‌లో ఈ సినిమా బాగా పెర్ఫామ్ చేస్తుందని తెలుస్తుంది. డే 1 కే తమిళ నాట 11 కోట్ల మేర గ్రాస్ వస్తే ఇపుడుడే2కిమరింతబెటర్ వసూళ్లు వచ్చినట్టుగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. దీనితో ఇడ్లీ కడై తమిళ్ వెర్షన్ లో మాత్రం మంచి రన్ నే చూసేలా ఉందని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి జీవీప్రకాష్‌సంగీతంఅందించగాఆకాష్ బాస్కరన్, ధనుష్‌లునిర్మాణం వహించారు. అలాగేఅరుణ్ విజయ్, సత్యరాజ్, రాజ్ కిరణ్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటించారు.



## భారత్‌పై ఒత్తిడితెస్తే

# అమెరికాకే నష్టం

### వాణిజ్యసదస్సులో పుతిన్ హెచ్చరిక



**మాస్కో, అక్టోబరు 3:** రష్యాతో ఇంధన వాణిజ్యం తగ్గించుకోవాలంటూ భారత్‌పై అమెరికా తెస్తున్న ఒత్తిడిపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. భారత్ ఎన్నటికీ బయటి శక్తుల ఒత్తిళ్లకు తలొగ్గదని, అలాంటి అవమానాన్ని ఎప్పటికీ సహించదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో అమెరికా వెనక్కి తగ్గకపోతే ఆ దేశ ఆర్థిక వ్యవస్థకే భారీ నష్టం తప్పదని గట్టిగా హెచ్చరించారు. రష్యాలోని సోచి నగరంలో జరిగిన వాల్దాయ్ అంతర్జాతీయ చర్చా వేదికలో పుతిన్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సమావేశానికి భారత్ సహా 140 దేశాల నుంచి భద్రతా, భౌగోళిక రాజకీయ నిపుణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పుతిన్ మాట్లాడుతూ భారత్‌తో మాకు ఎలాంటి సమస్యలు లేవు, ఎటువంటి ఉద్రిక్తతలు తలెత్తలేదు. ప్రధాని నరేంద్ర మోదీ నా స్నేహితుడు. ఆయన నాయకత్వంలో భారత్ ఎవరి ఒత్తిళ్లకూ లొంగదు. అమెరికా మాట విని రష్యా నుంచి ఇంధనం కొనడం ఆపేస్తే భారత్ దాదాపు 9 నుంచి 10 బిలియన్ డాలర్ల వరకు నష్టపోవాల్సి వస్తుందని వివరించారు. అమెరికా చర్యలు ఆ దేశానికే నష్టం కలిగిస్తాయని పుతిన్ హెచ్చరించారు. రష్యా వాణిజ్య భాగస్వాములపై అధిక సుంకాలు విధిస్తే, ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగిపోతాయని అన్నారు. ఇది అమెరికా ఫెడరల్ రిజర్వ్‌పై ఒత్తిడి పెంచి, వడ్డీ రేట్లను అధికంగా ఉంచేలా చేస్తుందని, తద్వారా అమెరికా ఆర్థిక వ్యవస్థ మందగిస్తుందని విశ్లేషించారు. భారత్ భారీగా ముడి చమురును దిగుమతి చేసుకోవడం వల్ల ఏర్పడిన వాణిజ్య అసమతుల్యతను సరిచేసేందుకు చర్యలు తీసుకుంటామని పుతిన్ హామీ ఇచ్చారు. భారత్ నుంచి వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాలను అధికంగా కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు. డిసెంబర్ నెలలో జరగనున్న తన భారత పర్యటన కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు పుతిన్ పేర్కొన్నారు. అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ నీతిని పుతిన్ ఎండగట్టారు. అణు విద్యుత్ కోసం అమెరికాకు పెద్ద మొత్తంలో ఇంధనం అవసరం. వారికి యురేనియం సరఫరా చేస్తున్న దేశాల్లో రష్యా రెండో స్థానంలో ఉంది. ఓ వైపు మా నుంచి యురేనియం కొనుగోలు చేస్తూ, మరోవైపు ఇంధన వాణిజ్యం విషయంలో భారత్‌పై ఒత్తిడి తేవడం అమెరికా ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన విమర్శించారు.



గాంధీజయంతి సందర్భంగా ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లో మహాత్మునిసమాధివద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము



మాజీప్రధానిలాల్‌బహదూర్‌శాస్త్రి జయంతిసందర్భంగా ఢిల్లీలోనివిజయ్‌ఘాట్‌వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోదీ

# సర్‌క్రీక్ వైపు కన్నెత్తితే ఖబడ్దార్!



### పాక్‌ను హెచ్చరించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

### కరాచీ దద్దరిల్లుతుందని వార్నింగ్

**న్యూఢిల్లీ, అక్టోబర్ 3:** పాకిస్తాన్ సర్ క్రీక్ వద్ద దుస్సాహసాలకు పాల్పడితే కరాచీ ప్రాంతం దద్దరిల్లుతుందని దసరా నాడు రాజ్‌నాథ్‌సింగ్ హెచ్చరించడం సంచలనం సృష్టించింది. రక్షణ మంత్రి వద్ద ఏ సమాచారం లేకుండా అలా మాట్లాడరన్నది సుస్పష్టం. గత చరిత్రను పరిశీలిస్తే పాక్ ఇక్కడ దుస్సాహసాలకు పాల్పడిన చరిత్ర ఉంది. ఇదొక్కటే కాదు గుజరాత్‌లోని జునాగఢ్‌పై కూడా పాక్ కన్నేసింది. పాకిస్తాన్‌కు 1965 నాటికి అమెరికా కూటమి సెంటో ఆశీస్సులతో అత్యాధునిక ఎఫ్ - 86 ఎఫ్ సేబర్ జెట్లు, ఎం47, ఎం48 పట్టాన్ ట్యాంక్‌లు సహా పలు ఆయుధాలను సమకూర్చుకొంది. మరోవైపు భారత్ తీవ్రమైన కరవు, 1962లో చైనాతో యుద్ధంలో ఎదురుదెబ్బలతో ఇబ్బంది పడుతోంది. దీంతో తన అత్యాధునిక ఆయుధాలు వాడి భారత్ భూభాగాలను ఆక్రమించాలనే దుర్బుద్ధి పుట్టింది. తొలుత భారత్ శక్తిని అంచనా వేయడానికి ఓ పరీక్షలాగా 1965 ఏప్రిల్‌లో ఆపరేషన్ డిజర్ట్ హాక్ పేరిట రాణ్ ఆఫ్ కచ్‌లోకి పాక్ దళాలు దూసుకొచ్చాయి. భారత్ సైన్యం భీకరంగా ఎదురు దాడి చేసింది. చివరికి యుకే మధ్యవర్తిత్వంతో యథాతథస్థితిని నెలకొల్పారు. ఆ తర్వాత కొన్ని నెలలకే ఆపరేషన్ జిబ్రాల్టర్ పేరిట కశ్మీర్‌ను ఆక్రమించుకొనేందుకు దాడి చేసి ఘోరంగా పరాజయం పాలైంది. కానీ ఈ యుద్ధంలో రాణ్ ఆఫ్ కచ్ వద్ద గుజరాత్ ముఖ్య మంత్రి బల్వంత్‌రాయ్ మెహతా ప్రయాణిస్తున్న బీచ్‌క్రాఫ్ట్ విమానాన్ని పాక్ జెట్‌లు కూల్చేశాయి. సర్‌క్రీక్‌పై పాకిస్తాన్ ఎప్పటి నుంచో కన్నేసింది. ఆ దేశ నౌకాదళానికి చెందిన బ్రెగ్వేట్ అట్లాంటిక్ విమానం 1999లో సరిహద్దులు దాటి సర్‌క్రీక్‌పై ప్రయాణించింది. నాడు భారత్‌కు చెందిన మిగ్ - 21 జెట్ దానిని కూల్చేసింది. ఈ ఘటనలో 16 మంది పాక్ నేవీ అధికారులు మరణించారు. కార్గిల్ ముగిసిన కొన్ని నెలల్లోనే ఈ ఘటన చోటు చేసుకోవడం ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఆ తర్వాత పాక్ మెరైన్ యూనిట్లను ఇక్కడికి తరలించింది. అదే ఏడాది భారత మిగ్‌పై ఓ క్షిపణిని ప్రయోగించింది. కానీ నాడు మన జెట్ దానిని సురక్షితంగా తప్పించుకొంది. 2020లో గుజరాత్‌లోని జునాగఢ్ కూడా తమదే అంటూ పాక్ కొత్త వాదనను తెర పైకి తెచ్చింది. దీనికి అనుకూలంగా నాటి ఇమ్రాన్ సర్కార్ తమ దేశ మ్యాప్‌లో ఆ ప్రాంతాన్ని చూపించడం మొదలుపెట్టింది. స్వాతంత్ర్యం లభించిన కొత్తల్లో జునాగఢ్ సంస్థానాన్ని తమలో విలీనం చేసుకోవాలని పాక్ తీవ్రంగా ప్రయత్నించిన విషయం తెలిసిందే. 2019 నుంచి పాక్ సర్‌క్రీక్ వద్ద భారీగా సైనిక మోహరింపులు చేపడుతోందని వీటిల్లో ఇన్‌ఫ్రాంటీ, యాంఫిబియస్ బెటాలియన్లు, నిఘా కోసం కోస్టల్ డిఫెన్స్ బోట్లు, ఎయిర్ డిఫెన్స్ యూనిట్లు వంటి వాటిని ఇక్కడికి తరలించింది. గుజరాత్ రాష్ట్రంలో సర్‌క్రీక్ రేఖ 96 కి.మీ. పొడవు, 1 - 3 కిలోమీటర్లు వెడల్పుతో వివాదాస్పద సరిహద్దు రేఖగా ఉంది.

## ఆ కత్తిపై ట్రంప్ కన్ను.. కాదన్నందుకు ఉద్యోగిపై వేటు!

**వాషింగ్టన్, అక్టోబరు 3:** అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి పదవిలోకి వచ్చాక.. తాను అనుకొన్నది జరగకపోతే అస్సలు ఊరుకోవడం లేదు. దీనికి సంబంధించి తాజాగా మరో ఉదాహరణ వెలుగులోకి వచ్చింది. ఆయన కన్ను ఓ మ్యూజియంలోని పురాతన కత్తిపై పడింది. దానిని ఐరోపాలోని ఓ రాజుకు బహూకరించాలనుకొని.. కత్తి పంపించమని ఆ మ్యూజియంకు కబురుపెట్టారు. ఆ మ్యూజియం నిర్వాహకుడు అది అమెరికా చారిత్రక సంపద అని, తాను ఇవ్వనని తేల్చిచెప్పాడు. అంతే.. ఉద్యోగంలో ఉంటావా.. పీకిపారేయాలా అని ట్రంప్ కార్యవర్గం నుంచి ఫోనొచ్చింది. అయినా సరే నిర్వాహకుడు ఆ కత్తి కోసం తన ఉద్యోగాన్నే వదులుకొన్నాడు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెల బ్రిటన్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి రాజు చార్లెస్‌కు బహూకరించేందుకు ప్రెసిడెంట్ డ్వైట్ డి ఐసన్‌హోవర్ లైబ్రరీ అండ్ మ్యూజియంలో పురాతన ఖడ్గాల కలెక్షన్ నుంచి ఒక దానిని రాజుకు ఇవ్వాలని భావించారు. దీంతో విదేశాంగ శాఖ రంగంలోకి దిగి ఆ కత్తిని అప్పగించాలని కోరింది. వాస్తవానికి ఆయన కోరిన ఖడ్గం ఐసన్‌హోవర్‌కు 1947లో బహుమతిగా లభించింది. అప్పట్లో ఆయన అమెరికాకు చీఫ్ ఆఫ్ ది ఆర్మీగా పనిచేసేవారు. అప్పటి హాలెండ్ రాణి విల్‌హెల్మిన దానిని బహూకరించారు. దీంతో ఆ ఖడ్గాన్ని ట్రంప్‌నకు అప్పగించేందుకు లైబ్రరీ నిరాకరించింది. అది అమెరికా ప్రజల ఆస్తి అని తేల్చిచెప్పింది. దీంతో చేసేది లేక.. ట్రంప్ అలాంటి ఖడ్గం నమూనాను బ్రిటన్ రాజు చార్లెస్‌కు బహూకరించారు. ఆ పర్యటనను ముగించి తిరిగివచ్చాక సదరు లైబ్రరీ డైరెక్టర్ టోడ్ ఆరింగ్టన్‌కు వేధింపులు మొదలయ్యాయి. ట్రంప్ కార్యవర్గానికి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసినట్లు ఆయనపై ఆరోపణలు చెలరేగాయి. దీనిని ఆరింగ్టన్ ఖండించారు.

# టొమాటో వైరస్

## మధ్యప్రదేశ్‌లో వెలుగులోకి

### 200పైగా కేసులు నమోదు - బాధితుల్లో చిన్నారులే అధికం



**భోపాల్, అక్టోబర్ 3:** మధ్యప్రదేశ్‌లో టొమాటో వైరస్ అనే కొత్త వ్యాధి వెలుగుచూసింది. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 200కు పైగా కేసులు నమోదయ్యాయి. వైరస్ బాధితుల్లో అత్యధికులు చిన్నారులే కావడంలో ఆందోళనకు గురిచేస్తోంది. తొలుత ఆగస్టులో భోపాల్, ఇండోర్, జబల్‌పూర్‌లో వైరస్ వెలుగుచూడగా, తాజాగా రెండు నెలల్లోనే వందల మందికి వైరస్ సోకినట్లు వైద్యాధికారులు తెలిపారు. వైరస్ సోకిన వారి చేతులు, పాదాలు, అరికాళ్లు, మెడ కింద, నోటిలో ఎర్రటి దద్దుర్లు కనిపిస్తాయి. తర్వాత అవి బొబ్బలుగా మారుతున్నాయి. చిన్నారుల్లో దురద, మంట, నొప్పిగా అనిపించడంతోపాటు జ్వరం, గొంతునొప్పి లక్షణాలు కనిపిస్తాయి. ఈ వైరస్‌ను 'హ్యాండ్ ఫుట్‌మోత్ డిసీజ్' (హెచ్‌ఎఫ్‌ఎండీ) రకంగా గుర్తించారు. ముఖ్యంగా 6 నుంచి 13 సంవత్సరాల వయసున్న పిల్లలలో ఈ వ్యాధి ప్రభావం అధికంగా కనిపిస్తుండగా, రాష్ట్రవ్యాప్తంగా 50కి పైగా పాఠశాలల్లో క్లస్టర్ కేసులుగా ఇది బయటపడింది. హెచ్‌ఎఫ్‌ఎండీ మామూలు సమస్యేనని, పెద్దగా ఆందోళన పడాల్సిన పనిలేదని వైద్యులు చెబుతున్నారు. వారం, పది రోజుల్లో దానంతటదే తగ్గిపోతుంది. దీనికి కారణమయ్యే వైరస్ చాలా వరకు మల విసర్జన తర్వాత చేతులు సరిగా కడుక్కోకపోవడం, పరిశుభ్రత పాటించకపోవడం వల్ల వ్యాపిస్తుంది. ఇది సోకినవారు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వెలువడే తుంపర్లతోనూ ఒకరి నుంచి మరొకరికి సోకుతుంది. లాలాజలం వంటి శరీర స్రావాలతోనూ సంక్రమిస్తుంది. వైరస్ సోకిన 3-6 రోజుల్లో లక్షణాలు బయటపడతాయి.

## డ్రగ్‌స్మగ్లర్లను ఉగ్రవాదులుగానే పరిగణిస్తామన్న యుఎస్

**న్యూయార్క్, అక్టోబరు 3:** మాదకద్రవ్యాల ముఠాలతో (డ్రగ్స్ కార్టెల్స్) తాము ఒక అంతర్జాతీయేతర సాయుధ సంఘర్షణలో ఉన్నామని అమెరికా ప్రకటించింది. ఈ మేరకు ట్రంప్ ప్రభుత్వం తమ దేశ కాంగ్రెస్‌కు అధికారికంగా తెలియజేసింది. డ్రగ్స్ ముఠాలను ఉగ్రవాద సంస్థలుగా పరిగణిస్తున్నామని, వాటిపై సైనిక చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఈ నిర్ణయం అమెరికాలోనూ, అంతర్జాతీయంగానూ తీవ్ర చర్చకు దారితీసింది. గత నెల కరీబియన్ సమీపంలోని అంతర్జాతీయ జలాల్లో అమెరికా సైనిక దళాలు మూడు పడవలను ముంచివేశాయి. వెనిజులా నుంచి వస్తున్నట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ పడవలపై జరిపిన దాడిలో 17 మంది మరణించారు. మరణించిన వారిని చట్టవిరుద్ధ పోరాట యోధులుగా అభివర్ణించిన అమెరికా, తమ చర్యలను ఆత్మరక్షణగా సమర్థించుకుంది. వైట్ హౌస్ విడుదల చేసిన ఒక మెమో ప్రకారం, ఈ డ్రగ్స్ ముఠాలు దేశ సరిహద్దులు దాటి పశ్చిమార్ధ గోళం అంతటా అమెరికాపై నిరంతర దాడులకు పాల్పడుతున్నాయని, అందుకే వీటిని ఉగ్రవాద సంస్థలుగా గుర్తించామని పేర్కొంది.

## శబ్దంకంటే ఐదురెట్లు వేగంతో 'ధ్వని' హైపర్‌సోనిక్ క్షిపణి

### డిఆర్‌డిఒ పరీక్షలు విజయవంతం

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** భారత రక్షణ రంగంలో మరో సంచలనం రాబోతోంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన బ్రహ్మోస్ క్షిపణిని మించిపోయే అత్యంత శక్తిమంతమైన ఆయుధాన్ని భారత్ సిద్ధం చేస్తోంది. 'ధ్వని' అనే పేరుతో దేశీయంగా అభివృద్ధి చేస్తున్న ఈ హైపర్‌సోనిక్ గ్లైడ్ వెహికల్ పరీక్షలను ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేసేందుకు రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) వేగంగా అడుగులు వేస్తోంది. 'ధ్వని' క్షిపణి ధ్వని వేగం కన్నా ఐదారు రెట్లు అధిక వేగంతో ప్రయాణిస్తుంది. దీని వేగం గంటకు సుమారు 7 వేల కిలోమీటర్లకు పైగా ఉంటుందని అంచనా. ఈ అసాధారణ వేగం 1500 నుంచి 2000 కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్యాలను కూడా ఇది అత్యంత కచ్చితత్వంతో ఛేదించగలదు. నిమిషాల వ్యవధిలోనే శత్రు స్థావరాలను ధ్వంసం చేసే సత్తా ఈ కొత్త అస్త్రానికి ఉంది. ఈ క్షిపణి ప్రత్యేకత కేవలం దాని వేగమే కాదు, ప్రయాణ మార్గంలో దిశను మార్చుకోగల సామర్థం కూడా వుంది. ఈ కారణంగా శత్రు దేశాల గగనతల రక్షణ వ్యవస్థలు దీనిని గుర్తించి, అడ్డుకోవడం దాదాపు అసాధ్యమని నిపుణులు చెబుతున్నారు. సాధారణ క్రూయిజ్ క్షిపణుల్లా కాకుండా, దీనిని ముందుగా ఒక రాకెట్ బూస్టర్ సాయంతో అత్యంత ఎత్తుకు పంపిస్తారు. అక్కడ బూస్టర్ నుంచి విడిపోయిన ధ్వని గ్లైడ్ వెహికల్, సెమీబాలిస్టిక్ మార్గంలో హైపర్‌సోనిక్ వేగంతో లక్ష్యం వైపు దూసుకెళ్తుంది. ఇది రాడార్ల కంట పడకుండా ఉండేందుకు దోహదపడుతుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఎయిర్‌ఫ్రేమ్ ఏరోడైనమిక్స్, అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునే థర్మల్ మేనేజ్‌మెంట్, స్క్రామ్‌జెట్ ఇంజిన్ పనితీరు వంటి కీలకమైన ప్రాథమిక పరీక్షలను డీఆర్‌డీఓ ఇప్పటికే విజయవంతంగా పూర్తి చేసింది. ఈ నేపథ్యంలోనే పూర్తిస్థాయి పరీక్షలకు సన్నద్ధమవుతోంది. ఈ ప్రయోగం విజయవంతమైతే, హైపర్‌సోనిక్ టెక్నాలజీ కలిగిన అమెరికా, రష్యా, చైనా వంటి అగ్రరాజ్యాల సరసన భారత్ కూడా సగర్వంగా నిలుస్తుంది.

## సంక్షిప్తంగా..

### పిల్లల దగ్గుమందులో కలుషిత ఆనవాళ్లు లేవు: ఔషధ నియంత్రణ సంస్థ

**ఇండోర్, అక్టోబరు 3:** రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో పెద్దలకు వాడే దగ్గు సిరప్‌ను ఇవ్వడంతో 11 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోగా, పలువురు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.పిల్లలకు ఇచ్చిన దగ్గు మందులో ఎటువంటి కలుషిత ఆనవాళ్లు లేవని ఔషధ నియంత్రణ సంస్థకు చెందిన అధికారులు వెల్లడించారు. ఇప్పటి వరకు నిర్వహించిన పరీక్షల్లో ఎలాంటి కలుషిత ఆనవాళ్లు గుర్తించలేదని అధికార వర్గాలు వెల్లడించాయి. సాధారణంగా అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో జనరిక్ దగ్గు సిరప్‌ను సరఫరా చేస్తారని, దానిపై తాము తాజాగా పరీక్షలు నిర్వహించామని తెలిపాయి. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, ఈ సిరప్‌ను జైపూర్‌కు చెందిన కేసన్స్ అనే ఔషధ సంస్థ తయారు చేస్తోందని అధికార వర్గాలు వెల్లడించాయి. గత రెండేళ్లుగా ఈ సిరప్‌కు చేసిన నాణ్యతా పరీక్షల్లో 40 నమూనాలు విఫలమైనట్లు గుర్తించిన అధికారులు తాత్కాలికంగా నిషేధం విధించారు.

### అమెరికా వర్సిటీలకు ఇండో అమెరికన్ల విరాళాలు!

**వాషింగ్టన్, అక్టోబరు 3:** ఇండోఅమెరికన్లు అమెరికాలోని విశ్వవిద్యాలయాలకు భారీగా విరాళాలు అందచేస్తున్నారు.విదేశీ విద్యార్థులను చేర్చుకోవడంపై అమెరికా అధ్యక్షుడు అక్కడి వర్సిటీలపై విధిస్తున్న ఆంక్షలకు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇందుకు సంబంధించి ఇండియాస్పోరా సంస్థ, బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ సంయుక్తంగా 2024 ఇంపాక్ట్ రిపోర్ట్ పేరుతో ఈ నివేదికను రూపొందించాయి. అమెరికా ఉన్నత విద్యావ్యవస్థను భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో భారతీయుల విరాళాలు ఏ విధంగా తోడ్పడుతున్నాయో ఈ నివేదిక వివరిస్తుంది. తమ కెరీర్ ప్రారంభానికి తోడ్పాటునందించిన కళాశాలల అభివృద్ధికి



అనేకమంది ఇండోఅమెరికన్లు విరాళాల రూపంలో సహాయం చేస్తున్నారని ఇండియాస్పోరా ఛైర్మన్ ఎంఆర్ రంగస్వామి తెలిపారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో వారు విరాళాలు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## దుర్గామాత విగ్రహ నిమజ్జనంలో అపశ్రుతి

### ప్రమాదంలో 11 మంది దుర్మరణం

**భోపాల్; అక్టోబరు 3:** మధ్యప్రదేశ్‌లో దుర్గామాత విగ్రహ నిమజ్జన వేడుకల సందర్భంగా జరిగిన ఘోర ప్రమాదం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘటనలో 8 మంది చిన్నారులతో సహా మొత్తం 11 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరు గల్లంతయ్యారు. పండుగ పూట జరిగిన ఈ దుర్ఘటనతో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఖండ్వా జిల్లాలోని పంధానా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జమ్లి గ్రామంలో అత్యంత దారుణమైన ప్రమాదం చోటుచేసుకుంది. అర్దా, జమ్లి గ్రామాలకు చెందిన సుమారు 25 మంది భక్తులు దుర్గా మాత విగ్రహంతో ట్రాక్టర్‌ట్రాలీలో నిమజ్జనం కోసం బయలుదేరారు. మార్గ మధ్యంలో ఓ ఇరుకైన కల్వర్టును దాటు తుండగా, అధిక బరువు కారణంగా ట్రాక్టర్ అదుపుతప్పి పక్కనే ఉన్న చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 11 మృతదేహాలను వెలికితీయగా, వారిలో 8 మంది చిన్నారులే ఉండటం అందరినీ కలచివేసింది. సమాచారం అందుకున్న వెంటనే జిల్లా కలెక్టర్, ఎస్పీ ఇతర ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. చెరువులో మునిగిపోయిన ట్రాలీని బయటకు తీసేందుకు పొక్లెయిన్‌ను ఉపయోగించారు. గల్లంతైన వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

## రాహుల్ వ్యాఖ్యలు భారత్ ప్రజాస్వామ్యంపై దాడి వంటివే!

### తీవ్రస్థాయిలో విరుచుకుపడిన బిజెపి



**న్యూఢిల్లీ, అక్టోబర్ 3:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విదేశీ పర్యటన మరోసారి రాజకీయ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. కొలంబియాలో ఆయన చేసిన వ్యాఖ్యలు భారత ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని, దేశ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నమని బిజెపి తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. అధికారం చేజిక్కించుకోలేకపోతున్నామన్న నైరాశ్యంతోనే రాహుల్ దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తింది. కొలంబియా పర్యటనలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ బ్రిటిషర్లు దేశభక్తుల ప్రాణాలు తీసినా, భారత స్వాతంత్ర్య సమరయోధులు హింసాత్మకంగా స్పందించలేదు అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యను బిజెపి తీవ్రంగా తప్పుపట్టింది. ఇలాంటి మాటలతో మంగళ్‌పాండే, భగత్‌సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి విప్లవ వీరుల త్యాగాలను రాహుల్ అవమానించారని కమలం నేతలు మండిపడ్డారు. దేశం కోసం ప్రాణాలర్పించిన యోధులను కించపరచడం సరికాదని హితవు పలికారు. బిజెపి సీనియర్ నేత రవిశంకర్ ప్రసాద్ ఈ విషయంపై ఘాటుగా స్పందించారు. 'భారత్‌లో సంపూర్ణ ప్రజాస్వామ్యం ఉంది. అందుకే మీరు దేశమంతా తిరుగుతూ ప్రధాని మోడీపై తప్పుడు ఆరోపణలు చేయగలుగుతున్నారు. కానీ విదేశాలకు వెళ్లి ప్రజాస్వామ్యం లేదనడం సిగ్గుచేటు. దేశాన్ని అవమానిస్తే, ఇప్పుడున్న సీట్లు కూడా ప్రజలు గెలిపించరనే విషయాన్ని రాహుల్ గుర్తుంచుకోవాలి అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీకి అధికారం కావాలని, ఓట్లు రావడం లేదనే అక్కసుతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ బిజెపి శాఖ కూడా రాహుల్ వ్యాఖ్యలను ఖండించింది.

## యూట్యూబర్ ముసుగులో పాక్‌కు రహస్యాలు చేరవేత



### అదుపులోకి తీసుకున్న హర్యానా పోలీసులు

**చండీగఢ్, అక్టోబరు 3:** యూట్యూబర్ ముసుగులో దేశ రహస్యాలను శత్రుదేశానికి చేరవేస్తున్నాడనే సంచలన ఆరోపణలతో ఒక వ్యక్తిని హర్యానా పోలీసులు అరెస్ట్ చేశారు. పాకిస్థాన్ గూఢచార సంస్థ ఐఎస్‌ఐకి కీలక సమాచారం అందిస్తున్నాడనే పక్కా ఆధారాలతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. కొన్ని రోజుల క్రితం ఇదే తరహా ఆరోపణలతో మరో వ్యక్తిని అరెస్ట్ చేయగా, విచారణలో ఈ యూట్యూబర్ పేరు బయటకు రావడం కలకలం రేపుతోంది. హర్యానాలోని పల్వల్ జిల్లా, హథిన్ ప్రాంతంలోని కోట్ గ్రామానికి చెందిన వసీం అక్రమ్ అనే వ్యక్తి ఈ గూఢచర్యానికి పాల్పడ్డాడు. స్థానికంగా తన తండ్రికి ఆసుపత్రి నిర్వహణలో సాయం చేస్తూ, మేవాత్ ప్రాంత చరిత్ర, సంస్కృతిపై ఒక యూట్యూబ్ ఛానల్ నడుపుతున్నాడు. ఇదే కేసులో సెప్టెంబర్ 26న అరెస్టయిన తౌఫీక్ అనే మరో నిందితుడు ఇచ్చిన సమాచారం ఆధారంగా సీఐఏ పోలీసులు వసీంను అరెస్ట్ చేశారు. 2021లో పాకిస్థాన్ వీసా కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు ఢిల్లీలోని పాక్ హై కమిషన్ సిబ్బందితో వసీంకు పరిచయం ఏర్పడినట్లు దర్యాప్తులో తేలింది. అప్పటి నుంచి డానిష్ అనే పాక్ అధికారితో వాట్సాప్, ఇతర ఇంటర్నెట్ కాలింగ్ యాప్‌ల ద్వారా నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. దాదాపు నాలుగేళ్లుగా ఐఎస్ఐ ఏజెంట్లతో టచ్‌లో ఉంటూ సున్నితమైన సమాచారాన్ని చేరవేసినట్లు పోలీసులు ఆరోపిస్తున్నారు. ఒక పర్యటనలో వారికి సిమ్ కార్డును కూడా అందించినట్లు తేలింది. వసీం ఫోన్‌ను తనిఖీ చేయగా, పాక్ అధికారులతో జరిపిన వాట్సాప్ చాటింగులు లభించాయి. డిలీట్ చేసిన కొన్ని మెసేజ్‌లను తిరిగి పొందేందుకు సైబర్ నిపుణులు ప్రయత్నిస్తున్నారు. అయితే, ఈ ఆరోపణలను వసీం కుటుంబ సభ్యులు ఖండిస్తున్నారు. తమ కుమారుడు ఎప్పుడూ పాకిస్థాన్‌కు వెళ్లలేదని, కేవలం యూట్యూబ్ ఛానల్, ఆసుపత్రి పనులు మాత్రమే చూసుకుంటాడన్నారు.

### అఫ్ఘాన్ విదేశాంగ మంత్రి వచ్చేవారం భారత్ రాక

**కాబూల్, అక్టోబరు 3:** అఫ్ఘానిస్థాన్ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీ త్వరలో భారత్‌లో పర్యటించనున్నారు. ఆయనపై ఉన్న అంతర్జాతీయ ప్రయాణ నిషేధం మినహాయింపునకు యుఎన్ ఆంక్షల కమిటీ అంగీకారం తెలపడంతో.. వచ్చే వారమే ముత్తఖీ భారత్‌కు రానున్నట్లు తెలిసింది. 2021లో అఫ్ఘానిస్థాన్‌లో అధికారం చేపట్టిన తర్వాత తాలిబన్ మంత్రి భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. కాగా, ముత్తఖీ గత నెలలోనే భారత్‌లో పర్యటించాలని అనుకున్నారు. అయితే, ఆయనపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి విధించిన ఆంక్షలు కొనసాగుతున్న విషయం తెలిసిందే.

ఆయన విదేశీ పర్యటనలపూ కూడా నిషేధం ఉంది. విదేశాలకు వెళ్లేందుకు ప్రత్యేక మినహాయింపులు అవసరం. దీంతో భారత్ పర్యటనకు తనకు మినహాయింపు ఇవ్వాలని కోరగా.. అందుకు ఆంక్షల కమిటీ ఒప్పుకోలేదు. దీంతో ఆ పర్యటన రద్దయింది. ఇప్పుడు ఆయన విజ్ఞప్తి మేరకు అంతర్జాతీయ ప్రయాణ ఆంక్షల నుంచి తాత్కాలిక మినహాయింపునకు అంగీకారం లభించినట్లు యుఎన్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రకటించింది.

### ఇటలీలో రోడ్డుప్రమాదం, ఇద్దరు భారతీయులు మృతి

**రోమ్, అక్టోబరు 3:** ఇటలీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. గ్రోసెటో పట్టణ సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారని, వారిలో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారని అధికారులు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, అవసరమైన సహాయం అందిస్తున్నామని ఇటలీలోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. గురువారం ఆసియా పర్యాటకు



లతో వెళుతున్న తొమ్మిది సీట్ల మినీబస్సు, ఎదురుగా వస్తున్న ఒక వ్యాన్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు వాహనాలు నుజ్జునుజ్జయ్యాయి. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, వారిలో ఇద్దరు భారతీయులు ఉన్నట్లు తెలిపారు.

# వెస్టిండీస్ టెస్ట్‌లో.. భారత్ 286 రన్స్ ఆధిక్యం





### బౌలర్లపై విరుచుకుపడిన జురెల్, జడేజా

### ముగిసిన రెండో రోజు ఆట

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో భారత్ పట్టుబిగించింది. అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో రెండో రోజు శుక్రవారం ఆట ముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో ఐదువికెట్ల నష్టానికి భారీగా 448 పరుగులు చేసింది. క్రీజులో రవీంద్రజడేజా (104), వాషింగ్టన్ సుందర్ (9)లు ఉన్నారు. భారత్ ప్రస్తుతం 286 పరుగుల ఆధిక్యంలో ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 162 పరుగులకే ఆలౌటైంది. ఓవర్ నైట్ స్కోరు 121/2తో రెండో రోజు ఆటను ప్రారంభించిన భారత్, మరో 327 పరుగులు జోడించి 3 వికెట్లు మాత్రమే కోల్పో యింది. ఓవర్ నైట్ బ్యాటర్లు గిల్ (18), కేఎల్ రాహుల్ (53) లు రెండో రోజు విండీస్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. హాఫ్ సెంచరీ సాధించిన తరువాత గిల్ (50) రోస్టన్ ఛేజ్ బౌలింగ్‌లో జస్టిన్ గ్రేవ్స్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరుకున్నాడు. గిల్, రాహుల్ జోడీ 3వ వికెట్‌కు 98 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పింది.

తొలి రోజు హాఫ్ సెంచరీ చేసిన రాహుల్ రెండో రోజూ పరుగులు రాబట్టి శతకాన్ని పూర్తి చేసుకున్నాడు. అయితే లంచ్ తర్వాత తొలి ఓవర్‌లో ఔట్ అయ్యాడు. స్వల్ప వ్యవధిలో గిల్, రాహుల్ ఔటనప్పటికి వికెట్ కీపర్ ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా విండీస్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఇద్దరూ పోటాపోటీగా పరుగులు సాధించారు. ధ్రువ్ జురెల్ (125) సెంచరీ సాధించిన అనంతరం ఖరీ పియర్ బౌలింగ్‌లో షై హోప్ క్యాచ్ అందుకోవడంతో పెవిలియన్‌కు చేరుకున్నాడు. జడేజా, ధ్రువ్ జురెల్ జోడి 5వ వికెట్‌కు 206 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. జురెల్ ఔటైన కాసేపటికే జడేజా కూడా టెస్టుల్లో తన ఆరో సెంచరీని నమోదు చేశాడు. వాషింగ్టన్ సుందర్‌తో కలిసి మరో వికెట్ పడకుండా రెండో రోజును ముగించారు.

# మహిళల వన్డేలో.. చిత్తుగా ఓడిన పాకిస్థాన్

### 7 వికెట్లు తేడాతో బంగ్లా సూపర్ విక్టరీ



**న్యూఢిల్లీ:** ఐసిసి మహి ళల వన్డే ప్రపంచ కప్ 2025లో పాకిస్తాన్ తమ తొలి మ్యాచ్‌లోనే ఘోర పరాజయాన్ని చవిచూసింది. బంగ్లా దేశ్ మహిళల జట్టు 7 వికెట్ల తేడాతో పాకి స్తాన్‌ను ఓడించి అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది. బంగ్లా బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పాక్‌ను 38.3 ఓవర్లలో 129 పరుగులకే ఆలౌట్ చేశారు. బంగ్లాదేశ్ తరఫున 20 ఏళ్ల యువ పేసర్ మారుఫా అక్తర్ అద్భుతంగా రాణించింది. ఆమె తొలి ఓవర్లోనే ఓపెనర్ ఓమైమా సోహైల్, సిద్రా అమీన్‌ను డకౌట్ చేసి పాకిస్తాన్ పతనాన్ని ప్రారంభించింది. ఆ ఓవర్ ముగిసేసరికి పాకిస్తాన్ స్కోరు 2 పరుగులకే 2 వికెట్లుగా ఉంది. ఎడమచేతి స్పిన్నర్ నాహిదా అక్తర్ కూడా 19పరుగులిచ్చి రెండు వికెట్లు పడగొట్టి పాక్‌ను మరింత కష్టాల్లోకి నెట్టింది. బ్యాటింగ్‌లో ఎవరూ పెద్దగా రాణించకపోవడంతో రాణించకపోవడంతో పాకిస్తాన్ తక్కువ స్కోరుకే పరిమితమైంది. రమీన్ షమీమ్ (23) టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఇక 130 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని బంగ్లాదేశ్ కేవలం 31.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. రూబియా హేదర్ 77 బంతుల్లో 8 ఫోర్లతో నాటౌట్ 54 పరుగుల కీలక ఇన్నింగ్స్‌తో విజయంలో కీలకపాత్ర పోషించింది. ఆమె కెప్టెన్ నిగర్ సుల్తానా (23) తో కలిసి మూడో వికెట్‌కు 62 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి బంగ్లాను సునాయాసంగా గెలుపు తీరాలకు చేర్చింది. గత 2022 ప్రపంచ కప్‌లో కూడా పాకిస్థాన్, బంగ్లాదేశ్ చేతిలో ఓడిపోవడం గమనార్హం.



### ఐసిసిర్యాంకింగ్స్‌లో..

# అభిషేక్ వరల్డ్ రికార్డు

### బ్యాటర్ల ర్యాంకింగ్‌లో అగ్రస్థానం

### టాప్ బౌలర్‌గా వరుణ్ చక్రవర్తి

**న్యూఢిల్లీ:** ఆసియా కప్‌లో అద్భుతమైన బ్యాటింగ్‌తో 7 మ్యాచ్‌లలో 314 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గెలుచుకున్న యంగ్ సెన్సేషన్ అభిషేక్ శర్మ చరిత్ర సృష్టించాడు. తాజా ఐసీసీ పురుషుల టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్న అభిషేక్ ఏకంగా 931 రేటింగ్ పాయింట్లు సాధించాడు. ఇది టీ20 క్రికెట్ చరిత్రలోనే అత్యధిక రేటింగ్ పాయింట్లు. అభిషేక్ 2024లో టీ20 క్రికెట్‌లోకి అడుగుపెట్టినప్పటి నుండి కేవలం 15 నెలల్లోనే 849 పరుగులు చేసి సంచలనం కలిగించాడు. అతని స్ట్రైక్ రేట్ దాదాపు 200గా ఉంది. ఈ స్వల్ప కాలంలోనే అభిషేక్ రెండు సెంచరీలు కూడా నమోదు చేసుకున్నాడు. అభిషేక్ సాధించిన 931 పాయింట్లు, టీ20 క్రికెట్‌లో గతంలో ఇంగ్లండ్ బ్యాటర్ డేవిడ్ మలన్ 2020లో నెలకొల్పిన 919 పాయింట్ల రికార్డును బద్దలు కొట్టాయి. అంతేకాకుండా, గతంలో భారత నంబర్ వన్ బ్యాటర్లుగా ఉన్న సూర్యకుమార్ యాదవ్ (912 పాయింట్లు), విరాట్ కోహ్లీ (909 పాయింట్లు) రికార్డులను కూడా అభిషేక్ అధిగమించాడు. ప్రస్తుత ర్యాంకింగ్స్‌లో అభిషేక్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఫిల్ సాల్ట్ రెండో స్థానంలో ఉన్నాడు. ఆసియా కప్ ఫైనల్‌లో అద్భుతంగా రాణించిన తిలక్ వర్మ మూడో స్థానంలో నిలిచాడు. టోర్నమెంట్‌లో భారత్‌పై అద్భుతమైన సెంచరీ సాధించిన పథుమ్ నిస్సంక ఐదో స్థానానికి ఎగబాకాడు. ఇక టీ20 క్రికెట్‌లో వరుణ్ చక్రవర్తి టాప్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. అలాగే ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో అనూహ్య మార్పు చోటు చేసుకుంది. ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానంలో ఉన్న హార్దిక్ పాండ్యా తన స్థానాన్ని కోల్పోయాడు. పాకిస్తాన్ ఆటగాడు సైమ్ అయూబ్ హార్దిక్ పాండ్యాను అధిగమించి అగ్రస్థానంలో నిలిచాడు. ఈ టోర్నమెంట్‌లో సైమ్ అయూబ్ బౌలింగ్‌లో మంచి ప్రదర్శన కనబర్చినప్పటికీ, బ్యాటింగ్‌లో మాత్రం ఘోరంగా విఫలమయ్యాడు. ఏడు ఇన్నింగ్స్‌లలో నాలుగుసార్లు డకౌట్ అయి, కేవలం 37 పరుగులు మాత్రమే చేశాడు.



### వరల్డ్ వెయిట్ లిఫ్టింగ్‌లో

# మీరాబాయికి రజతం

**న్యూఢిల్లీ:** ప్రపంచ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఒలింపిక్ పతక విజేత, భారత వెయిట్ లిఫ్టర్ మీరాబాయి చాను రజత పతకాన్ని సాధించింది. నార్వేలోని ఫోర్డ్‌లో శుక్రవారం జరిగిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా 48 కిలోల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ఈ రజతాన్ని గెలుచుకుంది. ఇది మార్క్యూ ఈవెంట్‌లో మూడవ పతకం. 2024 పారిస్ తర్వాత ఈ ఏడాది ఆగస్టులో జరిగిన కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో 48 కిలోల స్వర్ణం గెలుచుకోవడం ద్వారా తిరిగి పోటీలోకి దిగిన మీరా మొత్తం 199 కిలోలు (84 కిలోల స్నాచ్ + 115 కిలోలు క్లీన్ అండ్ జెర్క్) ఎత్తింది. ఇక ఉత్తర కొరియాకు చెందిన రి సాంగ్ గమ్ మొత్తం 213 కిలోల (91 కిలోలు + 122 కిలోలు) ఎత్తి స్వర్ణం గెలుచుకుంది. క్లీన్ అండ్ జెర్క్‌తో పాటు మొత్తం మీద కొత్త ప్రపంచ రికార్డులను సృష్టించింది. థాయిలాండ్‌కు చెందిన థాన్యాథోన్ సుక్చారోయెన్ మొత్తం 198 కిలోల (88 కిలోల స్నాచ్ + 110 కిలోలు క్లీన్ జెర్క్) ఎత్తి కాంస్యం గెలుచుకుంది.





### వరల్డ్ పారా అథ్లెటిక్స్‌లో..

# ధరమ్‌బీర్ రజతం, కౌశిక్ కాంస్యం

**న్యూఢిల్లీ:** ప్రపంచ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్ తన ఖాతాలో మరో రెండు పతకాలను జోడించింది. ధరంబీర్ నైన్, అతుల్ కౌశిక్ రజతం, కాంస్య పతకాలను దక్కించుకున్నారు. పారిస్ పారాలింపిక్స్ స్వర్ణ పతక విజేత ధరంబీర్ పురుషుల ఎఫ్51 క్లబ్ త్రోలో తృటిలో స్వర్ణ పతకాన్ని కోల్పోయి రజతం గెలుచుకున్నాడు. 36 ఏళ్ల అతను తన చివరి ప్రయత్నంలో 29.71 మీటర్లు నమోదు చేశాడు. సెర్బియాకు చెందిన అలెగ్జాండర్ రాడిసిక్ 30.36 మీటర్లతో అగ్రస్థానంలో నిలిచాడు. అలాగే పారాలింపిక్ పతక విజేత అయిన మరో భారతీయుడు ప్రణవ్ సూర్మా 28.19 మీటర్లు ఎగిరి ఐదవ స్థానంలో నిలిచాడు. పురుషుల డిస్కస్ త్రో ఎఫ్57లో, అతుల్ కౌశిక్ 45.61 మీటర్ల ప్రయత్నంతో కాంస్యం సాధించాడు. దానితో, యోగేష్ కథునియా తర్వాత ఈ విభాగంలో ప్రపంచ పతకం గెలుచుకున్న రెండవ భారతీయుడిగా నిలిచాడు. లిబియాకు చెందిన మహమూద్ రజాబ్ 46.73 మీటర్లతో గెలుచుకోగా, క్యూబాకు చెందిన గిల్లెర్మో వరోనా గొంజాలెజ్ 46.21 మీటర్లతో రెండవ స్థానంలో నిలిచాడు. మిగతా చోట్ల, భారత్ పతకాలను తృటిలో కోల్పోయింది. పురుషుల 400 మీటర్ల టీ47 ఫైనల్‌లో దిలీప్ గవిట్ సగం వరకు ఆధిక్యంలో నిలిచి, చివరి దశలో నాల్గవ స్థానానికి పడిపోయాడు. పురుషుల డిస్కస్ ఎఫ్37లో 19 ఏళ్ల హానీ తన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ల అరంగేట్రంలో 51.22 మీటర్లతో పోడియం వెలుపల నాల్గవ స్థానంలో నిలిచాడు.



## ఇకపై అదేరోజు బ్యాంకుల్లో చెక్కుల క్లియరెన్సులు

**ముంబయి,అక్టోబరు 3:** బ్యాంకు కస్టమర్లకు ఇది శుభవార్త. చెక్కుల క్లియరెన్స్ కోసం ఇకపై రోజుల తరబడి వేచి చూడాల్సిన అవసరం లేదు. రిజర్వ్ బ్యాంకు తీసుకొచ్చిన కొత్త నిబంధనల ప్రకారం, ఈనెల 4 నుంచి 'అదే రోజు చెక్ క్లియరెన్స్' విధానం అమల్లోకి రానుంది. దేశంలోని ప్రముఖ ప్రైవేట్ బ్యాంకులైన హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ సహా పలు బ్యాంకులు ఈ కొత్త విధానాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించాయి. ఈ నూతన విధానం వల్ల, కస్టమర్లు తమ ఖాతాలో జమ చేసిన చెక్కులు కేవలం కొన్ని గంటల్లోనే క్లియర్ అవుతాయి. చెల్లింపుల ప్రక్రియను మరింత వేగంగా, సురక్షితంగా మార్చేందుకు ఆర్‌బీఐ ఈ మార్పులు తీసుకొచ్చింది. ఈ నేపథ్యంలో, చెక్కులు బౌన్స్ కాకుండా ఉండేందుకు ఖాతాదారులు తమ అకౌంట్లలో సరిపడా నగదు నిల్వలు ఉంచుకోవాలని బ్యాంకులు సూచిస్తున్నాయి. అలాగే చెక్కులపై వివరాలను తప్పులు లేకుండా స్పష్టంగా నింపాలని కోరుతున్నాయి. చెక్కుల భద్రతను పెంచేందుకు 'పాజిటివ్ పే సిస్టమ్'ను తప్పనిసరిగా ఉపయోగించాలని బ్యాంకులు స్పష్టం చేశాయి. దీని ప్రకారం, రూ.50,000 కంటే ఎక్కువ విలువైన చెక్కులను బ్యాంకులో జమ చేయడానికి కనీసం 24 గంటల ముందు ఖాతాదారులు కొన్ని కీలక వివరాలను బ్యాంకుకు అందించాలి. అకౌంట్ నంబర్, చెక్ నంబర్, తేదీ, చెక్ మొత్తం, లబ్ధిదారుడి పేరు వంటి వివరాలను బ్యాంకుకు తెలియజేయాలి. ఈ వివరాలను రీజనల్ ఆఫీసులకు కేటాయించిన ఈమెయిల్ ఐడీలకు పంపించాల్సి ఉంటుంది. బ్యాంకులో చెక్కును సమర్పించినప్పుడు, ముందుగా అందించిన వివరాలతో సరిపోల్చి చూస్తారు. అన్నీ సక్రమంగా ఉంటేనే చెక్కును క్లియర్ చేస్తారు. వివరాలు సరిపోలకపోతే ఆ చెక్కును తిరస్కరిస్తారు. రూ.5 లక్షలు దాటిన చెక్కులకు పాజిటివ్ పే విధానం తప్పనిసరి అని ఆర్‌బీఐ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం చెక్కుల క్లియరెన్స్ కోసం బ్యాంకులు చెక్ ట్రంకేషన్ సిస్టమ్ (సీటీఎస్)ను వాడుతున్నాయి. దీనివల్ల ఏటీఎం లేదా డ్రాప్ బాక్సుల్లో వేసిన చెక్కులు క్లియర్ కావడానికి కనీసం రెండు రోజులు పడుతోంది. కొత్త విధానంతో ఈ జాప్యం పూర్తిగా తొలగిపోనుంది.

# ఆవిష్కరణల రంగంలో గ్లోబల్ లీడర్ 'భారత్'

### మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్

**సియాటెల్, అక్టోబరు 3:** మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, బిలియనీర్లలో ఒకరైన బిల్ గేట్స్ భారత్‌పై ప్రశంసల జల్లు కురిపించారు. ఆవిష్కరణల రంగంలో భారత్ ఒక ప్రపంచ స్థాయి నాయకుడిగా నిలుస్తోందని, అనేక అభివృద్ధి చెందుతున్న దేశాలకు మార్గదర్శకంగా ఉందని ఆయన కొనియాడారు. భారత పరిష్కారాలు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను మెరుగుపరిచే శక్తిని కలిగి ఉన్నాయన్నారు. అమెరికాలోని సియాటిల్‌లో భారత కాన్సులేట్ జనరల్, బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ సంయుక్తంగా మహాత్మా గాంధీ 156వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బిల్ గేట్స్ మాట్లాడుతూ. 'ఈ రోజు భారత్ ఆవిష్కరణల్లో గ్లోబల్ లీడర్‌గా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది జీవితాలను కాపాడి, మెరుగుపరిచే పరిష్కారాలను అందిస్తోంది. వికసిత భారత్ 2047 లక్ష్య సాధనలో భారత్‌తో మా భాగస్వామ్యం కొనసాగుతుందని ఆశిస్తున్నాం" అని తెలిపారు. గాంధీజీ ఆశయాలైన సమానత్వం, గౌరవం తమ ఫౌండేషన్ పనికి పునాది వంటివని గేట్స్ పేర్కొన్నారు. ఈ వేడుకల్లో భారతీయ సంస్కృతి, కళలు, సంప్రదాయ వంటకాలను ప్రదర్శించారు. వాషింగ్టన్, సియాటిల్ నగర ప్రభుత్వాల నుంచి సీనియర్ నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇదే కార్యక్రమంలో ప్రస్తుత ప్రపంచంలో గాంధీ విలువల ప్రాముఖ్యత అనే అంశంపై యూఎస్ గ్లోబల్ సెక్యూరిటీ ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడు జొనాథన్ గ్రానోఫ్ ప్రసంగం చేశారు. బెల్వ్యూ పబ్లిక్ లైబ్రరీ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి, సియాటిల్ సెంటర్‌లోని



గాంధీ విగ్రహానికి పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. వాషింగ్టన్ స్టేట్ సెనేటర్ వందనా స్లాటర్ పుష్పాంజలి ఘటించారు. సియాటిల్, బెల్వ్యూ నగరాల్లో జరిగిన కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో భారతఅమెరికన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు గాంధీజీకి ఇష్టమైన భజన గీతాలను ఆలపించినట్లు భారత కాన్సులేట్ కార్యాలయం వెల్లడించింది.

# బయటి సవాళ్లు తట్టుకునే సత్తా భారత్‌కే ఉంది..

### ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** ప్రపంచ ఆర్థికవ్యవస్థ నిర్మాణాత్మక మార్పును చూస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఇలాంటి తరుణంలో బయటి నుంచి ఆకస్మికంగా తగిలే షాక్‌లను తట్టుకోవడంతో భారత్ సామర్థ్యం బలంగా ఉందని పేర్కొన్నారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన కౌటిల్య ఎకనామిక్ కాన్‌క్లేవ్2025లో ఆమె పాల్గొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి మాట్లాడుతూ ఆర్థిక, ఇంధన అసమతుల్యతను ఎదుర్కోవడం కూడా దేశాల ముందున్న కర్తవ్యమని పేర్కొన్నారు. భౌగోళిక రాజకీయ సంఘర్షణలు



తీవ్రమవుతున్నాయని, ఆంక్షలు, సుంకాలు, విభేదాలు ప్రపంచ సరఫరా గొలుసులను దెబ్బతీస్తున్నాయని ఆమె ఆందోళన వ్యక్తంచేశారు. ఇవి భారత్‌కు కూడా దెబ్బేనని, వీటన్నింటినీ బలంగా ఎదుర్కొనే సామర్థ్యం భారత్‌కు ఉందని అన్నారు. దేశ ఆర్థిక పరపతి కూడా అభివృద్ధి చెందుతోందని నిర్మలాసీతారామన్ చెప్పారు. యుద్ధాలు, వ్యూహాత్మక పోటీలు, సంఘర్షణ సరిహద్దులను తిరగ రాస్తున్నాయని అన్నారు. గతంలో బలంగా ఉన్న సంబంధాలు ఇప్పుడు పరీక్షలు ఎదుర్కొంటున్నాయి, కొత్త సంకీర్ణాలు ఉద్భవిస్తున్నాయని చెప్పారు. అయితే భారత ఆర్థిక వ్యవస్థ నిలకడగా ఉందని, స్థిరంగా వృద్ధి చెందుతూనే ఉందని తెలిపారు. యాదృచ్ఛికంగా భారత్ ఈ స్థాయికి రాలేదని, అనేక శక్తిమంతమైన సంస్కరణల ద్వారా వచ్చిందని చెప్పారు.

# మ్యూచువల్‌ఫండ్స్‌లో కొత్తగా 12 ఫండ్స్..

**ముంబయి, అక్టోబరు 3:** ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లో మరో 12 కొత్త ఫండ్స్ అందుబాటులోకి వస్తున్నాయి. వాటితో పాటుగా 3 స్ట్రాటజిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్ (ఎస్ఎఫ్ఐ)లు సైతం ఉన్నాయి. ఇప్పటికే కొన్ని ఫండ్స్ కొనుగోళ్లు మొదలయ్యాయి. తమ కంపెనీ పోర్ట్‌ఫోలియోలో ఉన్న గ్యాప్స్ పూరించేందుకు కొత్త స్కీమ్స్ లాంచ్ చేస్తున్నట్లు మ్యూచువల్ ఫండ్ కంపెనీలు ప్రకటించాయి. న్యూ ఫండ్ ఆఫర్ ద్వారా మార్కెట్లకు కొత్త తరం ఫండ్స్ తీసుకొస్తున్నట్లు పేర్కొన్నాయి. ఎస్ఎఫ్ఐ స్కీమ్స్ క్యాసిఫ్ హైబ్రిడ్ లాంగ్ షార్ట్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఇప్పటికే మొదలైంది. ఈనెల 9వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. ఇక అల్టివా హైబ్రిడ్ లాంగ్ షార్ట్ ఫండ్, మ్యాగ్నమ్ హైబ్రిడ్ లాంగ్ షార్ట్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈనెల15వ తేదీ వరకు అందుబాటులో ఉంటుంది. ఈటీఎఫ్ స్కీమ్స్ కోటక్ నిఫ్టీ 200 మూమెంటమ్ 30 ఈటీఎఫ్, డీఎస్‌పీ నిఫ్టీ 500 ఫ్లెక్సీ క్యాప్ క్వాలిటీ 30 ఈటీఎఫ్ స్కీమ్స్ సబ్‌స్క్రిప్షన్ ఈనెల్ 6వ తేదీతో ముగుస్తోంది. జిరోధా నిఫ్టీ 50 ఈటీఎఫ్ సబ్‌స్క్రిప్షన్ 10వ తేదీతో ముగుస్తుంది. వాటితో పాటుగా జియో బ్లాక్ రాక్ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్, ద వెల్త్ కంపెనీ ఫ్లెక్సీ క్యాప్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్స్ వరుసగా ఈనెలలోనే 7వ తేదీ, 8వ తేదీల్లో ముగుస్తున్నాయి. సెక్టోరల్ ఫండ్ కేటగిరీలో మోతీలాల్ ఓస్వాల్ కన్సంప్షన్ ఫండ్, ఇన్వెస్కో ఇండియా కన్సంప్షన్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈనెల15, 17వ తేదీల్లో ముగుస్తున్నాయి. ద



వెల్త్ కంపెనీ ఎథికల్ ఫండ్, ఐసీఐసీఐ ప్రూ కాంగ్లమరేట్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈనెల 9, 17 తేదీల్లో ముగుస్తున్నాయి. ద వెల్త్ కంపెనీ ఆర్బిట్రేజ్ ఫండ్, ద వెల్త్ కంపెనీ లిక్విడ్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ ఈనెల 8వ తేదీన ముగుస్తుంది. జిరోధా నిఫ్టీ 50 ఇండెక్స్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్ అక్టోబర్ 10వ తేదీతో ముగుస్తుంది. ఈ ఫండ్ హౌస్ అందిస్తోన్న ఏకైక డైరెక్ట్ ప్లాన్ ఇదే. మ్యూచువల్ ఫండ్స్‌లోనూ హైరిస్క్ ఉంటుంది.

# వాణిజ్యం

## యూరోప్, ఆఫ్రికా దేశాలకు భారత్ చమురు ఎగుమతులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 3:** అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో భారత్ తన ఇంధన ఉత్పత్తుల ఎగుమతులను వేగవంతం చేసింది. రష్యా రిఫైనరీలపై దాడులు తీవ్రం కావడంతో ప్రపంచ ఇంధన మార్కెట్‌లో కొరత ఏర్పడింది. ఈ కొరతను భర్తీ చేయడానికి భారత్ ఎగుమతులను ముమ్మరం చేసింది. ప్రైవేటు రంగంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్, నయారా ఎనర్జీ సంస్థలు బ్రెజిల్, టర్కీ, యూఏఈ, ఇంకా పలు ఆఫ్రికా దేశాలకు భారీగా ఎగుమతులు చేస్తున్నాయి. రష్యాలో శుద్ధి చేసిన ఇంధనంపై ఈ దేశాలు ఆధారపడ్డాయని చెబుతున్నారు. అయితే, చమురు శుద్ధి సామర్థ్యం దెబ్బతినడంతో రష్యా దేశీయ అవసరాలపైనే ఎక్కువగా దృష్టి సారించింది. సెప్టెంబర్ నెలలో రోజుకు రెండు లక్షల బ్యారెళ్ల ఇంధన ఎగుమతులను రష్యా తగ్గించిందని కెప్లర్ నివేదిక వెల్లడించింది. భారత్ నుంచి బ్రెజిల్‌కు శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు గణనీయంగా పెరిగి రోజుకు 97 వేల బ్యారెళ్లకు చేరాయి. ఆగస్టులో ఈ సంఖ్య కేవలం 40 వేల బ్యారెళ్లుగా మాత్రమే ఉంది. టర్కీకి అంతకుముందు నెలతో పోలిస్తే 20 వేల



బ్యారెళ్ల నుంచి 56 వేల బ్యారెళ్లకు ఎగుమతులు పెరిగాయి. గత ఏడాది మన దేశం నుంచి టర్కీకి చమురు ఎగుమతులు జరగలేదు. ప్రస్తుతం బ్రెజిల్, టర్కీ దేశాలకు రిలయన్స్ ఇండస్ట్రీస్ చమురును ఎగుమతి చేస్తోంది. యూఏఈకి భారత్ నుంచి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతి పెరిగింది. ఆగస్టులో 1.4 లక్షల బ్యారెళ్ల ఇంధనం కొనుగోలు చేసిన యూఏఈ, సెప్టెంబర్‌లో 2.01 లక్షల బ్యారెళ్లకు పెంచింది. భారత్ నుండి శుద్ధి చేసిన ఇంధన ఎగుమతులు సెప్టెంబర్ నెలలో 14 శాతం వృద్ధిని నమోదు చేశాయి.

## 500 బిలియన్ డాలర్లతో మస్క్ టాప్ బిలియనీర్

**న్యూయార్క్, అక్టోబరు 3:** టెస్లా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ) ఎలాన్ మస్క్ చరిత్ర సృష్టించారు. ప్రపంచంలో 500 బిలియన్ డాలర్ల నికర సంపద కలిగిన మొదటి వ్యక్తిగా నిలిచారు. టెస్లా షేర్లలో పెరుగుదల, ఇతర టెక్ కంపెనీల విలువల పెరుగుతున్న వేగంగా కారణంగా ఆయన రికార్డు సాధించారు. ఫోర్బ్స్ బిలియనీర్ల జాబితా ప్రకారం మస్క్ సంపద 500.1 బిలియన్లకు చేరింది. మస్క్ సంపదలో ఎక్కువ భాగం టెస్లాదే. సెప్టెంబర్ 15 నాటికి టెస్లా షేర్లలో 12.4 శాతానికి పైగా వాటా మస్క్‌కి ఉన్నది. ఈ సంవత్సరం ఇప్పటివరకు టెస్లా షేర్లు 14 శాతానికిపైగా పెరిగాయి. బుధవారం మరో 3.3 శాతం పెరగడంతో ఒకేరోజు మస్క్ సంపదకు 6 బిలియన్లకుపైగా వృద్ధి చెందింది. వాస్తవానికి ఈ ఏడాది ప్రారంభంలో టెస్లా షేర్లు దారుణంగా పడిపోయాయి. కానీ, ప్రస్తుతం పుంజుకుంటున్నాయి. మస్క్ వ్యాపారంపై మళ్లీ దృష్టి పెట్టడం ప్రారంభించడంతో పెట్టుబడిదారుల విశ్వాసం మరింత పెరిగింది. టెస్లా డైరెక్టర్ల బోర్డు ఛైర్మన్ రాబిన్ డెన్‌హోమ్ గత



నెలలో మస్క్ ఇప్పుడు కంపెనీ వ్యవహారాల్లో చురుగ్గా ఉన్నట్లు తెలిపారు. కొన్ని నెలలు వైట్ హౌస్ సంబంధిత పనుల్లో బిజీగా గడిపిన విషయం తెలిసిందే. మస్క్ దాదాపు బిలియన్ డాలర్ల విలువైన టెస్లా షేర్లను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించాడు. ఇది టెస్లా భవిష్యత్తుపై బలమైన విశ్వాసాన్ని చూపించింది. కంపెనీ సాంప్రదాయ కార్ల తయారీదారుని దాటి ముందుకు సాగడానికి ఏఐ, రోబోటిక్స్ ప్రపంచంలో ప్రధాన శక్తిగా మారడానికి కృషి చేస్తోంది. ఫోర్బ్స్ లెక్కల ప్రకారం రెండో బిలియనీర్‌గా ఒరాకిల్ కోఫౌండర్ లార్రీ ఎలిసన్ నిలిచారు. ఆయన నికర విలువ 351.5 బిలియన్ డాలర్లు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.